

ఆంధ్రపత్రిక

Regd. No. M 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51 : సంచిక 93

శనివారం 4-7-1964 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు : 8 పైసలు



File Copy
Dept. of Information and Public Relations, Govt. of A.P.

త్వరలో ఆంధ్రప్రాంతానికి ప్రత్యేక రైల్వేమండలం: ముఖ్యమంత్రి ప్రకటన

ఇత్తేహాదుల్ కు హెచ్చరిక: గవర్నర్ ప్రసంగంపై అసెంబ్లీలో చర్చకు జవాబు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జూలై 3:

ఆంధ్రప్రాంతానికి త్వరలోనే ప్రత్యేక రైల్వేమండలము ఏర్పడే శుభముహూర్తము దానున్నదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు శాసనసభలో గవర్నరు ప్రసంగముపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ చెప్పారు. సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అధ్యక్షస్థానములో వున్నారు.

ముఖ్యమంత్రి తమ ప్రసంగములో మతప్రాతిపదికపై ఏర్పడిన మజ్లిస్ వంటి సంస్థలు ప్రజలను రెచ్చగొట్టే ప్రసంగాలుచేస్తే ప్రభుత్వము ఊరుకోబోదనీఅందువల్ల వారు జాగ్రత్తగా వ్యవహరించాలనీ హెచ్చరించారు. ధరలు అదుపుచేయడానికి సస్యాభివృద్ధికి ప్రభుత్వము గట్టికృషి చేస్తోందని చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి [illegible] చెప్పారు. [illegible] అరుపులుతున్న వర్షలో చాలామంది సభ్యులు పాల్గొన్నారు. అంతా అనేక విషయాలను గూర్చి, తోచినట్లు గూర్చి ప్రభుత్వ దృష్టికి తీసుకొని రావడము సహజము. ఎక్కువ అనేక విషయములుగా కొచ్చివున్నాయి. దీనికి కారణము మనము ఊహించవచ్చు. నిజరువాడ రహదారులు సంవాయతీ ఎన్నికలు—వీటిని గూర్చి తరువాత చెపుతాను.

"గవర్నరు ప్రసంగములో తొలిత రాజ్యాంగ సవరణ విధానమును గురించి చెప్పకేదు అన్నారు. నాగార్జునసాగర్, తుంగభద్ర ఎగువ కాలవగురించి చెప్పలేదన్నారు. చెబితే వార్షిక నివేదిక అంటారు. చెప్పనంత మాత్రాన ప్రధానముగావని అర్థముగాదు' బడ్జెటు సందర్భములో ఎన్నికోట్లు కేటాయించామో అనుకున్న ప్రకారము జరుగుతోంది. అందువల్ల గవర్నరు ప్రసంగములో ఉదహరించలేదు.

శ్రీ వెంకటేశ్వర్లుగారు నాగార్జునసాగర్ గురించి చెప్పారు. అనేకసార్లు నాగార్జునసాగర్‌కు హెచ్చు కేటాయించాలని చెబుతూ వస్తున్నాము. డబ్బు సరిగా కేటాయించకపోతే ప్రణాళిక వెలువల పరాయం చెయ్యవస్తాము. 1966 జూన్‌కు ఇన్ని యకరాలు సాగులోకి తెస్తామన్నాము. ముఖ్యమంత్రుల సమావేశములో చెప్పారు. కేంద్రము నియమించిన సంఘంవారు కొద్ది వేల క్రితము మన అధికారులతో మాట్లాడారు. 13 కోట్లు ఇస్తే 6 లక్షలు 16 కోట్లు ఇస్తే 8½ లక్షల యకరాలు ఇస్తామని వారికి చెప్పాము. 13 కోట్ల పథకానికి ఆ కమిటీవారు సూచించాలని పనికిడి. నేను ఢిల్లీ నుంచి రాగానే ప్రత్యేకముగా ప్రధాన మంత్రి, నీటిపారుదల మంత్రి, ఆర్థిక మంత్రికి ఉత్తరాలు వ్రాశాను. మీరు ఆలస్యముచేస్తే నిష్ప్రయోజన మవుతుందని వ్రాశాను.

ఈ విషయమై మేము శ్రద్ధవహించకుండా వుండలేదు. నిద్రపోవడములేదు. రేపు వచ్చే కాన్ఫరెన్సులు చేసే ప్రత్యేక సౌకర్యము కేంద్ర ఆహారమంత్రికి తెలుపుతాను.

తుంగభద్ర ఎగువకాలవ

'తుంగభద్ర ఎగువకాలవను అనుకున్న ప్రకారము పూర్తిచేస్తాము 1963-64 లో ఇచ్చిన కేటాయింపుచూచినా, అదనపు కేటాయింపుచూచినా, ఈ ఏడాది కేటాయింపు చూచినా ఇంజినీర్లు ఖర్చుపెట్టదగినంత కేటాయింపుల్లు తెలియగోరుదు. మూడో ప్రణాళిక అంతానికి ఈ దశపూర్తి అవుతుంది. కొత్తగూడెములో 75 లక్షలు ఖర్చుచేశాము. రామగుండం పథకము 1966 లక్షలకు పూర్తి అవుతుంది. కొత్తగూడెములో థర్మల్ కేంద్రము నిమిత్తము రు 12.39 కోట్లు అవుతుంది. ఇంతవరకు 75 లక్షలు అయింది. పనిజరుగుతున్నది. 66 మెగావాట్లు 1966 కు పూర్తవుతుంది. కొండగట్టుపనికి కూడా పరిజరుగుతున్నది. 1966 నాటికి రెండోదశ రెండు యూనిట్లు పూర్తి అవుతాయి. రామగుండముది పిడ్యుచ్ఛక్తి బోర్డుకు అప్పగించాము.

రైల్వే మండలం

"ఆంధ్రకు త్వరలో ప్రత్యేక రైల్వే మండలం ఏర్పడుతుందని నేను చెప్పేలోపు జరుగుతుందన్నది. కార్పొరేషన్ ఎన్నికల్లో మత ప్రాతిపదికపై వెళ్లిన పక్షాలు ఏమరుపాటు లేకుండా తుడిచిపెట్టుకొనిపోవడము సంతోషకరము. అవాసీగారు చేసిన ఉపన్యాసాలు వాతావరణాన్ని కలుషితముచేశాయి. వారు ఈవిధంగానే మాట్లాడుతూవుంటే ప్రభుత్వము చర్య తీసుకొనకతప్పదని, తీసుకుంటుందనీ హెచ్చరిస్తున్నాను.

"ధరల సమస్య మనలను చాలా కలవరపెడుతూవున్నది. 1962-63 కన్న 1963-64 లో మన పంట హెచ్చుఅయినది. అదుపులో లేవడానికి ప్రభుత్వము తన చేతనైనకృషి చేస్తూవుంది. రెక్కలేకుండావున్న ధనము నిల్వలను ఒకమూలకు జేర్చడము ఒక కారణముగావచ్చు ధరల పెరుగుదలకు అనేక కారణాలు వున్నాయి. ఢిల్లీలో చాల ప్రయోజనకరమైన చర్చలు జరిగాయి.

రేపు ఆహారమంత్రి ఢిల్లీనుండి వస్తున్నారు రెండు రోజులు మనసమస్యలు చర్చిస్తాము. రైతుకు గిట్టుబాటు ధర ఇస్తాము. వాడకము దారుకి ధర తగ్గాలి, ఇవన్నీ రేపు మాట్లాడగలము. 78 కోట్ల రూపాయలు ఎరువుల కోసము వెచ్చిస్తున్నాము. 1963-64 లో 1200 పంపుసెట్లు ఇచ్చాము. ఈ యేడు 15 వేల దరఖాస్తులువున్నాయి. 25 లక్షలు నుంచి 75 లక్షల వరకు వెచ్చించి నాలుగైదువేలు శ్రీ యేడు పంపుసెట్లు ఇస్తాము. కొన్ని కంపెనీలు చేసే ప్రత్యేక సౌకర్యము వల్ల ఈ మొత్తము ఇంకా పెరుగవచ్చును.

ఇక నిన్ననిటి వనరుల కార్యక్రమంపై 28 కోట రూపాయలకు పైగా ఖర్చుచేయబోతున్నాము. వాల్మన ప్రణాళికకు ఇప్పుడే ప్రణాళికలు దస్తావేజు చేస్తున్నాము. వాల్మన ప్రణాళిక ముసాయిదాకూడా తయారులయింది. ఇదిఒక రూపానికి వచ్చాక మాకు అందజేయగలము.

"వాల్మన ప్రణాళికలో నిరుద్యోగివారణకు చేతనైనంతకృషి చేస్తాము. గ్రామీణ నిరుద్యోగముకూడా ప్రభుత్వాన్ని కలతపెడుతోంది.

'తెలుగుమాట్రణా లేఖిని పూర్తిఅయ్యేసరికి మరో మూడు నాలుగు మాసాలు పట్టేటు వుంది. నీటుఅయినంత తొందరలో ముద్రణా లేఖిని వచ్చేట్లు యత్నిస్తున్నాము. కమ్యూనిస్టుపార్టీగని. మలాకటిగాని సత్యాగ్రహాలపై కేసులు ఉపసంహరించు కున్నాము. వార్షన్యము చేసినచోట్ల నాలుగైదుచోట్ల ఉపసంహరించ పాధ్యముగాదు. అప్పీలులో కొన్నివున్నాయి వాటిజోలికి పోలేదు. అవి ఉపసంహరించినా ఇబ్బందిలేదని న్యాయశాఖ తెలుపుతోంది. ఏఏకేసులు అమల్లోవున్నదీ రేపు చెపుతాను.

వైద్యకళాశాలల అభ్యర్థులు

మద్రాస్, జూలై 2: అఖిల ప్రదేశ వైద్యకళాశాలకు యూ. జి. సి. తరఫునలిపి అభ్యర్థులను ఎన్నికచేసే నిమిత్తము ప్రభుత్వము ఏర్పాటుచేసిన సంఘం తమ కర్తవ్యాన్ని పూర్తిచేశారు. 3200 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూ చేశారు. మొత్తము 700 స్థానాలు వున్నాయి.

మద్రాస్ జూలై 1: శాసనసభ నుండి రాజ్యసభకు జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ పి. తానులింగనాడార్ నామినేషన్ పత్రము ఒకటిమాత్రము దాఖలయింది. శ్రీ యం. ఎ. హాణికృష్ణారావు రాజీనామా ఫలితముగా ఈ ఎన్నిక అవసరం ఏర్పడింది. శ్రీ నాడార్ ఎన్నిక అయినట్లు జూలై 6 న ప్రకటించవచ్చును.

కేంద్ర ఆహారమంత్రికి తెలుపుతాను.

సోవియట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ జూన్ 29 న ఆస్లో రాజభవనంలో వార్షేరాజు అయిదవ ఒలాఫ్‌ను దర్శించారు. వార్షేలో అయిదు రోజులు పర్యటించే నిమిత్తం, శ్రీ క్రుశ్చేవ్, అదేరోజున ఆస్లో చేరుకున్నారు. యు. పి. ఐ.]

అమెరికా పౌరహక్కుల చట్టం అమలుకు చర్య

జాన్సన్ ప్రకటన: బిల్లుపై సంతకం: ప్రత్యేక డైరెక్టర్ నియామకం

వాషింగ్టన్, జూలై 3:

అమెరికా ప్రజాప్రతినిధుల సభచేతకూడా ఆమోదించబడిన పౌరహక్కుల బిల్లును అమలుపరచడానికి తాను వెంటనే చర్యలు తీసుకోబోతున్నట్లు అమెరికా అధ్యక్షుడు శ్రీ జాన్సన్ నిన్న ప్రకటించారు.

ఈ బిల్లుమీద సంతకంపెట్టే ముందు టెలివిజన్‌లో మాట్లాడుతూ ఈ చట్టం క్రింద నిర్వాటుకానున్న సమాజ సంబంధాల విభాగానికి ఫ్లారిడా మాజీగవర్నరు శ్రీ సీరాయ్ కాలిస్‌ను తాను డైరెక్టర్‌గా నియమించినట్లు శ్రీ జాన్సన్ పేర్కొన్నారు.

అమెరికా ప్రజాప్రతినిధులసభ ఈ బిల్లును నిన్న 289-126 వోట్లతో ఆమోదించింది. అమెరికాలో పౌరస్వాతంత్ర్యం సాగిన పోరాటంలో ఇది చెప్పుకోదగిన మహోన్నతమైనదని ఈ టెలివిజన్ ప్రసంగంలో శ్రీ జాన్సన్ వివరం చేశారు.

అమెరికా ప్రజలకు న్యాయాన్ని, దేశానికి శాంతిని సమకూర్చిపెట్టడంకోసం జరుగుతున్న ఈ కృషిలో ప్రతి అమెరికన్ పౌరుడు ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

సమాజ సంబంధాల డైరెక్టరుగా నియమితులైన శ్రీ కాల్విన్‌కు సహకరించేస్తూ వుండేందుకు ప్రముఖుల్ని పౌరులలో ఒక సలహా సంఘాన్ని తాను నియమించినట్లు శ్రీ జాన్సన్ ఈ సందర్భంలో వెల్లడిచేశారు.

ఈ శాసనాన్ని అమలుజరపటానికి అవసరమయ్యే నిధులను మంజూరు చెయ్యవలసిందిగా కాంగ్రెస్‌ను తాము అభ్యర్థించబోతున్నట్లు ఆయన తెలియజేశారు.

ఈ కొత్త శాసనంవల్ల ఏర్పడుతున్న సర్వబాధ్యతలను సరిగ్గా నిర్వహించవలసిందని తాను సర్వ ప్రభుత్వవ్యవస్థలను కోరివున్నానని, ఇందుకు సంబంధించినవనులు ఎట్లా జరుగుతున్నదీ తనకు స్వయంగా తెలుస్తూ వుండవలసిందిగా అదేశించివున్నానని కూడా శ్రీ జాన్సన్ చెప్పారు.

ఈ శాసనం సరిగ్గా అమలు జరిగేందుకు వీలుగాను, అందరు ఈ శాసనాన్ని పాటిస్తూ వుండేవిధంగాను పనులు నడిపించవ సీ వున్నదిగనుక, ఇందుకు సంబంధించిన ఉద్యోగులందరినీ, దయాపర్యాల ప్రతినిధులను కలుసుకొని, ఈ శాసనం వారికి బాగా అర్థంఅయ్యేట్లు చేసి, పనులు సవ్యంగా జరిగేట్లు చూడవలసిందిగా తాను కోరివున్నట్లు అమెరికా అధ్యక్షుడు వెల్లడిచేశారు.

అమెరికా ప్రజల్ని ప్రభుత్వం ఈ శాసనాన్ని గూర్చి వ్యవహరించరాదని ఆయన ఈ సందర్భంలో అమెరికాజాతికి అంతకు విజ్ఞప్తిచేశారు.

"ఈ శాసనం ఒకరిని శిక్షించడానికి చేయబడిందికాదు. దేశంలో విభజనలు తెచ్చిపెట్టడానికి కూడా ఇది చేయబడలేదు. విభేదాలను పూర్తిగా అంతరించేందుచడానికి ఈ శాసనం చేయబడింది" అన్నారు.

ఆయన ఇంకా ఇట్లా అన్నారు: దేశంలోని విభేదాలు చాలకాలంగా సాగుతూవున్నాయి. ఇప్పుడు వాటిని అంతరచెందించడానికి ఈ శాసనం వచ్చింది. స్వాతంత్ర్యాన్ని, న్యాయాన్ని, మానవ మర్యాదను పెంపొందించడం ప్రోత్సహించడం ఈ శాసనంలోని ముఖ్య ఉద్దేశాలు.

"ఇప్పుడు ఇది పరీక్షాసమయం. అమెరికా జాతికి ఇది పరీక్ష, ఇందులో అపజయం అన్నది వుండకూడదు. జాతిద్వేషం అనేది యం జలలాగా పూరుతోంది. ఆ పూటను సమం పూర్తిగా పరోధించాలి. ఆ పూటపూరే మార్గాలను పూడ్చివెయ్యాలి. ఈ మహాకార్యం నిర్విఘ్నంగా కొనసాగేందుకు వీలుగా అందరిలో అవగాహనను, అందరిలో విశ్వాసాన్ని కల్గించవలసిందిగా భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను అందరము ప్రార్థిద్దాము.

సైనికశిక్షణ పొందిన అధ్యాపకుల కర్తవ్యం

ఎమ్మెడర్ జె. చంద్ర హితవు: మద్రాసులో ఎన్.సి.సి. విమానవిభాగం శిక్షణకోర్సులు సమాప్తం

మద్రాసు, జూలై 3: సైనిక శిక్షణ పొందిన అధ్యాపకులు విద్యార్థులలో క్రమశిక్షణ, నాయకత్వం వహించడానికి అవసరమైన లక్షణాలు అభివృద్ధి పరచాలని భారత విమాన బల శిక్షణ విభాగం సీనియర్ అధికారి ఎయిర్ కమోడర్ జె. చంద్ర నేటి ఉదయం ఈ సమీపంలోని పల్లవరంవద్ద ప్రీ-కమిషన్ శిక్షణ పూర్తిచేసిన అధ్యాపకుల నుద్దేశించి మాట్లాడుతూ హితవు చెప్పారు.

దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన విద్యాసంస్థల అధ్యాపకులకోసం ఎన్. సి. సి. వైమానిక విభాగం నిమిత్తి వారాంపాటు నిర్వహించిన ఈ శిక్షణ కోర్సులు నేటి కమీషనింగ్ పరేడ్‌తో సమాప్తమయ్యాయి. ఎయిర్ కమోడర్ చంద్ర శిక్షితుల పరేడ్ పరిశీలించి, సైనిక సందనం స్వీకరించారు.

కార్యక్రమానికి పలువురు సైనికాధికారులు: ఇతర ప్రముఖులు హాజరయ్యారు. శిక్షణకోర్సుల నిర్వహణాధికారి స్క్వాడ్రన్ లీడర్ కె. దండపాణి, ఎయిర్ కమోడర్‌కు, తదితర సైనికాధికారులకు స్వాగతం చెబుతూ దేశవ్యాప్తంగా ఉన్న విద్యాసంస్థల అధ్యాపకులకు శిక్షణ ఇచ్చే నిమిత్తం ఏటా ఈకోర్సులు నిర్వహించటం జరుగుతోందనీ, యువజనులలో నాయకత్వ నిర్వహణకు అవసరమైన లక్షణాలు, నిరూపాల బల కార్య కలాపాలలో ఆసక్తి అభివృద్ధి పరచాలన్న లక్ష్యంతో వీటిని రూపొందించటం జరిగిందనీ తెల్పారు. ఈకోర్సులలో శిక్షణ పొందినవారు అత్యవసర పరిస్థితులలో సాయుధ బలాల శీఘ్ర విస్తరణకు ఉపయోగపడగలరని కూడా తెల్పారు.

మార్చి 30 వ తేదీన ఇక్కడ ప్రారంభమైన ఈ శిక్షణ కోర్సులలో దేశంలోని వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన 173 మంది అధ్యాపకులకు శిక్షణ లభించిందనీ, శిక్షణకాలంలో వీరు అనేక ఇబ్బందులు పడవలసివచ్చినా విజయవంతంగా శిక్షణ పూర్తిచేశారనీ శ్రీ దండపాణి వివరించారు.

సీనియర్ డివిజన్ అత్యుత్తమ కాడెట్‌గా నిర్ణయించబడిన సార్జెంట్ పి. ఎన్. మనోహరాకు, జూనియర్ డివిజన్ అత్యుత్తమ కాడెట్‌గా నిర్ణయించబడిన సార్జెంట్ ఆర్. బి. గుప్తకు శ్రీ దండపాణి అభ్యర్థనపై ఎయిర్ కమోడర్ చంద్రవతకాలు బహూకరించారు.

కవాతు అనంతరం శిక్షితులు సమానావిమానాంతో ప్రమోగాత్మక ప్రదర్శనలు నిర్వహించారు.

ఈ శిక్షణ కోర్సులు 1953 లో ప్రారంభమయ్యాయి. మద్రాసులో వీటిని నిర్వహించటం ఇది రెండవసారి.

పాక్‌లో భారతబృందం: బియ్యం కొనుగోలు చర్చలు

కరాచీ, జూలై 2: పాకిస్తాన్‌వద్ద నుండి 1 లక్షటన్నుల బియ్యాన్ని కొనుక్కునే ఒప్పందం విషయమై సంప్రతింపులు జరపటానికి నిన్న కరాచీ చేరుకున్న భారత అధికార ప్రతినిధిబృందం సభ్యులు నేటిఉదయం ఇద్దరి గిడ్డంగులకు వెళ్లి బియ్యం నాణ్యతను పరిశీలించారు.

తరా తవారు వాణిజ్యమంత్రి శ్రీ పజీ భుట్టిహూన్‌ను కలుసుకున్నాడు.

వారు పాక్ అహార అధికారులతో అధికారిక్యా జరిపే మొదటి వరుస సంప్రతింపులు నేడు ప్రారంభ మవుతాయి.

హుండ్వారాలో అగ్ని ప్రమాదం

శ్రీనగర్, జూలై 2: ఇప్పటికు 48 మైళ్ల దూరంలోవున్న హుండ్వారా అనేచోట అగ్నిప్రమాదం సంభవించి 62 ఇళ్లు,150 దుకాణాలు తగలబడి పోయినాయి. 300 మంది నిర్వాసితులైనారు. అగ్నిమాపకశాలలు పర్యాలు గంటలు కృషిచేస్తేనేగాని మంటలు చల్లారలేదు.

ఒక రెస్టోరెంటు దుర్ఘటనందు నిప్పు పుట్టుకున్నదని, అనంతర అది అలతలా వ్యాపించిందని తెలుస్తున్నది.

ఈ అగ్నిప్రమాదంలో హుండ్వారా పెద్ద బజారు దాదాపుగా పూర్తిగా దగ్ధం అయిపోయినట్లు డివిజనల్ కమిషనర్ శ్రీ ఎన్. జెనర్జీ తెలియజేస్తున్నారు.

నిర్వాసితులకోసం పట్టణంలో 100 డేరాలు వేయబడినాయి. వారికి అవసరమైన అన్ని సదుపాయాలు సమకూర్చబడినాయి. కుటుంబం 1 కి రు. 100 లు చొప్పున సహాయం సమకూర్చబడింది.

శాసనపరిషత్ సభకు ఉపఎన్నిక

మద్రాస్, జూలై 2: శాసన పరిషత్‌లో శ్రీ యం. వి. రామచంద్రన్ రాజీనామావల్ల ఏర్పడిన ఖాళీని భర్తీచేయుటకు జరుగుతున్న ఉప ఎన్నికలో శ్రీ ఎస్ ఆర్. పి. పొన్నుస్వామి తెట్టియార్ (కాంగ్రెసు) నామినేషన్ మాత్రం దాఖలు అయింది. 4 వ తేదీన పరిశీలన ముగిసిన తదుపరి జూలైన 7 వ శ్రీ తెట్టియార్‌ను ఎన్నికైనట్లు ప్రకటిస్తారు.

పంజాబ్ నూతన మంత్రివర్గం

న్యూఢిల్లీ, జూలై3: పంజాబు మంత్రివర్గ నిర్మాణంలో తాము అనుసరించవలసిన 'విశాలసూత్రాల'ను గూర్చి కేంద్రనాయకులతో చర్చలు జరుపుతున్నామని పంజాబు ముఖ్యమంత్రిగా ఎన్నికైన శ్రీ రాంకిషన్ నేడిక్కడ వెల్లడిచేశారు.

ఆయన ప్రధాని, దేశీయాంగమంత్రి, కాంగ్రెసు అధ్యక్షుడు, శ్రీ స్వరణ్ సింగ్‌లతో ఒక వరుస సమావేశాలు జరిపారు. వ్యక్తులపైన గాక సూత్రాలపైనే ప్రాధాన్యత ఉంచబడుతున్నదని శ్రీరాం కిషన్ పి. టి. ఐ. విలేకరికి తెలియచేశారు.

ఇంతవరకు ఎవరిపేర్లనుగూర్చి ఆలోచించలేదని, సూత్రాలను నిర్వర్తించేయటం జరిగితే మంత్రివర్గం సభ్యుల జాబితాను తయారుచేయటం తేలికవుతుందని అయన అన్నారు. ఈ సాయంత్రం కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు సమావేశమైనవెనుక తాము ఈజాబితాను తయారుచేయగల స్థితిలో ఉండవచ్చునని ఆయన చెప్పారు.

ఫేషన్‌కు శ్రేష్ఠతకు నేత దట్టింపుకు

గ్వాలియర్ సూటింగ్

GWALIOR FABRICS

అంతర్దేశీయ ఖ్యాతి గలది

ది గ్వాలియర్ రెయాన్ సిల్కు మేన్యు (వీవింగ్) కం. లి.
బిర్లానగర్ (ఎమ్ పి.)

పొగాకు మహాసభ

9-7-1964 వ తేదీ ఉదయం 9 గంటలకు

గుంటూరు ఎ. సి. కాలేజీలో

ప్రారంభకులు: గౌ॥ శ్రీ॥ మనూభాయిషా
(కేంద్ర వాణిజ్య శాఖామాత్యులు)

అధ్యక్షులు: గౌ॥ శ్రీ॥ కొత్త రఘురామయ్య
(కేంద్ర సహాయ శాఖామాత్యులు)

కేంద్ర డిప్యూటీ మంత్రులు శ్రీయుతులు
ఎస్. వి. రామస్వామి, షానవాజ్‌ఖాన్, డి. ఆర్. చవాన్
వివిధ శాఖలకు చెందిన ప్రధానోద్యోగులు,
ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖామాత్యులు గౌ॥ శ్రీ॥ ఎ. బలరామరెడ్డిగారు
పాల్గొనగలరు.

అసంఖ్యాకంగా రైతులు, వ్యాపారులు, పాల్గొన ప్రార్థన.

ఆహ్వాన సంఘము.

9 మంది స్త్రీలు మృతి

సీతామర్హి, (బీహారు) జులై 2: నిన్న ఇక్కడ ఒక ఇంటి బాల్కనీ కూలి అక్కడ నిలబడి ఉన్నతొమ్మిదిమంది స్త్రీలు మరణించారు. మలో 23 మంది గాయపడ్డారు.

వీరంతా ఒక పెళ్లివారు, పెళ్లికూతురు తరఫువారు సుమారు నూరుమంది స్త్రీలు పెళ్లికుమారుని తరఫువారికి స్వాగతం యివ్వటానికి బాల్కనీలో నిలబడ్డారని, ఇంతలో బాల్కనీ విరుగిపడి వేలకొలిందని తెలిసింది. మృగ్గురుస్త్రీలు అక్కడికక్కడ మరణించారు. 29 మంది గాయపడ్డారు. వారిలో ఆస్పత్రికి తీసుకువెళ్తూ ఉండగా నలుగురు మరణించారు. మరోఇద్దరు ఆస్పత్రిలో మరణించారు.

గాయపడిన వారిలోనుండి సీతామర్హి ఆస్పత్రిలో చేర్చారు.

ఈ ప్రమాదాన్ని గూర్చి తెలిసిన వెంటనే సీతామర్హి సబ్-డివిజనల్ ఆఫీసరు ప్రమాద స్థలానికి వెళ్లారు. దర్భాంగ, ముజఫర్‌పూర్ తదితర నమీ పివట్టణాలనుండి వైద్య సహాయాన్ని తెప్పించారు

మద్రాసునందు లభించు స్థలములు:

చెల్లారామ్సు, 86, వాలాజారోడ్; శ్రీకృష్ణా డెక్‌స్టయిల్స్, తంబుచెట్టి వీధి; వెంకటేశ్ వస్త్రాలయం, ఎస్.ఎస్.సి. బోస్ రోడ్; భోగా డిపార్టుమెంటల్ స్టోర్స్, రటన్ బజారు; లీలారామ్స్, రటన్ బజారు; వెంకటేశ్ ఎంపోరియం, ఎస్.ఎస్.సి. బోస్ రోడ్; కిషన్‌చంద్ చెల్లారామ్స్, 181, హాట్ రోడ్; ఇండియా సిల్క్ హౌస్, 192, హాట్ రోడ్; గ్లామర్ శారీ మ్యూజియం, 189, హాట్ రోడ్; జాన్సన్ సేట్ & సన్సు, 62-64, రటన్‌బజార్; దీప్ షా సిల్కు హౌస్, 146, ఫ్రెయర్ హాల్ రోడ్; కల్యాణ్ స్టోర్సు, సంగీతాధ్ వీధి, టి.నగర్; సల్లి చిన్నసామిచెట్టి & సన్సు, పాండీ బజార్, టి.నగర్.

ఏజెంట్లు: కిషన్‌చంద్ చెల్లారామ్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
3/4, సిద్దంగి వీధి, మద్రాసు.

యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా

(1963 సం॥, యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా చట్టం ప్రకారం స్థాపించబడినది)

యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా, ఒక్కొక్కటి రు. 10/- చొప్పున యూనిట్‌లను

* 1964 జూలై 1 వ తేదీనుంచి అమ్ముతున్నది

ప్రతి యూనిట్ ప్రాథమిక విలువ రు. 10/-లు. పది యూనిట్‌లనుగాని, పదింటిని హెచ్చించుకుంటూ పోతే రాగల సంఖ్యలమేరకు గాని యూనిట్‌లను ఖరీదు చేయవచ్చు.
యూనిట్‌లలో పెట్టుబడి పెట్టడానికి గరిష్ఠ పరిమితి అంటూ లేదు. 1964 జూలై ఒకటవ తేదీనుంచి జూలై 31 వ తేదీవరకు
ప్రాథమిక విలువకే అనగా ఒక్కొక్క యూనిట్ రు. 10/- లకే లభ్యం కాగలదు.

1963 సంవత్సరంలో పార్లమెంట్ ఆమోదించిన యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా చట్టం ప్రకారం ది యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా స్థాపించబడినది.

యూనిట్ ట్రస్ట్ అంటే ఏమిటి ?

మొత్తం జాతి పొదుపును సమీకరించి, అనేక రకాల సెక్యూరిటీలలో పెట్టుబడి పెట్టేదే యూనిట్ ట్రస్ట్. అదా చేసుకొనే గాని ఒక్కరికి తగుమాత్రమైన లాభాన్ని చేకూర్చడమేగాక, పెట్టుబడుల నిర్వహణలో సౌకర్యంతో వ్యవహరిస్తుంది.

ఆదాయాన్ని సమీకరించడానికి "యూనిట్"లను ట్రస్ట్ అమ్ముతుంది. ఈ యూనిట్‌లను మీరు కొన్నపుడు ట్రస్ట్ పెట్టిన పెట్టుబడులపై అన్యాయంగా మీకు కొంత భాగ స్వామ్యం ఉంటుందన్న మాట. ఈ యూనిట్‌లను ఎవరు ఎప్పుడు కొని ఉన్నారన్న గ్రహిస్తే లేకుండా, వీటి పెట్టుబడిపై రాగల ఆదాయం పంపిణీలో అన్ని యూనిట్‌లు సమంగా పరిగణించబడగలవు. ట్రస్ట్ మరొక అన్యసామాన్యమైన అవకాశాన్ని కూడా కలిగిస్తుంది. అది ప్రకటించే ధరలకు యూనిట్‌లను అమ్మడమేగాక, యూనిట్‌లను కూడా ఆ ధరకే తిరిగి కొనగలదు. ఇదే యూనిట్ ట్రస్ట్‌లోగల మరో అవకాశం. కాగా, యూనిట్‌లను కొన్నవారు ఎప్పుడు కావాలంటే అప్పుడే వాటిని నగదుగా మారుకోవచువన్నమాట.

యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా లక్ష్యం

ఇతరత్రాగల యూనిట్ ట్రస్ట్‌లజతనే యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా ప్రాథమిక లక్ష్యం కూడా పెద్ద మొత్తాలు పెట్టుబడి పెట్టేవారికి, చిన్న మొత్తాలు పెట్టుబడి పెట్టేవారికి కూడా దేశంలో పారిశ్రామికాభివృద్ధి పరిణామంగా అభివృద్ధి పొందగల సౌభాగ్యంతోపాటు సమకూర్చడమే. తక్కువ ప్రమాణంతో తగు మాత్రమైన లాభాన్ని ఇది సమకూరగలదు. ఈ సౌకర్యాలు చేకూర్చడంలో మాత్రమే కాక, దేశంలో ప్రజలు అదా చేసిన మొత్తాలను పరస్పరమైన పెట్టుబడులకు యూనిట్ ట్రస్ట్ తరలిస్తుంది.

యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియారు పెట్టుబడి సొమ్ము

యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియాకు ఆరంభంలో 5 కోట్ల రూపాయల పెట్టుబడి సొమ్ము లభించినది. రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా రు. 2½ కోట్లు, లైఫ్ ఇన్‌స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా రు. 75 లక్షలు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దాని సబ్సిడిరీస్ కలసి రు. 75 లక్షలు, షెడ్యూల్డ్ బ్యాంక్‌లు, ఇతర ఆర్థిక పెట్టుబడి సంస్థలు కలిసి ఒక కోటి రూపాయలు ఇచ్చినవి. ఈ ప్రాథమిక పెట్టుబడి సొమ్ముతో, సురక్షితమైన సెక్యూరిటీలను ట్రస్ట్ సంపాదించింది. ఇవి ప్రాతిపదికగా యూనిట్‌లను స్థాపించి, వాటిని ఇప్పుడు ట్రస్ట్ అమ్మకానికి పెట్టింది. ఈ యూనిట్‌ల అమ్మకంతో లాగల సొమ్ము యూనిట్ పెట్టుబడి కాగలదు.

మేనేజిమెంట్

ట్రస్ట్ యాజమాన్యం, వ్యాపార నిర్వహణ, ట్రస్ట్‌ల బోర్డుకు అప్పగించబడింది. ఈ ట్రస్టీల బోర్డు చెయిర్మెన్‌ను రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నియమించింది. వాణిజ్యం, పరిశ్రమలు, బ్యాంకింగ్, ఆర్థిక విషయాలు, పెట్టుబడులు మున్నగు విషయాలలో ప్రవీణులైనవారిని, అనుభవజ్ఞులైన వారిని మరొక పలుగురిని ట్రస్టీలుగా రిజర్వు బ్యాంక్ నామినేట్ చేసింది. ఒక ట్రస్టీని లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్, ఇంకొక ట్రస్టీని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నామినేట్ చేసినది. ప్రాథమిక పెట్టుబడిని సమకూర్చిన సంస్థలు ఇద్దరు ట్రస్టీలను ఎన్నుకోవలసివుంది. అయితే ఆరంభంలో వీ రిద్దరిని కూడా రిజర్వు బ్యాంక్ నామినేట్‌చేసింది. వీరుగాక ఎగ్జిక్యూటివ్ ట్రస్టీని రిజర్వు బ్యాంక్ నియమించింది.

తన విధుల నిర్వహణలో, యూనిట్‌లు కలిగివున్నవారి శ్రేయస్సునే దృష్టిలో పెట్టుకొని వాణిజ్య సూత్రాల ప్రకారమే ట్రస్టీల బోర్డు వ్యవహరించవలసి ఉంటుంది. తన బాధ్యతల నిర్వహణలో ప్రజా శ్రేయస్సు దృష్ట్యా రిజర్వుబ్యాంకు చేయగల సూచనల మేరకు అది వ్యవహరించాలని చట్టం నిర్దేశించింది.

ప్రస్తుతం ఈ క్రింది వారు ట్రస్టీబోర్డు సభ్యులు :

శ్రీ ఆర్. ఘట్,
చెయిర్మన్.

డాక్టర్ వి. కె. మదన్,
ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా, బొంబాయి.

శ్రీ ఎన్. ఎం. వాగ్లి,
మేనేజింగ్ డైరెక్టర్, గ్రేస్ కాటన్ & కం., లిమి బొంబాయి.

శ్రీ బి. మిత్తర్,
మేనేజింగ్ డైరెక్టర్, అండ్రూ యూల్ & కం., కలకత్తా.

శ్రీ పి. బ్రహ్మయ్య,
చార్టర్డ్ ఎక్కౌంటెంట్, మెస్సర్స్ పి. బ్రహ్మయ్య & కం., మద్రాసు.

శ్రీ యస్. డి. శ్రీనివాసన్,
మేనేజింగ్ డైరెక్టర్, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, బొంబాయి.

శ్రీ యస్. ఎ. కృష్ణన్,
మేనేజింగ్ డైరెక్టర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బొంబాయి.

శ్రీ హెచ్. టి. పరేఖ్,
జనరల్ మేనేజర్, ఇండస్ట్రియల్ క్రెడిట్ & ఇన్‌వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, బొంబాయి.

శ్రీ ఆర్. యల్. తులి,
జనరల్ మేనేజర్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, న్యూఢిల్లీ.

శ్రీ వి. జి. పెండార్కర్,
ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ, రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆర్థిక విషయాల సలహాదారు, బొంబాయి.

పెట్టుబడి విధానం

ఏ పథకాన లక్ష్యంలో ట్రస్ట్ ఏర్పాటు చేయబడినదో దాని కనుగుణంగానే ట్రస్ట్ పెట్టుబడి విధానం రూపొందించబడింది. ట్రస్ట్ నిధులను పెట్టుబడి పెట్టేటప్పుడు, పెట్టుబడికి రక్షణ, పెట్టుబడికి తగిన లాభం, పెట్టుబడి పెరుగుదల మున్నగు విషయాలకు ప్రాధాన్యమివ్వబడగలదు. యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియ నిర్వహణకై తయారు చేయబడిన నిబంధనలకు ప్రాతిపదిక ఇదే. ఏ కంపెనీలో అయినా ట్రస్ట్ పెట్టుబడి పెట్టే మాత్రం అది పెట్టుబడి పెట్టగల సొమ్ములో నూటికి అయిదు వంతులకు మించరాదని, ఇలా పెట్టుబడిపెట్టే మొత్తం కంపెనీ జారీ చేసి, నిల్వలో వుంచిన సెక్యూరిటీలలో ఈ నూటికి పది వంతులకు మించరాదని మొదటి నిబంధన. కొత్త పారిశ్రామిక సంస్థలు జారీ చేసే ప్రాథమిక సెక్యూరిటీలలో ట్రస్ట్ పెట్టుబడి పెట్టగల సొమ్ములో నూటికి 5 వంతులకు మించి పెట్టుబడి పెట్టరాదన్నది రెండవ నిబంధన. సెక్యూరిటీలలో నిర్దిష్టమైన ఆదాయం వచ్చేవాటిని, సెక్యూరిటీలు కలిగి ఆదాయంలో ఎదుగు బొదుగులువున్నా, సరేనా నూటికి ఆరు రూపాయలకు తగ్గకుండా ఆదాయం రాగల వాటిని పరిసమానంగా వృద్ధి చేయాలన్నది ట్రస్ట్ లక్ష్యం.

పన్ను మినహాయింపులు

చట్టంలో ట్రస్ట్‌కు, యూనిట్‌లను కలిగి ఉన్నవారికి అతి ముఖ్యమైన పన్నుల మినహాయింపు సౌకర్యాలు చేకూర్చ బడినవి.

(ఎ) ఇన్‌కమ్‌టాక్స్, సూపర్‌టాక్స్, ఆదాయంపై ఇతర పన్నులనుంచి ట్రస్ట్ మినహాయించబడింది. దానికి రాగల డివిడెంట్లు, ఆదాయం, వడ్డీ రూపేణా రాగల ఆదాయం కూడా వీటిని చెల్లించే సంస్థలు పన్నులకింద ఎలాంటి మినహాయింపులు చేయకుండాదానికి ఇవ్వగలవు.

( ) యూనిట్‌లు కలిగివున్న వారికి ట్రస్ట్ ఇచ్చే సొమ్ము రు. 1000 —లకు మించకుండా ఉండేవరకు దానిపై ఆదాయం పన్ను మినహాయించబడింది. ఇలా ట్రస్ట్ ఇచ్చే మొత్తాన్ని యూనిట్‌లు కలిగివున్నవారి ఆదాయంతో చేర్చినపుడు కాగల మొత్తంపై వారు సూపర్‌టాక్స్ చెల్లించవలసి వచ్చినట్టయితే సూపర్‌టాక్స్‌నుంచి కూడా ట్రస్ట్ ఇచ్చే మొత్తం మినహాయించబడింది.

(సి) తమ ఆదాయం పన్ను మినహాయించకుండానే తమ ఆదాయాన్ని వ్యక్తులకు ట్రస్ట్ పంచి పెట్టుతుంది.

యూనిట్ స్కీమ్ 1964

ముఖ్యమైన అంశాలు

2. సందర్భాన్నిబట్టి ఇతరత్రా వివరించక పోతే ఈస్కీములో ఈక్రింది విషయవివరణలు: (ఎ) "యూక్ట్" (చట్టం) అంటే 1963నాటి యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా యాక్ట్ అనిఅర్థం

(బి) ట్రస్ట్‌కుగాని, యూనిట్‌ల అమ్మకానికి లేదా తిరిగి ఖరీదు చేయడానికి ట్రస్ట్‌చే నియమించబడిన ఏజెంట్‌కుగాని దరఖాస్తుదారుడు దరఖాస్తు సంపుకున్న సందర్భంలో "ఆమోదపు తేదీ" అనగా, ట్రస్ట్‌గాని దానిచే నియమితులైన ఏజెంట్‌గాని, ఎవరైతే వారు అలాంటి దరఖాస్తు, సక్రమంగా ఉన్నదని నిర్ణయించి, దానిని ఆమోదించిన రోజు:

(సి) "ప్రాథమిక అమ్మకపు కాలం" అనగా కింద పొందుపరుపబడిన 8 వ మాత్రంలోని ఒకటవపేరాగ్రాఫ్ మేరకు యూనిట్‌ఒక్కింటికి పడేసి రూపాయల ఖరీదుకు ట్రస్ట్‌అమ్మేకాలం.

(డి) "జారీ చేయబడినట్టుగా భావించబడే యూనిట్‌ల సంఖ్య" అనగా:

(i) అమ్మబడిన యూనిట్‌ల సంఖ్య, అమ్మకం కాకుండా నిలబడివున్న యూనిట్‌ల సంఖ్య కలిసిన మొత్తం.

(ii)(ఎ) ప్రాథమిక అమ్మకపుకాలం ప్రారంభం రోజుగల పెట్టుబడి సొమ్మును పదిరూపాయలతో భాగించగా రాగలసంఖ్య. (బి) చట్టంలోని 4వ సెక్షన్‌లోగల రివ పబ్లిక్ సెక్టర్ ప్రకారం ప్రాథమిక పెట్టుబడిసొమ్ములో కొంత వాటను వచ్చినపుడు పైన పేర్కొన్న ii(ఎ) పేరాలో వివరించబడిన ప్రకారం లెక్కగల సంఖ్య ప్రస్తుతానికి పెట్టుబడిసొమ్ము 5 కోట్ల రూపాయలు అయినందున దాని దామాషా ప్రకారం లెక్కగల సంఖ్య.

(ఇ) "పరిగణించబడిన స్టాక్ ఎక్స్‌ఛేంజి" అనగా, ప్రస్తుతానికి సెక్యూరిటీస్ కాంట్రాక్ట్ (రెగ్యులేషన్) చట్టం, 1956 (42 ఆఫ్ 1956)కింద పరిగణించ బడినవి.

(యఫ్) "యూనిట్" అంటే యూనిట్ కేపిటల్‌లో పది రూపాయల విలువగల అవిభాజ్యమైన షేర్.

(జి) ఇక్కడ నిర్దిష్టంగా పేర్కొనబడక చట్టంలో వివరించబడిన పదాన్నింటికి చట్టంలో చేయబడిన వ్యాఖ్యానాల ప్రకారమే అర్థం నిర్ణయించుకోవాలి.

3. ప్రతిఒక్కొక్క యూనిట్ ప్రాథమిక విలువ—। ప్రతిఒక్కొక్క యూనిట్ ప్రాథమిక విలువ పది రూపాయలు.

4. యూనిట్‌లకై దరఖాస్తులు :— యూనిట్‌ల కొరకై దరఖాస్తులను ఈ కింద వివరించబడిన తరగతులకు చెందినవారు పంపుకోవచ్చు.

(i) మైనర్ గాని, ప్రతి వ్యక్తి గాని, వ్యక్తులు గాని

(ii) ఒక కంపెనీగాని లేదా ఇతర కార్పొరేట్ బాడీ గాని మరొక కంపెనీతో కలిసిగాని లేదా మరొక కార్పొరేట్ బాడీతో కలిసి గాని లేదా మైనర్ గాని వ్యక్తితోగాని లేదా వ్యక్తులతో కలిసిగాని

(iii) మైనర్ తరపున సంరక్షకదారు

(2) మైనరు మరియొక వ్యక్తి తరపున కలసి ఒకే దరఖాస్తు చేయరాదు.

(3) ట్రస్ట్ చెయిర్మన్ ఆమోదించిన ఫారం ప్రకారం, (2)వ సబ్ క్లాస్‌లో వివరించ బడిన షరతులకు లోబడి ఒక్కొక్క కేసుకు నలుగురు దరఖాస్తు దారులకు పైబడకుండా దరఖాస్తులు పంచుకోవచ్చు.

(4) దరఖాస్తు దారులు వేరే యూనిట్‌ల పది సంఖ్యను హెచ్చించుకుంటూ పోతే రాగల సంఖ్యలలోనే ఉండితీరాలి.

5. (ఎ) ఎన్ని యూనిట్‌ల కోసమైతే దరఖాస్తుదారు దరఖాస్తు పెట్టటం జరిగిందో, అన్ని యూనిట్‌ల విలువను దరఖాస్తుతోపాటుగానే నగదు ద్వారా గాని, చెక్కుద్వారా గాని, డ్రాఫ్ట్, పోస్టల్ ఆర్డర్, మనియార్డర్, మెయిల్ ఆర్డర్ లేదా క్రెడిట్ ట్రాన్సఫర్‌ల ద్వారాగాని పంపితీరాలి. అయితే చెక్కు, డ్రాఫ్ట్ లేదా పోస్టల్ఆర్డర్లను మార్చుకోడానికి అయ్యే రుసుమును కూడా ఇందులో చేర్చి తీరాలి.

(బి) చెక్కు ద్వారా గాని, డ్రాఫ్ట్ ద్వారా గాని ఈ సొమ్ము పంపిన బిల్ చెక్కు లేదా డ్రాఫ్ట్‌లు ఎవరి, ట్రస్ట్‌కు గాని లేదా ట్రస్ట్ ఏజెంట్‌కుగాని ఆ సొమ్ము ముట్టినట్లు తేలియనూ ఆమోదించబడిన తేదీ" గా పరిగణించబడుతుంది. దరఖాస్తుతో పాటు పంపబడిన సొమ్ము కోరిన యూనిట్‌ల విలువకు తక్కువైన పక్షంలో దరఖాస్తుదారు కోరిన యూనిట్‌ల సంఖ్యకు దగ్గరగా ఉండే సంఖ్యను మాత్రమే కేటాయించి, మిగతా పైకాన్ని దరఖాస్తు దారు ఖర్చుతో తిరిగి పంపడం జరుగుతుంది.

5. బ్యాంకర్ ద్వారా యూనిట్‌ల కొనుగోలు— ఏ వ్యక్తి అయినా బ్యాంకర్ ద్వారాగాని ఇందుకు అనుమతి పొందిన ఇతర సంస్థల ద్వారా తన తరపున ట్రస్ట్ వద్ద నుంచి యూనిట్‌లను ఖరీదు చేయడానికి ఏర్పాట్లు చేసుకోవచ్చు.

6. యూనిట్‌ల అమ్మకం— ఆమోదించ బడిన తేదీన యూనిట్‌ల అమ్మకానికి సంబంధించిన కాంట్రాక్టు పూర్తి అయినట్టు భావించ బడుతుంది. ఇలాంటి కాంట్రాక్టు పూర్తి కాగానే ట్రస్ట్‌గాని దాని ఏజెంట్ గాని దరఖాస్తు దారునికి దరఖాస్తు అందినట్టు తెలియజేసి, ఆ తర్వాత సాధ్యమైనంత త్వరితంగా దరఖాస్తు దారుకి అమ్మిన యూనిట్‌లను వివరిస్తూ సర్టిఫికేట్‌ను పంపగలరు. లేదా దరఖాస్తు దారు కోరినట్టయితే, ఆ కోరిక ప్రకారం ఎన్ని సర్టిఫికేట్లు, ఎన్నెన్ని యూనిట్‌లకు కావలెనంటే ఆ యూనిట్ పది సంఖ్యకు, దానిని హెచ్చించుకుంటూ పోతే రాగల సంఖ్యకు పరిమితమై వున్నంత వరకు అన్ని సర్టిఫికేట్లు జారీ చేయగలరు.

7. యూనిట్‌ల తిరిగి కొనుగోలు— (1) ఈ స్కీము అమలులో ఉన్న కాలంలో రివర్స్ ఫ్రాడ్‌ను పూర్తి చేసి, యూనిట్ సర్టిఫికేట్‌తో పాటు ట్రస్ట్‌కు పంపడం జరిగితే, సర్టిఫికేట్‌లో పేర్కొన్న బడిన యూనిట్‌లు అన్నింటికీ గాని లేదా ముందుగా జరిగిన మప్పందం ప్రకారం కొన్నింటిని గాని ట్రస్ట్ తిరిగి కొనుగోలు చేస్తుంది. సర్టిఫికేట్‌లో పేర్కొన బడిన వాటిలో కొన్నింటిని మాత్రమే కొన్నట్టయితే మిగిలిన యూనిట్‌లకు యూనిట్‌ల అమ్మకానికి సంబంధించిన ప్రకారంగా సర్టిఫికేట్‌లను ట్రస్ట్ నిర్ణయించి

(i) ప్రాథమిక అమ్మకం కాలంలో గాని లేదా ప్రాథమిక అమ్మకం కాలం తర్వాత మూడు మాసాల వరకు గాని యూనిట్‌లను ట్రస్ట్‌కు తిరిగి అమ్మేందుకు ఎవ్వరికీ అధికారం లేదు.

(ii) యూనిట్ సర్టిఫికేట్‌లో ఉదహరించబడిన యూనిట్‌ల సంఖ్యలో కొన్నింటిని మాత్రమే తిరిగి అమ్మే సందర్భంలో పది యూనిట్‌లకులోపుగా యూనిట్‌లకు వారు యజమానులు కాగల పక్షంలో అలాంటి అమ్మకంజరిపే అధికారంఎవ్వరికీలేదు.

(iii) యూనిట్ సర్టిఫికేట్‌లో ఉదహరించబడి ఉన్న యూనిట్‌లలో కొన్నింటిని మాత్రమే తిరిగి ట్రస్ట్‌కు అమ్మే సందర్భంలో మిగిలి ఉన్న యూనిట్‌లకు అమ్మిన వారికి ట్రస్ట్ కొత్త సర్టిఫికేట్ ఇస్తుంది గాని, అయితే దానికి స్టాంపు డ్యూటీ చెల్లించ వలసి రాగల పక్షంలో దానిఖర్చును అమ్మివవారే ముందుగా చెల్లించవలసి ఉంటుంది.

(2) సబ్— క్లాస్ (1)లో ఏమి వివరించబడి ఉన్నప్పటికీ ఈ క్రింది విధి వర్తించగలవు :

(ఎ) రిజర్వు బ్యాంకు ప్రాత పూర్వకంగా తెలియజేసిన సందర్భంలో అవి నిర్ణయించిన గడువు లోపల ట్రస్ట్ యూనిట్‌లను అమ్మడానికి గాని లేదా తిరిగి ఖరీదుచేయడానికిగానీలేదు'

(బి) పని రోజులు కాని రోజులలో ట్రస్ట్ యూనిట్‌లను అమ్మాలనిగాని లేదా తిరిగి కొనగోలు చేయాలని గాని లేదు.

వివరణ : ఈ స్కీముకు సంబంధించి సంతవరకు "పనిరోజులు" అనగా (1) 1881 నాటి నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్, చట్టం ప్రకారం నోటిఫై చేసి ఉండనట్టి మహారాష్ట్ర స్టేట్ పబ్లిక్ సెలవుదినం కాకుండా ఉండనట్టి, లేదా (ii) ఇండియా గజెట్‌లో ట్రస్ట్ హెడ్డాఫీసుకు సెలవు దినంగా ట్రస్ట్ నోటిఫై చేసి ఉండనట్టి రోజులు మాత్రమే.

(3) (i) యూనిట్‌ల తిరిగి కొనుగోలుకు కాంట్రాక్టు రోజుగా ఆమోదించబడిన రోజే పరిగణించబడగలదు.

(ii) తిరిగి కొనుగోలుకు దరఖాస్తుదారు పంపిన దరఖాస్తును ట్రస్ట్ ఆమోదించగానే సాధ్యమైనంత త్వరలో ఆ సంగతి దరఖాస్తుదారుకు ట్రస్టు తెలియజేసి తీరాలి.

(4) ట్రస్ట్ తిరిగి కొనుగోలు చేసిన యూనిట్‌ల సొమ్మును దరఖాస్తుదారు తన దరఖాస్తులో పేర్కొన్న ప్రకారం ఆమోదించ బడినరోజు తర్వాత సాధ్యమైనంతత్వరలో ట్రస్ట్ చెల్లించితీరాలి. అయితే ఎలాంటి సందర్భంలోను దరఖాస్తుదారుకు ఇందు నిమిత్తం ఇవ్వవలసిన సొమ్మునై ఎలాంటి వడ్డీ చెల్లించబడదు. ఈ సొమ్మును దరఖాస్తుదారుకు పంపేందుకైనా అయ్యే ఖర్చుగాని లేదా ట్రస్ట్ తచ్చే చెక్కుగాని లేదా డ్రాఫ్ట్ గాని మార్చుకోడానికి అయ్యే ఖర్చుగాని దరఖాస్తుదారే భరించుకోవాలి.

8. అమ్మకంగాని, తిరిగి కొనుగోలు గాని ఆమోదించబడిన రోజున ఉన్న ధరే: (1) ట్రస్ట్ అమ్మే యూనిట్‌ల ధరగాని, లేదా అది తిరిగి కొనుగోలుచేసే యూనిట్‌ల ధరగానిఆమోదించబడిన రోజున యూనిట్‌కు ఉన్న ధరయే నికరమైన ధరగా నిర్ణయించబడగలదు.

అయితే, ఈ స్కీము అమలులోనికి వచ్చిన తేదీనుంచి ఒక నెల రోజులవరకు యూనిట్‌ఒక్కొక్కటి పడేసే రూపాయల చొప్పున ట్రస్ట్ అమ్మగలదు.

(2) ఏరోజునైనా యూనిట్‌ను అమ్మే ధర (ఇకనుంచి దీనిని అమ్మకం ధరగా వ్యవహరించడం జరుగుతుంది.) ఆ క్రితం పనిరోజున వ్యాపారం ముగిసిన తర్వాత ట్రస్ట్‌కు ఉన్న ఆస్తిపాస్తులను లెక్కకట్టి అది చెల్లించవలసిన మొత్తాన్ని తీసివేయగా రాగల మొత్తాన్ని ఆ క్రితం రోజున జారీచేయబడివున్న యూనిట్ సంఖ్యతో భాగించగా తేలగల మొత్తానికి ట్రస్ట్ నిర్ణయించగల బ్రోకరేజికి, కమిషన్‌కు సమ్మతులకు, స్టాంపు డ్యూటీలకు, ట్రస్ట్ పెట్టుబడులకు అయ్యే ఇతర ఖర్చులనుకలిపి ఇతరత్రా కేటాయించవలసిన ప్రతి యూనిట్‌కు 5 పైసలకు మించకుండా కలిపి, ఇలా తేలిన మొత్తాన్ని యూనిట్ విలువగా నిర్ణయించడంజరుగుతుంది.

(3) యూనిట్‌ను ఏ రోజునైనా ట్రస్ట్ తిరిగి కొనుగోలుచేసే ధర ఆటుతర్వాత తిరిగి కొనుగోలు ధరగా వ్యవహరించ బడుతుంది. క్రితం పనిరోజున వ్యాపారం ముగిసిన పిమ్మట ట్రస్ట్‌కుగల ఆస్తి పాస్తులను లెక్కకట్టి దానిలో ట్రస్ట్ చెల్లించవలసిన మొత్తాలను తీసివేయడంద్వారా తిరిగి కొనగోలుధర నిర్ణయించబడుతుంది. అయితే ఇలా తీసివేసే వానిలో కంటింజెంట్ లైబిలిటీకుగాని లేదా ప్రాథమిక పెట్టుబడికి సంబంధించిన చెల్లింపులుగాని యూనిట్ పెట్టుబడికి సంబంధించిన చెల్లింపులుగాని చేర్చబడవు. ఇలా తీసివేయగా వచ్చిన మొత్తాన్ని అలాంజన ఇన్యూలోవున్న యూనిట్‌ల సంఖ్యతో భాగించగా వచ్చిన మొత్తమే యూరధరగా నిర్ణయించబడుతుంది. కాగా, ఇలా నికరంగా తేల్చేధరలో బ్రోకరేజి, కమిషన్, సమ్మతులు, స్టాంపుడ్యూటీలకు ట్రస్ట్ నిర్ణయించే విధంగా నిర్ణయింపబడిన మొత్తం కూడా ఉండగలవు. ఏమైనప్పటికీ ఇలా చేసే మినహాయింపులు యూనిట్ ధర రు నయాపైసలకు మించి తగ్గకుండా వుండేటట్టుచూడబడగలదు.

(4) అమ్మకం ధరను గాని లేదా తిరిగి కొనుగోలు ధరనుగాని ఇవి నిర్ణయించబడే రోజున ట్రస్ట్ వద్ద గల సమాచారాన్ని వాటిని నిర్ణయించడం జరుగుతుంది.

9. అమ్మకంధరను, తిరిగి కొనుగోలు ధరను ప్రకటించడం: ప్రతి పనిరోజున వ్యాపారంముగిసినతర్వాత సాధ్యమైనంతవేగిరంగా దానికి సాధ్యమైనవిధంగా అమ్మకంధరను, తిరిగి కొనుగోలు ధరను ట్రస్ట్ ప్రకటించి తీరాలి.

10. ట్రస్ట్ ఆస్తులను ధర కట్టడం : (1) 8 వ క్లాజులోని (2)వ (3)వ సబ్ క్లాజుల ప్రకారం ట్రస్ట్ ఆస్తులను ధరకట్టే నిమిత్తమై ట్రస్ట్ ఆస్తులు ఈ విధంగా (ఎ) నగదు (బి) పెట్టుబడులు (సి) ఇతర ఆస్తులుగా విభజించబడగలవు.

(2) ట్రస్ట్ పెట్టుబడులను ఈ కింది వివరణ ప్రకారం ధర కట్టడం జరుగుతుంది :

I. (ఎ) ట్రస్ట్ కలిగివున్న సెక్యూరిటీలకు ప్రతి పనిరోజున స్టాక్ ఎక్స్‌ఛేంజి క్లోజింగు రేట్లు ప్రాతిపదిక.

అయితే, ఒకదానికి మించి అనేక స్టాక్ ఎక్స్‌ఛేంజీలలో సెక్యూరిటీలకు ధర పలికి నప్పుడు అలాంటి సెక్యూరిటీల ధరను ఎలా కట్టవలెనో ట్రస్ట్‌యే నిర్ణయిస్తుంది.

(బి) తత్కాలానికి సంబంధించిన పెట్టుబడి కాకుండా దానిపై బేరం జరిగివున్నా లేదా పరిగణించబడిన ఏ స్టాక్ ఎక్స్‌ఛేంజీలోనైనా ధర పలికివున్నా అలాంటి పెట్టుబడికి ఏది నరసమైన ధరగా ట్రస్ట్ నిర్ణయిస్తుందో అదే ఖాయం కాగలదు.

II. ఈ క్రింది వాటిని కలపాలి.

(ఎ) వడ్డీని సంపాదించేడిపెట్టిన విషయంలో జమ కాకపోయినా చేరినవడ్డీని,

(బి) గవర్నమెంట్ సెక్యూరిటీలు, డిబెంచర్ల విషయంలో కూడా జమ కాకపోయినా చేరిన వడ్డీని,

(సి) ప్రిఫరెన్స్ షేర్ల, ఈక్విటీ షేర్ల విషయంలో జమకాకపోయినా డిక్లేర్డ్ చేసిన డివిడెంట్‌ను, ఎక్స్—డివిడెంటును.

(3) ఇతర ఆస్తులను ఖాతా వున్నకాలంలో ఉన్న వెలంలే ధర కట్టాలి.

12. యూనిట్ సర్టిఫికేట్ :— ఒక యూనిట్ సర్టిఫికేట్‌లో యూనిట్‌లలో ఎన్నో వంతైనా ఉండవచు. అయితే అలా ఉండే సంఖ్య పదింటికి హెచ్చించుకుంటూ పోతే రాగల సంఖ్యగానే ఉండాలి.

14. యూనిట్ సర్టిఫికేట్‌లకు సంబంధించినంతవరకు ట్రస్టీలు పరిగణించబడవు : ఏ వ్యక్తి పేరుతో అయితే యూనిట్ సర్టిఫికేట్‌ను ట్రస్టు జారీచేస్తుందో ఆ వ్యక్తినే యూనిట్ హోల్డర్‌గా ట్రస్ట్ పరిగణిస్తుంది. ఆ వ్యక్తికి మాత్రమే ఆ సర్టిఫికేట్‌పైన హక్కు ఉన్నట్టు ఆ సర్టిఫికేట్‌లో పేర్కొనబడిన యూనిట్‌లపైన హక్కు ఉన్నట్టు ట్రస్ట్ పరిగణిస్తుంది. ఏ యూనిట్ హోల్డర్ నైనా దానిపైన పరిపూర్ణ హక్కుదారుగా ట్రస్ట్ గుర్తించవచ్చు. ఇందులు ఖచ్చితంగా ఎలాంటి నోటీసుగాని, ఏ ట్రస్టు జారీ చేయించే నోటీసు ఎగ్జిక్యూషన్‌గాని, ట్రస్టుకు బంధించబడలదు. అయితే, ఇటుతర్వాత విధించే సందర్భాలలోను, లేదా తగు అధికారం కలిగివున్న కోర్టు జారీచేసిన ఉత్తరువు ప్రకారం ఏదైనా ట్రస్టుగాని, ఈక్విటీని గాని యూనిట్ సర్టిఫికేట్‌పగాని, లేదా దాని లోని కొన్ని యూనిట్‌లకు గాని హక్కుదారుగా పరిగణించవలసి వస్తే, వాటిని పరిగణించడం జరుగుతుంది.

16. యూనిట్ హోల్డర్లు రిజిస్టర్ :— యూనిట్ హోల్డర్ రిజిస్ట్రేషన్ విషయం యందలో ఈ కింది సూత్రాలు అనుసరించబడగలవు.

(1) యూనిట్ హోల్డర్ల రిజిస్టర్‌ను ట్రస్ట్ ఆఫీసు పెట్టవుంచి, దానిలో ఈ క్రింది వాటిని ట్రస్ట్ నమోదు చేస్తుంది.

(ఎ) యూనిట్ హోల్డర్ల పేర్లు, అడ్రసులు.

(బి) యూనిట్ సర్టిఫికేట్ లేదా యూనిట్ సర్టిఫికేట్‌ల నిర్దిష్టమైన నెంబరులు అలాంటి ప్రతి వ్యక్తి కలిగివున్న యూనిట్‌ల సంఖ్య.

(సి) తన పేరుతో ఉన్న యూనిట్‌లకు ఆ వ్యక్తి ఏతేదీన యజమాని అయినాడో ఆ తేదీ.

(2) ఒక్కొక్కరు కలిగివున్న యూనిట్‌ల సంఖ్య పదిగా గాని, లేదా పదింటిని హెచ్చించుకుంటూ పోతే రాగల సంఖ్యగా గాని ఉంటేనే తప్ప రిజిస్ట్రేషన్‌కై యూనిట్ హోల్డర్ పంపే దరఖాస్తు పరిశీలించబడదు.

అయితే, యూనిట్ హోల్డర్ మరణం పరితంగా ఆ యూనిట్‌ల యజమానులు మరొకరైనవుడు ఆ యూనిట్‌ల సంఖ్య ఈ పరిమితులలో లేకపోయినా, కొత్తగా యజమాని అయినవారి పేరును వారికి వచ్చిన యూనిట్‌లకు నమోదు చేయవచ్చును.

అయితే, ఇలాంటి వ్యక్తులు నిశ్చితమైన పారంలో దరఖాస్తును పంపుకుంటే, వారికి ఉండే యూనిట్‌లు పదిగాని పదిని హెచ్చించుకుంటూపోతే రాగల సంఖ్యగాగాని ఉండేందుకు అవువుగా అవసరమైనన్ని యూనిట్‌లను వారికి అమ్మడానికిగాని, లేదా వారి వద్ద నుంచి యూనిట్‌లను కొనడానికిగాని ట్రస్ట్ నిర్ణయించవచ్చు.

కాగా, ఇలాంటి వ్యక్తులు తమ పేరు రిజిస్టరు కాబడిన తేదీనుంచి ఆరు మాసాలోగా తమ పేరుగల యూనిట్‌లు దశాంశ సంఖ్యలో ఉండేటట్టు చేసుకునేందు

(2 వ పేజీ తరువాయి)

యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా

యూనిట్‌లను ట్రస్ట్‌కే తిరిగి అమ్మవచ్చు.

4. 1965 జూన్ 30వ తేదీ తరువాత మూడవ పార్టీకి యూనిట్‌లను ట్రాన్స్‌ఫర్ చేయడం సాధ్యపడవచ్చు. అయినా, ప్రత్యేకించిన కొన్ని సందర్భాలలో ఇలాంటి ట్రాన్స్‌ఫర్‌లకు ఈ గడువుకు ముందునాటే ట్రస్టీ బోర్డు అనుమతించవచ్చు. యూనిట్ హోల్డర్ అప్పుతీసికొనే నిమిత్తమై తన యూనిట్‌లను ఎప్పుడు పడితే అప్పుడు బ్యాంకుకు ట్రాన్స్‌ఫర్ చేయవచ్చు.

(5) ట్రస్ట్ మొదట సంవత్సరం చిట్టా లెక్కలు 1965 జూన్ 30వ తేదీన ముగింపబడగలవు. అక్కడి నించి ప్రతి ఏటా జూన్ 30వ తేదీనే లెక్కలు ముగింపబడగలవు. ఏ ఏడాది లెక్కల ప్రకారం తేలిన ఆదాయాన్ని ఆ ఏడాదిలో పంచడం జరుగుతుంది.

చట్టంలో క్రింది విధంగా కోరబడింది. (i) యూనిట్ పెట్టుబడికి కేటాయించే మేనేజిమెంట్ ఖర్చులు ఆ ఏడాది వచ్చిన గరిష్ఠ ఆదాయంలో మూటికి 5 వంతులకు మించరాదు. (ii) ఖర్చులు పోను కనీసం మాటికి 90 వంతులు గరిష్ఠ ఆదాయం యూనిట్ హోల్డర్‌లకు పంచి పెట్టాలి.

జ్ఞాపకం వుంచుకోండి-
యూనిట్‌లు మీకు ఇచ్చేవి

★ ఖరారు అయిన ఆదాయం
★ పెట్టుబడికి రక్షణ
★ పెట్టుబడిని నగదుగా మార్చుకొనే వసతి
★ అతి ముఖ్యమైన పన్నుమినహాయింపులు

ఈ క్రింద ఉదహరించిన బ్యాంకుల బ్రాంచీ లన్నింటిలో యీ యూనిట్లు లభించగలవు—

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్
స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూరు
స్టేట్ బ్యాంక్‌ఆఫ్ బికానీర్ అండ్ జైపూర్
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండోర్
స్టేట్ బ్యాంక్ ఆఫ్ తిరువాన్‌కూర్
స్టేట్ బ్యాంక్ ఆఫ్ సౌరాష్ట్ర
స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాటియాలా
బ్యాంక్ ఆఫ్ ఇండియా
సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
పంజాబ్ నేషనల్ బ్యాంక్
ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్
ఇండియన్ బ్యాంక్
యునైటెడ్ కమ్మర్షియల్ బ్యాంక్
కెనరా బ్యాంక్
బ్యాంక్ ఆఫ్ బరోడా
నేషనల్ అండ్ గ్రిండ్‌లేస్ బ్యాంక్
సిండికేట్ బ్యాంక్
దేనకరన్ నాన్‌జీ బ్యాంకింగ్ కం.
యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఆంధ్ర బ్యాంక్.
అలహాబాద్ బ్యాంక్
బ్యాంక్ ఆఫ్ ఇండియా
చార్టర్డ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
బ్యాంక్ ఆఫ్ బీహార్
న్యూ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఫస్ట్ నేషనల్ సిటీ బ్యాంక్
మెర్కెంటైల్ బ్యాంక్
హాంగ్‌కాంగ్ అండ్ షాంగ్‌హై బ్యాంక్
కృష్ణారావు జుబిలీ బ్యాంక్
తంజావూరు మర్చెంటైల్ బ్యాంక్
బ్యాంక్ ఆఫ్ రాజస్థాన్
లక్ష్మీ కమ్మర్షియల్ బ్యాంక్
హిందూస్థాన్ మెర్కెంటైల్ బ్యాంక్
బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
నెదర్లాండ్ ట్రేడింగ్ సొసైటీ
ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్
బ్రిటిష్ బ్యాంక్ ఆఫ్ మిడిల్ ఈస్ట్

మీరు కోరినట్లయితే అహమ్మదాబాద్, బెంగుళూరు, బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, హైదరాబాద్, ఇండోర్, మద్రాసులో గల స్టాక్ ఎక్స్‌ఛేంజీలలో కూడా యూనిట్‌లను కొనుక్కోవచ్చు.

మీకేదైనా చిక్కు ఎదురైతే యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియాకు సరాసరి వచ్చి గాని, లేదా జాబు వ్రాసిగాని తెలుసుకోవచ్చు

యూనిట్ స్కీము 1964 పుస్తకాలు ఇండియా బుక్‌హౌస్—బొంబాయి—1; కలకత్తా—16, న్యూఢిల్లీ—1, మద్రాసు—2, బెంగుళూరు—9, సికింద్రాబాద్—3 లలో, ఇతర ముఖ్యమైన గ్రంథ విక్రేతల వద్ద లభించ గలవు.

యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా

పోస్టు బాక్స్ 2000, బాంబే-1.

దీనివలన కలిగే ప్రయోజనా లేమిటి

ధీనివలన కలిగే ప్రయోజనా లేమిటీ ముఖ్యమైన మూడు ప్రయోజనాలు నమ్మేళమై ఉన్నందున మీకు పెట్టుబడి పెట్టడానికి యూనిట్ అమ్మాయ్యమైన సాధనం కాగలదు.

ప్రమాదం తక్కువ : యూనిట్ ట్రస్ట్ తన నిధులను పనుపాయిలో, పెట్టుబడి సమంగా విభజింప బడినట్టుగా వినియోగిస్తుంది. కాగా పది యూనిట్‌లను కలిగి ఉన్న యూనిట్ హోల్డర్‌కూడా గవర్నమెంట్ సెక్యూరిటీలు, ఇండస్ట్రియల్ డిబెంచరు, ప్రిఫరెన్స్ షేర్లు, ఈక్విటీలు కలిగి ఉండగల మొత్తం పెట్టుబడిలో భాగస్వామి కాగలడు. కాగా పెట్టుబడి పెట్టటంలో ఉండే ప్రమాదం అతి తక్కువగా ఉండగలదు.

క్రమబద్ధమైన వరుమానం : సమ పాయిలో గల పెట్టుబడిపై వచ్చే సగటు ఆదాయమే మీ పెట్టుబడికి ఆదాయం కాగలదు. ట్రస్ట్ సంపాదించే డివిడెంట్లు ఏజెంట్లపై పన్నులు ఉండవు. అంతేకాక, వ్యక్తిగత యూనిట్ హోల్డర్‌లకు ట్రస్ట్ పంపిణీ చేసే ఆదాయం రు. 1000 లకు లోగా ఉన్నంత [illegible] పన్ను విధించబడదు.

సగదుగామార్చుకోవచ్చు : మీరు పెట్టుబడి మదిపించి ఉండడం, కారణం మేమిటంటే, మీకు ఎప్పుడు డబ్బు అవసరమైతే అప్పుడే మీరు తీసుకున్న యూనిట్‌లను తిరిగి ట్రస్ట్‌కు అమ్మవచ్చు. పీటి మీద మీరు అప్పు తీసుకోవచ్చు కూడా.

పెట్టుబడి దృష్టితో చూస్తే, ఇవి ముఖ్యమైన అంశాలు. ప్రత్యేకించి చిన్న తరగతి, మధ్య తరగతి ఆదాయ వర్గాల వారికి ఇవి అతిముఖ్యమైన లాభకరమైన అంశాలు.

యూనిట్‌లను కొనే విధానము

ట్రస్ట్ అనుమతిపొందిన ఏజెంట్లు అయిన బ్యాంకుల (జాబితా దిగువన వివరించబడింది) బ్రాంచీలలో దేనిలోనైనా దరఖాస్తు ఫారాలు లభించగలవు. దరఖాస్తు ఫారాలను పూర్తిగా నింపి, మీరు చెల్లించవలసిన మొత్తం సొమ్ముతో సహా దరఖాస్తులను బ్యాంకుకు అందజేయాలి. (మీరు కనుక ఒక మైనర్ తరపున సంరక్షకులుగా దరఖాస్తు చేస్తు ఉన్నా లేదా ఒక కంపెనీ తరపున దరఖాస్తు చేస్తూ ఉన్నా లేదా ఇంకే సంస్థ తరపునన్నైనా దరఖాస్తు చేస్తు ఉన్నా చెల్లించ వలసిన సొమ్ముతో బాటు మీకు అలా దరఖాస్తు పెట్టడానికి గల అధికారాన్ని ధృవపరిచే పత్రంతో సహా దరఖాస్తును ట్రస్ట్ హెడ్ ఆఫీసుకు మాత్రమే పంపాలి.) దరఖాస్తును తీసుకున్న పిమ్మట బ్యాంకు మీకు అది అందినట్టుగా రసీదు ఇస్తుంది. ఆ తర్వాత హెడ్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా మీకు యూనిట్ సర్టిఫికేట్‌ను గాని లేదా యూనిట్ సర్టిఫికేట్‌లను గాని పంపుతుంది.

UNIT TRUST OF INDIA

యూనిట్స్ కొనండి - దేశాభ్యున్నతిలో పాలుపంచుకోండి

DA-64/141

కౌన్సిల్ ఎన్నికల్లో కాంగ్రెసువారి అక్రమప్రవర్తన

పార్టీసమావేశంలో బ్రహ్మానందరెడ్డి విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 3: ఇటీవల శాసనసభ నుంచి శాసనపరిషత్తుకు జరిగిన ఎన్నికలలో కొందరు కాంగ్రెస్ సభ్యులు ఇతర పక్షాలవారికి ఓటుచేయటం విచారకరమనీ, అటువంటి అనుచిత ప్రవర్తనను ఇకముందట సహించరాదనీ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న అన్నారు.

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో అత్యధిక స్థానాలు సంపాదించినందుకు రాజధాని కాంగ్రెస్ వ్యవస్థను ఆయన అభినందించారు. ముఖ్యంగా జనసంఘం, ఇత్తెహాదుల్ ముస్లిమీన్‌వంటి మత తత్వ సంస్థలు పూర్తిపరాజయం పొందటం సంతోషకరమన్నారు.

శాసనసభ కాంగ్రెసుపక్షం, శ్రీ బ్రహ్మానందరెడ్డి నాయకుడుగా ఎన్నికైన తర్వాత, తొలిసారి నిన్నసాయంత్రం సమావేశమైంది. మొట్టమొదట జవాహర్‌లాల్ నెహ్రూ నిర్యాణానికి సంతాపం వెల్లడిస్తూనూ, ఆయన జాతికిసేవ్రిశించిన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తామని ప్రతిన పూనుతూనూ పార్టీవారు ఒకతీర్మానం ఆమోదించారు.

పిమ్మట శ్రీ బ్రహ్మానందరెడ్డి ఉపన్యసిస్తూ రాష్ట్ర పరిస్థితులనూ, పార్టీ వ్యవహారాలనూ సింహావలోకనం చేశారు.

కాంగ్రెసువారు క్రమశిక్షణకు విరుద్ధంగా ప్రవర్తించటం పార్టీకి లజ్జావహమైన దనీ ఎంతమాత్రం సహించరాదనీ ఆయన అన్నారు. కాంగ్రెసుసభ్యులు శాసనసభ సమావేశాలకు సరిగా హాజరుకాక పోవటాన్నికూడా ఆయన గర్హించారు. ఎక్కువమంది సభకు హాజరై ఓటింగు సందర్భాలలో విక్రయ పరిస్థితులు కలగకుండా జాగ్రత్తవహించాలనీ అన్నారు. డబ్బుకూడు పెట్టేశాఖలకు సంబంధించి పుటపంపాలను నియమించి పరిశీలించనీ, అయా విషయాలలో ప్రత్యేక ఆసక్తి వున్నవారు ఆ పేర్లను తెలియజేస్తే అయా సంఘాలలో చేరటానికి వీలుంటుందనీ అన్నారు.

విద్యాప్రమాణాల పతనంపట్ల ముఖ్యమంత్రి ఆందోళన వెల్లడించారు. పరిస్థితిని చక్కబరిచేందుకు ఏయేచర్యలో ఆలోచించే నిమిత్తం మూడు విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులనూ, విద్యామంత్రులనూ త్వరలో సమావేశపరచబోతున్నామని తెలిపారు. మూడు విశ్వవిద్యాలయ చట్టాలలోనూ కొన్ని సవరణలు చేయ వలసివున్నదనీ అన్నారు.

నిత్యావసరవస్తువుల ధరలు వానాటికి పెరుగుతూండటం ఆందోళన కలిగిస్తున్న మాట నిజమనీ అయితే పేదలకు సహాయకారిగా వుండేవిధంగా అనేక చర్యలు తీసుకొంటున్నామనీ, కేంద్ర ఆహారమంత్రి సి. సుబ్రహ్మణ్యం 4 వ తేదీన ఇక్కడకు వచ్చినప్పుడు ఈ విషయం ఆయనతో కూలంకషంగా చర్చిస్తామనీ అన్నారు.

ముందుముందు తీసుకురానున్న బిల్లులను గురించికూడా ముఖ్యమంత్రి పార్టీకి వివరించారు,

అటుపైన పార్టీవారు మునిసిపల్ చట్టాల క్రోడీకరణబిల్లుపై చర్చ జరిపారు. శ్రీయుతులు టి. వి. ఎస్. చంపతిరావు, అప్పన్న దొర, ఆంధ్రేరెడ్డి మొదలైనవారు పలువురు చర్చలో పాల్గొన్నారు. మునిసిపాలిటీల అర్హత స్థితిని పెంపొందించాలనీ, సుంకాల తొలగింపుకు బదులుగా ఇచ్చే పరిహారాన్ని పెంచాలనీ, మునిసిపల్ కౌన్సిళ్ల 'రద్దు' కాలం 6 మాసాలకుమించి వుండరాదనీ సూచనలు వచ్చాయి.

విద్యామంత్రి శ్రీ బి. సత్యనారాయణ రెడ్డి సమాధానమిస్తూ, ఈ సమస్యను తమ పార్టీ పరిశీలిస్తుందనీ, పార్టీ వ్యవహారాలన్నీ సింహావలోకనం చేశారనీ అన్నారు.

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, జూలై 3: శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు.

11. తెల్ల జొన్నలు	63/64
12. చాస్తా జొన్నలు	53/55
13. పచ్చ జొన్నలు	50/52.50
14. పసుపు	140/153
15. కందులు	82/90
16. ఎర్రకందులు	80/85
17. పెసలు	76/85
18. మినుములు	62/66
19. లంకలు	
20. శనగలు	67/67.50
21. ఉలవలు	43/44
22. బీర్లము	75/82
23. మిర్చి	160/205
24. చింతపండు	80/95
25. ఉల్లిగడ్డ	16.50/23
26. గోధుమలు	90/95
27. ఎర్రగోధుమలు	
28. సుక్క గోధుమలు	
29. కుసుమలు	66/67
30. నువ్వులు	
31. ఇలాతి పలుకు చిన్నవి	103/108
32. ఇలాతి పప్పు పెద్దది	130/134
33. ఆముదాలు	73/74
34. పత్తి గింజలు	38/44
35. నూనె	25.00
36. పెద్ద కందిపప్పు	120/125
37. చిన్న కందిపప్పు	110/115
38. పెసరపప్పు	90.00
39. శనగపప్పు	115/120
40. సీన శనగపప్పు	78/84
41. మినపప్పు	97/98
42. లంక పప్పు	
43. ధనియాలు	200/205
44. ఇలాతికాయ.	

వెండి మార్కెట్

హైదరాబాద్, జూలై 3: సముద్రాల రామప్పలుగారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంబర్ బజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు 43080.

1. వెండి 1 కిలోగ్రాము రు. 244—00
2. వెండి 10 గ్రాములు రు. 2—50

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, జూలై 3:

వెండి కిలోగ్రాం	రు. 253.00
వెండి చిల్లరధర (10 గ్రాములు)	రు. 2.57

వేరుశనగ నూనె

మద్రాసు: గిడ్డంగివద్ద చిల్లరగా (100 కిలోగ్రాములు) రెడి

రు. 250.00

వేరుశనగ పిండి

(72 కిలోగ్రాముల బస్తా) రు. 36.00

ఆముదం

(100 కిలో గ్రాం)

తిరునల్వేలి రు. 155.00

వేరుశనగ కాయలు

80 కిలోగ్రాం

బోల్డు	
నుపీరియర్	
కోడై పట్టాణి	రు. 102.00

కొబ్బరినూనె

(16.5 కిలోగ్రాం)

క్వీలన్ యం. యస్.	రు. 49.50
ఆలెప్	రు. 48.25
రాజా	రు. 48.25

న్యూయార్క్ పత్తిమార్కెట్

న్యూయార్కు, జూలై 2: అక్టోబరు వాయిదా ధరలు నేడు ఇలా వున్నవి:

ప్రారంభం ధర	31 35
ముగింపు ధర	31 28

మద్రాస్ ఐ. ఐ. టి తొలిస్నాతకోత్సవం

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ జులై 11న డిగ్రీలు ప్రదానం

మద్రాసు, జూలై 3: మద్రాసు జర్మనీ సహాయసహకారాలతో నెలకొల్పబడిన మద్రాస్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ తొలి స్నాతకోత్సవం ఈ నెల 11వ తేదీ సాయంత్రం 4—30 నిముషాలకు ఇన్‌స్టిట్యూట్ ఆవరణలోని అరుబయలు రంగస్థలం వద్ద ఏర్పాటు చేయబడ్డట్లు మద్రాస్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ అవార్డు బి. సేథ్ గుప్తా నిన్న సాయంత్రం పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో తెలియజేశారు. రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ స్నాతకోత్సవానికి ఇవ్వవలసిన సందేశాన్ని కూడా ఆయన చెప్పారు. 92 నుండి మొదటి జట్టు బి. టెక్. పట్టభద్రులు, 15 మంది పోస్టు గ్రాడ్యుయేట్లు (ఎం.ఎస్.సి.) భౌతిక శాస్త్రము, గణితము, ఆ రోజున రాష్ట్రపతి నుంచి డిగ్రీలు స్వీకరిస్తారు. పోస్టు గ్రాడ్యుయేట్లలో ఇద్దరు యువతులు కూడా ఉన్నారు.

కొత్తగా ఎం. ఎస్‌సి. (రసాయనిక శాస్త్రం) ప్రవేశ పెట్టబడ్డట్లు ఆయన చెప్పారు.

గత సంవత్సరం విద్యార్థులలో అకడమిక్ అత్యధికమైన ప్రతిభ ప్రదర్శించిన ఎస్. ఆర్. తంగవేలు (మెకానికల్ ఇంజనీరింగ్) రాష్ట్రపతి కాంస్య పతకాన్ని, అల్బిరంగాల్లో పి ప్రతిభావంతుడుగా నెగ్గిన ఎస్. గోపాల కృష్ణ గవర్నర్ బహుమానాన్ని గెల్చుకున్నారని డైరెక్టర్ తెలిపారు.

బి. ఇ. టి. ప్రవేశ పరీక్షలలో దక్షిణాది విద్యార్థులు గత సంవత్సరం కంటె ఈ సంవత్సరం బాగా రాణించారని చెప్పి ఆయనకు గల తృప్తి శ్రీకటించారు.

ఆచరణ పూర్వకమైన శిక్షణకు ఎక్కువ ప్రాధాన్యాన్ని ఇచ్చే పద్ధతిని జర్మనీ విధానాన్ని ఇక్కడ అనుసరించవలసి వస్తున్నదనీ, ఈ పద్ధతి కింద విద్యార్థులు, మొత్తం మీద సగం కాలం అధ్యాపకుల ఉన్నతాధికారుల మిగతా సగం, కార్మికులు, ప్రయోగ శాలల్లోను పనిచేయవలసి వస్తుందని డైరెక్టర్ సేన్‌గుప్తా తెలియజేశారు.

ఈ సంవత్సరం సుమారు 210 మంది బి. యు. సి. హయ్యర్ సెకండరీ విద్యార్థులను అయిదు సంవత్సరాల కోర్సుకు, 100 మంది బి. ఎస్. సి విద్యార్థులను మూడేళ్ల కోర్సుకు మరో వందమందిని పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సుకు తీసుకోవటం జరిగిందన్నారు.

ఇన్‌స్టిట్యూట్ రిజిస్ట్రార్ శ్రీ ఆర్. వటరాజన్ కూడా ఈ గోష్ఠికి హాజరైనారు.

క్రీడారంగం

వింబుల్డన్ డబుల్స్ ఫైనలుకు కూడా ఆస్ట్రేలియనుల రాక

స్త్రీల సింగిల్స్ ఫైనలులో స్మిత్, బ్యూనోల పోటీ

లండన్, జులై 2: వింబుల్డన్ లాన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో పురుషుల జంట పోటీల ఫైనల్సుకు కూడా ఆస్ట్రేలియనులు మాత్రమే చేరుకొన్నారు. స్త్రీల సింగిల్స్ ఫైనలుకు మార్గరెట్ స్మిత్ (ఆస్ట్రేలియా), మేరియో బ్యూనో వచ్చారు.

ఫలితముల వివరమిది (మొదట పేర్కొన్న వారు గెలుపొందినట్లు),

పురుషుల డబుల్స్ సెమిఫైనల్సు—

సెటో, స్టోలే (ఆస్ట్రేలియా): పినాన్సా (ప్రాన్స్) (మెక్సికో) నిరుటి ఛాంపియనులు 6-2, 6-2, 6-3 మ్యాచీలు.

ఎమర్సన్, ఫ్లెచర్ (ఆస్ట్రేలియా): బ్రూకెండెన్, జెర్రార్డ్ (న్యూజిలాండ్) 14-12, 6-2, 6-1.

స్టోలే, ఎమర్సన్‌లో సింగిల్స్ ఫైనలులో పోటీచెయ్యవలసి వున్నవిషయం పాఠకులకు విదితమే.

స్త్రీల సింగిల్స్—సెమిఫైనల్సు మార్గరెట్ స్మిత్ (ఆస్ట్రేలియా): బిల్లీజీన్‌మాఫిట్ (అమెరికా) 6-3, 6-4.

మారియాబ్యూనో (బ్రాజిల్): తిన్‌టర్నర్ (ఆస్ట్రేలియా) 3-6, 6-4, 6-4.

ఇంగ్లండుచే 268 పరుగులు

మూడవ టెస్ట్‌లో పార్క్స్, డెక్స్‌టర్ ప్రజ్ఞ

లీడ్స్, జులై 2: నేడిక్కడ ఇంగ్లండు—ఆస్ట్రేలియాలకు మూడవ టెస్ట్ క్రికెట్ పోటీ ప్రారంభంకాగా వెనుక రెండు సార్వయాలవలె ఈసారి కూడా ఇంగ్లండు కెప్టెన్ డెక్స్‌టర్ 'టాస్' గెలుచుకొని తన జట్టును బ్యాటింగ్‌కు పంపారు.

పార్క్స్, డెక్స్‌టర్‌ల ప్రజ్ఞవల్ల ఇంగ్లండు మొదటి ఇన్నింగ్స్‌లో 268 పరుగులు చెయ్యగలిగింది.

బాయ్‌కాట్ 38, డెక్స్‌టర్ 66, పార్టిట్ 32, పార్క్స్ 68 పరుగులు గావించారు. మెకెంజా 74 పరుగులకు నాలుగు వికెట్లు, హాక్ 65 పరుగులకు ఐదు వికెట్లు నష్టపరిచారు.

ASGA

ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు: స్టీల్ స్ట్రీట్ హౌస్, 4 వ ఫ్లోర్, దిన్‌షావాచా రోడ్, బొంబాయి-1.

మద్రాసు-నాగపట్నం/ఫ్రెయిట్స్ t.s.s. 'స్టేట్ ఆఫ్ మద్రాస్'

తేదీ 24-7-64 ని మద్రాసు నుండియు, తేదీ 25-7-64 ని నాగపట్నం నుండియు షైనౌక బయలుదేరును.

ఇతర వివరములకు ఏజెంట్లతో సంప్రదించండి.

ఏజెంట్లు:

కే.పి.వి. షేక్ మహమ్మద్ కాదర్ & కో

41, లింగిచెట్టి వీధి, మద్రాసు-1.

ఫోన్: 22761 తంతి: "SHIPINDIA"

వండగశాల, నాగపట్నం.

ఫోన్‌నెం: 72. తంతి: "SHIPINDIA"

టెండరు నోటీసు

ద్వారపూడి పంచాయితీ, తూ॥గోదావరి జిల్లా లో దిగువ పనులకొరకు సీలుచేయబడిన టెండర్లు తి 10-7-64 సాయంత్రం 11 గంటలవరకు లో దిగువ సంతకము చేసిన వారిచేగాని వారిచే అధికారములిచ్చిన మరి యొకరిచేగాని చేసికొని, ఆరోజున 11-30 గంటలకు టెండరుదార్ల సమక్షము నందు తెరువబడును. టెండరు దాఖలు చేసే నిబంధనలు రు. 5/-లు ధరావతు తెల్పించవలెను. మిగత వివరములు ఆఫీసుపనిచేయుకాలములో తెలుసుకొనవచ్చును.

ద్వారపూడి 30-6-64 } యస్. ప్రభాకరరావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి

నోటీసు

హార్టికల్చర్ హిల్స్‌పక్కనయిన శ్రీ వెంకటేశ్వర కెమికల్స్ పబ్లిక్ పాఠశాల 1964 జూలైలో యింగ్లీషు మీడియం బోధనలో ప్రారంభమగును. మొట్టమొదట ప్రవేశములు మిడిల్‌స్కూల్ మొదటి రెండుతరగతులకు అనగా 6 మరియు 7-వ తరగతులకును, హైస్కూలు 9-వ తరగతికిని మాత్రమే పరిమితము. పాఠ్యక్రమమంతయు బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్ వారిచేయబడ్డ రుపబడిన విధానము ననుసరించి యుండును. ప్రతివిద్యార్థి వేతనముగా రు. 1200 లు చెల్లించవలెను. ఈ మొత్తము ప్రతిసంవత్సరము జూన్, అక్టోబరు, జనవరినెలలలో సమానమగు భాగములలో చెల్లించబడవలెను మరియు అదనముగా రు. 100 లు ప్రవేశమయమును "కాషన్ సొమ్ము"గా చెల్లించబడవలెను. బాలురకు మాత్రమే ప్రవేశము, ప్రాస్పెక్టస్ ఉత్తరోత్తరా అందజేయబడును.

బి. నరసింగరావు, కరస్పాండెంట్ & ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

టి. టి. డి. తిరుపతి.

కావలెను

జె. ఎమ్. జె. కాలేజి ఫర్ ఏమెన్, వెనాలి

ఎం. ఏ, లేదా బి. ఏ (ఆనర్సు) మొదటి లేక రెండవ తరగతిలో ప్యాసయిన ఇంగ్లీషు లెక్చరరు కావలెను కరస్పాండెంటు, జె. ఎం. జె. కాలేజి ఫర్ ఏమెన్, వెనాలివారికి దరఖాస్తు చేస్తూ రిజిస్ట్రారు, ఆంధ్రా యూనివర్సిటీ, వాల్తేరు వారికి ఒక కాపీని పంపవలెను.

కరస్పాండెంటు,

టెండరు నోటీసు

శ్రీశైలం దేవస్థానమునకు సంబంధించిన కిరి రకములైన క్వార్టర్సు రీప్లేడింగు మరియు రిపేరింగు ఒక సంవత్సరమునకు 1-7-64—30-6-65వరకు చేయుటకు సీలుచేయబడిన టెండర్లు కోరబడుచున్నవి సమ్మతించిన టెండరుదారు క్వార్టర్సు శ్రీశైలమురో తమకొరకు రీప్లేడింగుగాని రిపేరింగుగాని జరిపినతర్వాత మరల శ్రీశైలములో దెలియ యిచ్చగలయును. ధరావతు సొమ్ము కింద రు. 500-00 లకు కర్నూలుజిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులో చెల్లించబడు డ్రాఫ్టుగాని లేదా రూపాయముగాగాని టెండరు ఫారమునో పంపవలయును. టెండరు ఫారము పైన క్వార్టర్సు రీప్లేడింగు చేయుటకు టెండరు అని వ్రాయవలయును. టెండర్లు 11-7-64 పదుయంకాలము 5 గంటల వరకు శ్రీశైలదేవస్థానము ఆఫీసులో తీసుకొనబడును టెండర్లు శ్రీశైలములో 12-7-64: సాయంకాలము 5 గంటలకు కర్నూలుజిల్లా హిందూదేవాదాయ ధర్మాదాయశాఖ డిప్యూటీ కమీషనరుగారి మరియు టెండరుదార్ల సమక్షములో తెరువబడును. యితర వివరములు టెండరు షరతులు కావలసినవారు దేవస్థానము ఆఫీసుకు వచ్చిగాని లేక పిస్టు ద్వారాగాని తెలుసుకొనవచ్చును. (సం) పి. సీతారామయ్య

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వాములవారి దేవస్థానం, శ్రీశైలము.

ది సివిల్ ఇంజినీరింగ్ కాలేజి

స్థాపితం: 1955

మచిలీపట్టణము (రిజిస్టర్డు)

AMIE పరీక్షలకు దేశమున తంతయు

పేర్పడసిన శిక్షణా కేంద్రము

AMIE, స్టూడెంటుషిప్పు, సెక్షను ఎ, బి., సివిల్ మెకానికల్ కోర్సులకు వగటి కాలేజీ. గవర్నమెంటుచే ఇ.యి. డి.గ్రీకి సమంగా గుర్తింపబడినది.

H. S. C., లేక VIII Form ప్యాసయినవారికి, మరియు P. U. C., B. Sc., ప్యాసు అయినవారికి, చదివినవారికి ప్రత్యేక కోర్సులు గలవు. బహు ప్రాపీణ్యము గల అధ్యాపక బృందము — ప్యాసులు అత్యధిక శాతము; హాస్టలు వసతి గదులు తరగతులు ప్రారంభమగుచున్నవి. ప్రాస్పెక్టసు, దరఖాస్తు ఫారములకు ప్రిన్సిపాలుకు రు. 1-25 లు పంపవలెను.

N. T. జ్ఞానప్రకాశం, M.E., AMIE.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు (ప్రాజెక్టు విభాగము)

శ్రీశైలము ప్రాజెక్టు, శ్రీశైలము

టెండరు నోటీసు నెం. 5/64-65

ఈ దిగువ నుదహరించిన పనులకుగాను సీలు వేసిన టెండర్లు K2 ఫారములో శ్రీశైలము ప్రాజెక్టు సూపరింటెండింగ్ ఇంజనీరువారిచే శ్రీశైలములో వారి కార్యాలయమందు 12-8-1964 తేదీ సా॥ 4-0 గంటలవరకు పుచ్చుకొనబడును.

వరుస నెం.	పని పేరు	ధరావత్తు	టెండరు ఫారముల అరీదు	కంట్రాక్టు కాల పరిమితి
1.	శ్రీశైలము ప్రాజెక్టు కాలనీలో ఆసుపత్రి బిల్డింగు కట్టుటకు	రు. 6250/-	రు. 20-40	నెలలు 12
2.	శ్రీశైలము ప్రాజెక్టు కాలనీలో లేక్‌వ్యు ప్రాజెక్టు గృహము నిర్మించుటకు	3750/-	20-40	8 నెలలు

టెండరు ఫారములకు అప్లికేషనులు సూపరింటెండింగ్ యింజనీరువారి పర్సనల్ అసిస్టెంటుగారికి పంపుకొనవలయును.

టెండరు ఫారముల అరీదు మార్కాపురంలోని స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచిమీద డ్రాఫ్టుగాగాని (లేక) మార్కాపురంలో సబ్ ట్రెజరీలో "P.W. III Other Remittances" ఖాతాకు శ్రీశైలము రైటుబాంకుడం డివిజను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారిపేర చెల్లించి సదరు బ్యాంకు (డ్రాఫ్టు (లేక) చలాను దరఖాస్తుతో పంపవలయును.

టెండరు ఫారములకు అప్లికేషనులు 20-7-64 తేదీలోగా పంపుకొనవలయును.

టెండరు ఫారములు ఆఫీసు పనిచేయు కాలములో 26-7-64 తేదీ తర్వాత ఆఫీసునందు దొరకును.

శ్రీశైలం ప్రాజెక్టు సర్కిల్, శ్రీశైలం. } (సం) వి. సూర్యనారాయణ, సూపరింటెండింగ్ యింజనీరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

చిట్ టెండరు నోటీసు

దిగువ కట్టడపు పనులు చేయుటకై రిజిస్టరైన కంట్రాక్టర్లు, ప్రసిద్ధి పహించిన సంస్థలవద్దనుండి సీలు చేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు ప్రతి దానికి నియమితమైన తేదీలలో సాయంత్రము 3-00 గంటలవరకు హైదరాబాదు ప్రధాన కార్యస్థానంగా గల మెదకు సర్కిల్ పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ ఇంజనీరుగారిచే స్వీకరించబడును. అదే రోజు సాయంత్రం 3-30 గంటలకు టెండర్లు తెరువబడును. టెండరర్ల అధికార ప్రతినిధులు హాజరగుటకు అనుమతించబడును.

క్ర. నెం.	పనుల పేర్లు	కంట్రాక్టు పద్ధతి	బయానా ధనం మొత్తం	అగ్రిమెంట్ బాండు వ్రాయునమయమున చెల్లించ వలసిన సెక్యూరిటీ ధరావత్తు	పని పూర్తి చేయవలసిన కాలపరిమితి	టెండరుపత్రములు ధర అమ్మకపు పన్నుతో సహా	టెండర్లు స్వీకరించు తేదీ	టెండర్లు అమ్మకము తేదీ	టెండర్లు కొరకువ్రాతములు స్వీకరించు తేదీ
1.	అనకట్ట మరియు

దిగంటల పంచాంగం

శ్రీ క్రోధి సం॥ జ్యేష్ఠ బ॥ నవమి 1964 సం॥ జూలై 4 శనివారం

శ నవమి వ. 11-41; అశ్విని రా. 10-35; వర్జ్యం సా. 6-47 ల 8-18 కు.

బ॥ దశమి జూలై 5 ఆదివారం

దశమి వ 9-25; భరణి రా. 8-51; వర్జ్యం ఉ. 7-29 ల 8-58 కు.

ఆంధ్రపత్రిక

ప్రకటనలేయని మునగరించిన
పరవర ఆంధ్రీయము: తన మనంబునకగు: దా
నొకుంబుకు నని పేయుకునిటి
పేరాయణము పరమదిర్మవిభవముం జెలన్.
(మహాభారతము)

శ్రీ క్రోధి సం॥ జ్యేష్ఠ బ॥ నవమి శనివారం

కాంగో పరిస్థితి

కాంగోలో తిరిగి విచిత్రమైన పరిస్థితి ఏర్పడుతున్నది. అక్కడి శాంతి ఏర్పాటు చేయడానికి వచ్చిన సమితి సేనను పూర్తిగా ఉపసంహరించడం జరిగింది; కిందటకు ధనాభావం కారణం అయింది. రష్యా మొదలైన కొన్ని దేశాలు కాంగోలో సమితి సేనల ఖర్చును భరించడానికి తిరస్కరించాయి; ఆ కారణం చేత సమితికి ఈ సైన్యాన్ని నిర్వహించడం కష్టమైంది. కాని అక్కడ ఈ సైన్యం వున్నంతకాలం శాంతి సంరక్షణకు కృషి చేయడమేగాక ఆ దేశంలోని వారికి కొంత ఊపిరి పీల్చుకొని సంగతి సందర్భాలు సరిగా ఆలోచించుకోగల అవకాశం ఏర్పడింది.

ఇప్పుడు సమితి సేనలు తొలగిపోయిన తర్వాత ఏర్పడిన పరిస్థితిలో కాంగో నాయకులు తమ దేశం సమస్యలను సవ్యంగా పరిష్కరించుకోగల్గుతారా? లేక, అధికార హాంభావాలకు గురియై దేశాన్ని తిరిగి అశాంతపాలుచేస్తారా? ఈ విషయాన్నే వారు ఆలోచించుకోవలసివుంది.

స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి కాంగో చరిత్రమొత్తం అది కుట్రలతో, హత్యలతో, అరాచకంతో, అంతర్యుద్ధాలతో నిండివున్నట్లు తేలుతుంది. అయితే గతంలో నడిచిన ఈ చరిత్రవల్ల అక్కడి నాయకులు ఏదైనా గుణపాఠం నేర్చుకుని వుంటే, పూర్వ పద్ధతులను విసర్జించి సముచితమైన పద్ధతులలో సరిదిద్దుకోగల్గుతారు; లేకపోతే, తిరిగి దేశంలో అరాచకాన్ని తెచ్చిపెట్టినవారు అవుతారు.

కాంగోకున్న రాష్ట్రాలన్నీ ఒకతీరు రాష్ట్రాలు కావు. కొన్ని ఇటీవలివరకు 'స్వయం రాజా స్వయంప్రజా'గా వ్యవహరిస్తూ వచ్చాయి. ఈ రాష్ట్రాలు వేరువేరు తెగలకు జాతులకు ఆలవాలమైవున్నాయి; వారిలో ఒకరింటే ఒకరికి సరిపడదు. కొందరిని వైనా బలపరుస్తున్నది. ముఖ్యంగా బైజ్ పట్లిలో చైనా ప్రోద్బలంతో "పెముకి సంఘం" ఒకటి ప్రారంభమైంది. ఈ పరిస్థితులలో ఇన్ని జాతులను, ఇన్ని తెగలను ఒక్క త్రాటిపైకి తీసుకురాగల నాయకుడు కాంగోకు అవసరం. నిజంగా కీ॥ శే॥ లుమంబాను బ్రతికిని వ్రే కాంగో దేశం, జాతి ఈ నాటి పరిస్థితి వుండేదని లుంచుడ్ పైమ్స్ లాంటి పత్రికలు కూడా పేర్కొనివున్నది. ఇప్పుడు కాంగోకు శక్తి సామర్థ్యాలు గాని, నిలదొక్కుకోగల నాయకులు గాని సమకూడానికి వీలైనంత సేపు పట్టవచ్చు. ఈ పరిస్థితిలో దేశాన్ని దక్షతతో పాలించగల నాయకుడు, లేక నాయక బృందం కావాలి. ఇందుకోసం అధ్యక్షుడు కృషిచేయవలసివున్నది. పాతచరిత్రను గమనించి, కొత్త పరిస్థితులలో దేశానికి సమర్థమైన పరిపాలనను, స్థిరమైన శాంతికి ఉత్తమమైనభవిష్యత్తుకు దారితీసే అభివృద్ధిని చేకూర్చి పెట్టే సర్వాలు చెయ్యాలి. ఈ కార్యాన్ని శ్రీ జోంబే నెరవేర్చవచ్చు; లేదా, శ్రీ అజాలాయే నిర్వహించవచ్చు. ఏమైనా కాంగోలో ఎవరు అధికారం లోకివచ్చినా వారు పూర్వంవలెగాక, ఇప్పుడు దేశంలోని అన్ని వర్గాలను, శక్తులను, రాజకీయ సమూహాలను, జాతులను కట్టుకు రాగల సామర్థ్యంగలవారై వుండాలి; లేకపోతే తిరిగి గత చరిత్రే చర్విత చర్వణం అవుతుంది. నానా రాజ్యాల రాజకీయ తంత్రాలకు ఆలవాలమైపోతుంది.

జి కర్తాకు సహాయం

రష్యా హామీ

జకార్తా, జులై 3: సోవియట్ ఉపప్రధాని శ్రీ మికోయన్ ఇండోనేసియాలో 11 రోజులపాటు పర్యటించి ఆర్థిక, ఆయుధసహాయాలతో అభయమిచ్చి మైత్రి కొనసాగగలదని మాట ఇచ్చి వాటికి బదులుగా ఇండోనేసియాలోనుంచి ఎటువంటి హామీలు లేకుండానే - రిక్తహస్తాలతో - ఇవ్వటినుంచి నిన్న తిరిగి బయలుదేరారు.

ఇచ్చే సంవత్సరాలలో జరిగే రెండవ ఆసియా ఆఫ్రికా మహాసభలో పాల్గొనడానికి రష్యా చేస్తున్న యత్నాలను బలపరచడానికి ఇండోనేసియా హామీయిస్తుందని శ్రీ మికోయన్ ఆశించారు. అటువంటి హామీ స్పష్టంగా రాకపోతుకాని రష్యా ఆసియా, పసిఫిక్ రాజ్యమైనందున రష్యా అలియన్సుతానికి ఇండోనేసియా ఆభ్యంతరం వుండబోదనే నమ్మకమున్నట్లు మికోయన్‌కు కలిగినట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

రష్యా రాకను ప్రధానంగా వ్యతిరేకిస్తున్నది కమ్యూనిస్టులైనా

రంగూన్‌కు రాక

రంగూన్, జులై 3: సోవియట్ ప్రధాని ఉప ప్రధాని శ్రీ అనస్టాస్ మికోయాన్‌బర్మా ప్రభుత్వం ఆహ్వానంపై రెండురోజుల పర్యటనకు నేడిక్కడకు వచ్చారు.

విలేకరులతో శ్రీ మికోయన్ మాట్లాడుతూ తన ఇండోనేసియా సందర్శన విజయవంతమైనదని ప్రకటించారు.

బర్మా విదేశవ్యవహారాల మంత్రి ఆంగ్ జిలత్ జనరల్ నెవిన్‌ను శుక్రవారంనాడు కలుసుకుంటారు. ఆ దినమే ఉపరాష్ట్రపతి కబాల్‌కు ఒయిలేరి విడదారు.

జర్మన్ రిపబ్లిక్ అధ్యక్షుని ఎన్నిక

బాన్, జులై 1: జర్మన్ ఫెడరల్ రిపబ్లిక్ అధ్యక్షులుగా శ్రీ ఎ. హెచ్. లుబ్కే నేడు తిరిగి ఎన్నికైనారు. వచ్చేఅక్టోబరు 15 వరకు ఆయన పదవిలో ఉంటారు.

నేడు బెర్లిన్‌లో ఈ ఎన్నిక జరిపించడం పట్ల పశ్చిమ జర్మనీ, రష్యా, తీవ్ర నిరసన తెలియజేయటానికి ప్రశాంత వాతావరణంలో జరిగింది. 1044 మంది ప్రతినిధులు పోటీలో పాల్గొన్నారు

కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెసు విజయం

రాజధాని ఓటర్లకు ముఖ్యమంత్రి అభినందన

(ఆంధ్రపత్రిక విలేకరి)

హైదరాబాద్, జులై 1: రాజధాని నగరం హైదరాబాద్ కార్పొరేషన్ వ్యవహారాల నిర్వహణకు మరొకసారి కాంగ్రెసుపార్టికి సుస్థిరమైన మెజారిటీ లభించింది.

94 మంది సభ్యులుగల సభలో కాంగ్రెసుకు 56 స్థానాలు లభించాయి.

ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజేతలుగా దాదాపు 15 మంది కాంగ్రెసును ధిక్కరించిన కాంగ్రెసువాదులు ఎన్నిక అయ్యారు.

కార్పొరేషన్‌కు ఎన్నిక అయిన స్త్రీలలో శ్రీమతులు బి. సరోజినీదేవి, సుశీలాబర్మ, ఖదీజాభాను బుందూరీ, కున్వార్‌రాణి, ఆశాదేవి ఉన్నారు. నిరంతరం కాంగ్రెసు పార్టీవారే.

30 మంది అభ్యర్థులను నిలబెట్టిన పబ్లిక్‌కు 8 స్థానాలు మాత్రమే లభించాయి. కమ్యూనిస్టు ప్రేరిత యు. సి. సి. తరపున ఒకే ఒక సభ్యుడు శ్రీ నజిరుద్దీన్ ఎన్నికైనారు. సోషలిస్టు పార్టీ తరపున ఇద్దరు ఎన్నికైనారు. ఇండిపెండెంట్లు 24 గురు గెలిచారు. జన సంఘానికి ఒక్క స్థానము గూడా లభించలేదు.

కొత్త మేయరు ఎన్నిక ఈ నెలలోనే జరుగవచ్చును.

ఇటీవల జరిగిన మునిసిపాలు ఎన్నికలలో నూతనతనంగా వ్యవహరించినందుకుగాను ముఖ్య మంత్రి శ్రీకాసు బ్రహ్మానందరెడ్డి నేడు హైదరాబాద్ పౌరులను అభినందించారు.

"పేరు గాంధీ కాదు పేరు నెహ్రూ—ఏమైనా అనండి మజిస్ 8 స్థానాలను మాత్రమే సంపాదించగలిగింది. గత ఎన్నికల్లో మజిస్‌కు 19 స్థానాలు లభించాయి. జన సంఘానికి శూన్యము లభించింది." అని కౌన్సిల్ పరిషద్‌లో గవర్నరు ప్రసంగము పై చర్చకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి చెప్పారు.

పి.సి.సి.అధ్యక్షుని అభినందన

"ఇటీవల హైదరాబాద్ మునిసిపాలు కార్పొరేషన్‌కు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెసు యందు విశ్వాసము ఉంచి కాంగ్రెసు అభ్యర్థులను అధిక సంఖ్యతో గెలిపించినందుకు హైదరాబాద్ వోటర్లను అభినందిస్తూ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ఒక ప్రకటన చేశారు. సూత్రప్రాయమైన సమస్యల జోలికిపోకుండ అభ్యర్థులు వోటించినందుకు గాను వోటర్లకు వారు ప్రత్యేకముగా కృతజ్ఞత తెలియజేశారు. నిరంతరం కాంగ్రెసు అభ్యర్థుల వోటుమి కాంగ్రెసు వారికి ఒక గుణపాఠమనీ, భవిష్యత్తులో కాంగ్రెసు వారు ప్రజలతో సన్నిహిత సంబంధం పెట్టుకోగలరని ఆశిస్తున్నామని శ్రీ బ్రహ్మయ్య అన్నారు.

కార్పొరేషన్‌కు కాంగ్రెస్ వారిని అధిక సంఖ్యాకులుగా ఎన్నుకున్నందుకు నగర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ యు. లక్ష్మీ సత్యనారాయణ కూడా జంట నగరాల పౌరులకు కృతజ్ఞతలు తెలియజేశారు. సమస్యలను పరిష్కరించేసి, ఎన్నికల ప్రణాళికను అమలు జరుపుటకు కాంగ్రెసు పార్టీ కృషి చేస్తుందని ఆయన అన్నారు.

మునిసిపాలు ఎన్నికలలో కాంగ్రెసుపార్టీ విజయమునకు నేడు హైదరాబాదు ముఖ్యమంత్రి శ్రీ మీర్ అహమ్మదలీఖాన్ హర్షం ప్రకటించారు.

శాస్త్రి ఆరోగ్యం కోసం ప్రార్థనలు

టోక్యో, జులై 1

భారత ప్రధాని శ్రీ శాస్త్రి ఆరోగ్యాన్ని గురించి ఆదుర్దాతో కూడిన సందేశాలు అనేకం ఇచ్చటి భారతరాయబారికార్యాలయానికి చేరుతున్నాయి. శ్రీ శాస్త్రి ఆరోగ్యం కోసం నగోమ పట్టణంలో ప్రజలు ప్రార్థనలు జరిపినట్లు లక్కడినుంచి వచ్చిన ఒక సందేశంలో తెలుపబడింది.

రాబర్టు కెనెడీ సూచన

లండన్, జులై 1. జర్మనీ విభజన అనుపాలమైనదిగా తమకు గట్టి విశ్వాసం కలిగిందని అమెరికా అటార్నీ జనరల్ శ్రీ రాబర్టు కెనెడీ నేడు లిబెరులలో అన్నారు. ఈ విభజన కొనసాగితే ఎలాంటి పరిస్థితులను అదుపులో పెట్టడం ముక్కుందు కష్టం కావచ్చని చెప్పారు.

శ్రీ రాబర్టు కెనెడీ జర్మనీ, పోలెండ్‌లను సందర్శించి తిరిగి వచ్చారు. జర్మనీ విభజన అంతమొందించే పర్యాటక గానంచడానికి తగు పథకం చేయడం అవుడు సాధ్యమేనని ఆయన అభిప్రాయపడ్డారు.

శ్రీలంక భారతీయ సంతతి సమస్య

భారత ప్రభుత్వంతో చర్చలకు చర్యలు

కొలంబో, జులై 2: శ్రీలంక పౌరులుగా పరిగణించబడని భారతీయ సంతతి సమస్యను పరిష్కరించే విషయంలో భారత ప్రభుత్వంతో సంప్రతించటానికి తమ ప్రభుత్వం సర్వసన్నద్ధమైనదనీ, ఆ సమస్యకు రాయితీగల పరిష్కారం కనుక్కొనటానికి తొలగించటానికి ప్రయత్నించనుందనీ శ్రీలంక గవర్నర్ శరలీ పరియంగో పార్లమెంటులో ప్రకటించారు.

శ్రీలంక పార్లమెంటు కొత్త సమావేశాన్ని ప్రారంభిస్తూ, ఈ దేశంలోని అక్రమంగా వచ్చేవారికి ఉద్యోగాలు ఇస్తూ, వారి రాకను ప్రోత్సహించేవారికి శిక్షలు విధించబోవనీ పేర్కొన్నారు. వారిని పట్టుకోవడానికి వలస నిరోధక బలగాలు కూడా ఆయన తెలిపారు.

అంతర్జాతీయ అణుశక్తి సంస్థ

ఉపేంద్రలాల్ గోస్వామికి ఉన్నత పదవి

వియన్నా, జులై 1: అంతర్జాతీయ అణుశక్తిసంస్థ సాంకేతిక సలహాదారు విభాగం అసిస్టెంటు డైరెక్టర్ జనరల్‌గా శ్రీ ఉపేంద్రలాల్ గోస్వామి నియమితులైనారు.

ఇంతకుముందు ఈ పదవిలో శ్రీ విలియమ్ బెల్లిగ్నాన్ వుండేవారు. ఆయనకు గ్రేడ్ వోల్ అణుశక్తి కేంద్రం అసిస్టెంటు డైరెక్టర్ ఉద్యోగం ఇచ్చారు.

నేటినుంచి ఈ ఇద్దరు ఈ పదవులలో వుంటారు.

అయూబ్ రాదలచినందుకు భారత ప్రభుత్వం హర్షం

ఆగస్టులో ఢిల్లీలో శాస్త్రితో చర్చలకు అవకాశం

న్యూఢిల్లీ, జులై 2: భారత ప్రధాని శ్రీ లాల్ బహాదూర్ శాస్త్రితో సంభాషణలు జరిపే నిమిత్తం పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ అయూబ్ ఖాన్ ఢిల్లీకి రాదలచదంపట్ల రాజధాని వర్గాలు హర్షం వెలిబుచ్చినవి.

శ్రీ అయూబ్ తన ప్రకటనలో మైత్రీపూర్వకధోరణిని, సహకారతను ప్రదర్శించడం కూడా ప్రశంసింపదగినదని శ్రీ శాస్త్రి అభిప్రాయపడ్డారు.

శ్రీ శాస్త్రి ఆరోగ్యాన్ని సంపూర్ణంగా కోలుకొన్నప్పటికి, చర్చలు జరిపేటంతటి ఆరోగ్యం సంపాదించాక శ్రీ అయూబ్ రాదల్సిన భారత ప్రభుత్వం హర్షించగల దనటన్నారు.

ఒక సెంటు విశ్రాంతి తీసుకొనవలసిందని వైద్యులు సలహా ఇచ్చినందువల్ల అగస్టులో శాస్త్రి—అయూబ్ సమావేశం సంభవించకపోవచ్చునని కొంటున్నారు. ఈలోగా వీలు పడదు.

ప్రధాని ఆరోగ్యం

శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రికి తిరిగి బలం పట్టుతున్నదని, కొందిరోజులలో సంపూర్ణంగా ఆరోగ్యవంతులౌతారని ప్రభుత్వ ప్రతినిధి వెడిక్కడ తెలియజేశారు.

ప్రధాని ఆరోగ్యం 'నార్మల్'లోని వుంటున్నది. అయినా కొందరోజుల విశ్రాంతి అవసరమని వైద్యులు సలహా ఇచ్చారు.

"గత బుధవారంజులుగా శ్రీ శాస్త్రిరోజుకు ఎనిమిదిగంటలు నిద్రపోతున్నారు. విశ్రాంతి, నిద్ర వారికి చాలా సంతోషం కలిగించింది. మామూలుగానే ఆహారం తీసుకొంటున్నారు. చాలా ఉల్లాసంగా వుంటున్నారు. గత రెండు రోజులలో ఎలా వేధకూడా ఆహారం పథ్యాహారం తీసుకొన్నారు." అని ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి, వ్యవసాయమంత్రి శ్రీ జి. ఎస్. సంజీవరెడ్డి శాస్త్రితో నేడు సంభాషించారు.

రాష్ట్రపతి భవనంలో మంత్రిగా అధికారప్రమాణ స్వీకారంచేసిన వెంటనే శ్రీమతి ఇందిరాగాంధి సహచరి ప్రధాని నివాసానికి వెళ్లారు.

ఉత్తరప్రదేశ్ ఆర్థికమంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠి శాస్త్రితో దాదాపు అంగంటసేపు మాట్లాడారు.

శ్రీమతి ఇందిరాగాంధి జులై 2 నిమిషం నుంచి లండన్‌లో ప్రారంభమయ్యే కామన్‌వెల్త్ ప్రధానమంత్రుల మహాసభలో పాల్గొన్న మీదట ఏ విదేశాన్ని సందర్శించదలచలేదు.

పి. వి. జి. రాజు ఆరోగ్యం

చండీగఢ్, జులై 20: ఆంధ్రప్రదేశ్ విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజుకు గత 2, 3రోజులుగా కాస్త జ్వరం రావడం మాట కొంచెం దెబ్బతింది. కాని ఇప్పుడు అంతా సరిగ్గానే వుంది.

ఇన్వాళ్ల శ్రీ రాజు, డా॥ సి. ఎస్. ఆనంద్‌తో హాస్పిటల్ కలవాలనం చేశారు.

శ్రీ రాజు ఆరోగ్యం బాగున్నదని, ఆందోళనకు కారణంలేదని డా॥ ఆనంద్ అన్నారు.

శ్రీ గోపీవల్లభ అయ్యంగార్

న్యూఢిల్లీ, జులై 2: ప్రస్తుతం న్యూయార్కులో హైకోర్టులో అడిషనల్ న్యాయమూర్తిగా వుంటున్న శ్రీ కే. రామనాథన్ గోపీవల్లభ అయ్యంగారిని అదే హైకోర్టులో శాశ్వత న్యాయమూర్తిగా నియమించారు.

గుల్మార్గ్‌పై గుర్తు తెలియని విమానాలు

పాక్ ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతంనుంచి వచ్చినట్లు అనుమానం

శ్రీనగర్, జులై 3: ఇప్పటికు 29 మైళ్ళ దూరంలోకల గుల్మార్గ్‌పై జూలై 29 వ తేదీన గుర్తు తెలియని జెట్ విమానాలు రెండు కొందరి కంటపడినట్లు అత్యవిశ్వసనీయంగా తెలియవచ్చింది.

పాక్ ఆక్రమిత కాశ్మీర్‌నుంచి, సంగర్పలో ఎడమదిశనుంచి జెట్ విమానాలు వచ్చినట్లు స్థానికులు చూచినవారు చెబుతున్నారు.

దురాక్రమణపరులపై సైనికుల చర్య

న్యూఢిల్లీ, జులై 2: జూన్ 24 వ తేదీ రాత్రి మధ్యరాత్రిలో పాకిస్తానీ దురాక్రమణదారులు దాడిచేయ్యయత్నించారని మన సైనికుల జాగరూకతవల్ల తీవ్రతరమయి పోలేదు. ఉభయపక్షాల మధ్య కాల్పులు జరిగినమీదట పాకిస్తానీలు పిక్కబలం చూపారు.

మధ్యగ్రామం ఝూంగర్‌కు దక్షిణంగా రెండుమైళ్ళలో, కాశ్మీర్ యుద్ధవిరమణ శ్రేణికి ఒక మైలుదూరంలో భారత భూభాగంలో వున్నది.

29 రాత్రే పని భాగంలో కొందరు పాకిస్తానీలు మన ప్రాంతంలో దురాక్రమణ జరిపారు. మన సైనికులు కాల్పులు సాగించారు. ఒక పాకిస్తానీ మరణించగా ఇతరులు అదే దరువుగ తీశారు.

29, 30 తేదీలలో ముషీరాభాగంలోను, మెంధార్ భాగంలోను, పూంచ్, మెంధార్ విభాగాలలోను పాకిస్తానీ ఆర్టిలరీలే పోరాడారు. మొదట రెండు విభాగాలలో భారత సైనికులు ఎదురుకాల్పులు జరిపారు.

పాకిస్తానీలు పోరు విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించినట్లు భారత్, ఐక్యరాజ్యసమితి పరిశీలకులకు ఫిర్యాదు చేసింది.

బండరులో చౌకదర దుకాణాలమూసివేత

బండరు, జులై 2: చాలా రోజులుగా మిల్లులనుండి మండిపరుకు (బియ్యం) కానీ, అసలు ఏ సరుకూ రానందున ఇక్కడి చౌకడిపోలు మూసివేయబడినట్లు తెలిసింది.

దీని లాలాకాలోని ఒకమిల్లు రాష్ట్ర ప్రభుత్వానికి 2 వేల క్వింటాళ్ల బియ్యం బాకీవున్నట్లు, జనరళ్లకు 6 చౌక డిపోలకు 300 నుండి 600 క్వింటాళ్ల వరకు ఒక్కొక్క డిపోకు కేటాయించినట్లు తెలుస్తున్నది. చౌక డిపోలు మూసివేయబడినాయని యిచ్చిన వివరణ తంపై తగుచర్య తీసుకోవలసిందిగా తహసీల్దారు ఆదేశించబడినట్లు తెలుస్తున్నది.

పట్టణములోని సరుకులు మొన్న నమాసేమైనై, పై విషయాలను కలెక్టరు దృష్టికి తెచ్చేదుకు నిర్ణయించుకున్నారు. జూన్ నెలరంభంనుండి మిల్లులవారు తమ కోర్కెలను రిడుదల చేయకపోవటం, మంచి బియ్యం యివ్వకపోవటం విషయంలో జోక్యం కల్గించుకోవలసినదిగా కలెక్టరును వర్తకులుకోరారు.

మొరాకో రాజధానిలో ఉపరాష్ట్రపతి

రాబాత్, జులై 2: భారత ఉపరాష్ట్రపతి డా॥ జాకీర్ హుస్సేన్ అల్జీరియాలో పర్యటనను ముగిలముకొని నిన్న ఇచ్చటికి వచ్చారు. మొరాకోలో ఆయన ఆరు రోజుల పాటు గడుపుతారు.

రాబాత్ విమానాశ్రయంలో డా॥ హుస్సేన్‌కు మొరాకో ప్రభుత్వ నాయకులు, ఉద్యోగులు ఘనస్వాగతం ఇచ్చారు. విమానాశ్రయంలో డా॥ హుస్సేన్ ప్రసంగిస్తే లేత అమ్మాయిలతోను, ఇతర ఉద్యోగులతోను మంతనాలు జరిపారు.

ఉపరాష్ట్రపతికి స్వాగతం ఇవ్వడానికి వచ్చినదేశీరాయబారులలో చైనారాయబారిలేరు.

దర్శితాలూకాలో 19 గ్రామాలకు శిస్తురద్దు

ప్రభుత్వపరిశీలన: శాసనసభలో మంత్రి రామచంద్రారెడ్డి వెల్లడి

("ఆంధ్రపత్రిక" విలేకరి)

హైదరాబాదు, జులై 1: నెల్లూరు జిల్లా, దర్శి తాలూకాలోని కురిచేడు, దొనకొండ ప్రాంతాలలో అనావృష్టివల్ల గురయ్యిన 19 గ్రామాలను ఉదారంగా దృష్టి తెచ్చుకొని భూములకు ఆ సంవత్సరపు సంవత్సరపు శిస్తు రద్దు అందాయని, ప్రభుత్వం వాటిని శీఘ్రగా పరిశీలిస్తున్నదని రెవిన్యూ మంత్రి శ్రీ పి. రామచంద్రారెడ్డి ఈ వేళ శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీయుతులు కొండయ్య, వేమయ్య గారలకు తెలియజేశారు.

శ్రీ వి. వెంకటరెడ్డి అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ, దెల్లం మీద అమ్మకం దారుల వద్ద నుంచి మూలు పేస్తున్న అమ్మకం పన్నును రద్దు చేసే విషయం ప్రభుత్వపరిశీలించటం లేదని మంత్రి తెల్పారు.

పాలుసరి రు 10వేలరోపు వియన గల భూమి ఎకరం కంటే ఉత్తర్ణ దారులకు అమ్మకం పన్ను వర్తించదనీ, భూమి మీద ప్రభుత్వం విధిస్తున్న పన్నుల విషయంలో ప్రభుత్వానికి ఎలాంటి విజ్ఞప్తులు అందలేదని కూడా ఆయన వివరించారు.

పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, శ్రీ ఎ. రామచంద్రారెడ్డి అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ, 1963 మార్చి మాసం వరకూ అయితే ఉన్నా విద్యుచ్ఛక్తి బోర్డుకు సాలుసరి రు 8,33,40,000 అదాయం వస్తుండగా అంతకాలు అంతకాలు తెల్పుతున్నాయన్నారు. 1963 — 64లో విద్యుచ్ఛక్తి రేటు పెంచినందువల్ల విద్యుచ్ఛక్తి బోర్డుకు అదనం గాలు 1, 59, 22,000 అదాయం వస్తుందన్నారు.

విజయవాడ పురపాలకసంఘం సరిహద్దులలో నిర్మిస్తున్న అండర్ బ్రిడ్జికి సంబంధించి రైల్వేశాఖ పని పూర్తి అయింతనీ, ధనాభావంవల్ల రహదారులశాఖ అధికారులు ఇంత వరకూ పక్కరోడ నిర్మాణానికి పూనుకొనలేకపోయారనీ శ్రీ సుబ్బారెడ్డి, శ్రీ వి. విశ్వేశ్వరరావుకు తెలియజేశారు. రోడ నిర్మాణం 1964—65 లో ప్రారంభం కానుందని కూడా చెప్పారు.

శ్రీ వి. బసవలింగప్ప అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ, చిత్తూరుజిల్లా వెంకటగిరి కోట, కుప్పం మధ్య గల రోడ్డు నిడివి 22 మైళ్లు అనీ, అందులో 2 మైళ్ల, 3 ఫర్లాంగుల 301 అడుగుల రోడ్డు మైసూరు రాష్ట్రం భూభాగంలోనిదనీ మంత్రి తెలిపారు.

పురపాలక సంఘం మంత్రి శ్రీ ఆలపాటి వెంకటరామయ్య, శ్రీ మర్రి శాస్త్రి రావు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, రోల్డ్ గోల్డ్ పట్టణంలో రు. 3 లక్షల 40 వేల అర్థవ్యయంతో మంచినీటి సరఫరా పథకం అమలు చెయ్యాలని ప్రభుత్వం సంకల్పించిందనీ, అయితే ఆ పథకం ఎప్పటికి పూర్తి అవుతుందో ఇప్పుడే చెప్పటం సాధ్యంకాదనీ అన్నారు.

అర్హులైన పేదవారికి న్యాయవాదులను అభివృద్ధిపరచేందుకు తలపెట్టిన కార్యక్రమం క్రింద వచ్చే దరఖాస్తులు పరిశీలనకు వచ్చిన జిల్లాలోనూ సంఘాలను నిదుపుమించాలని రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించినట్లు న్యాయశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, శ్రీ వి. శ్రీకృష్ణకు చెప్పారు.

రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్ష, కార్యదర్శుల సమావేశం

భోపాల్, జులై 2: అఖిలభారత రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్ష, కార్యదర్శుల సమావేశం ఆగస్టు 1 నుంచి 2 రోజులపాటు ఇక్కడ జరగనుంటుంది కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ అధ్యక్షతను ఈ సభలు జరుగుతాయి. ప్రధాన మంత్రి శ్రీ శాస్త్రిగారూ ఆ సమావేశాలకు హాజరవుతారు.

గుజరాత్ సానె శుద్ధి కర్మాగారం

బరోడా, జులై 2: గుజరాత్ సూరెకర్మాగారం ఉత్పత్తి శక్తిని 2 మిలియన్ టన్నులనుంచి 3 మిలియన్ టన్నులకు పెంచడానికి నిలాగా రష్యాతో భారతదేశం ఒక ఒప్పందాన్ని కుదుర్చుకున్నది.

టారిఫ్ కమిషన్ అధ్యక్షుడు

బొంబాయి, జులై 2: టారిఫ్ కమిషన్ అధ్యక్షుడుగా శ్రీ ఎం. పి. పాయ్ నియమితులైనారు, శ్రీ పాయ్ పూర్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ వచ్చారు.

రాజస్థాన్ ఎడారి భూములకు నీరు

బియాస్ పైప్‌లైన్ నదుల నుంచి సప్లయి

జోధపూర్, జులై 1. రాజస్థాన్‌లోని విశాల ఎడారి ప్రదేశం పొలాలు సాగ చేయడానికి వీలుగా బియాస్, సట్లెజ్ నదుల నీరు నేడు పరుచబడింది. పాకిస్తాన్‌తో వర్తమాన పరిస్థితులు తలెత్తినా తరుణంలో రాజస్థాన్ కాలువ పోర్టు, చెయిర్మన్ శ్రీ యూనస్ కాలాన్ ఈ ప్రారంభోత్సవం జరిపారు.

రాజస్థాన్‌కు ఈ నీరు ఒక చిన్న కాలువద్వారా నీరు లోలోతో చేరుతుంటుంది. సుమారు 4 లక్షల ఎకరాలు సాగవుతుంది. ఇదివ్ రీజియన్ నీరు వచ్చే అరు సంవత్సరాలకు సప్లయి అవుతుంది. దీనిపై ఓయాస్ నడిపెన్ "డాం" నిర్మాణం పూర్తవుతుంది. దానితో నిరంతరం సప్లయి జరుగుతుంది.

ముఖ్యమంత్రుల నిర్ణయం

ఆమలుకాని పరిస్థితి

బొంబాయి, జులై 1: పరుగు ధాన్యాలకు రవాణా పరుగులేదా యథేచ్ఛగా జరుగవచ్చునని ముఖ్యమంత్రులు ఇటీవల తీర్మిలో చేసిన నిర్ణయం అంతకంటే అదనపు ధరలకు అమ్మకాలకు దారితీసి ఎవరికీ ఎలాంటి ప్రయోజనం కలిగించకుండా ఆ నిర్ణయం ఇంకా కాగితాలకే పరిమితమై పోయిన పరిస్థితి నేడు నెలకొనివుంది.

రష్యా బర్మా వాణిజ్య ఒప్పందం పొడిగింపు

రంగూన్, జులై 1: రష్యా, బర్మాల మధ్య వాణిజ్య ఒప్పందాన్ని 1964 డిశంబరు 31 దాకా పొడిగించడానికి వీలుగా ఆ ఉభయ దేశాలు నేడు ఒక ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఆనలు ఒప్పందం 1959 జూలై 1 నాటిది.

అస్వాన్ డాం

నైలునది మళ్ళింపును సూచించే ఉత్సవాలు, లాంఛనాలు, కార్మికుల నుద్దేశించి కైరో సినిమా తారలు యిచ్చిన ప్రదర్శనలు పూర్తికావటంతో నిర్మాణం పూర్తికాగానే ఎటువంటి ఆలస్యం చెయ్యకుండా నుల్లా పనిని ప్రారంభించారు. 1968 నాటికి డాం నిర్మాణాన్ని పూర్తి చెయ్యాలి.

ఈ ఉప్పర డాం బ్రహ్మాండమైనది, క్లిష్టమైనది. నిర్మాణస్థలంలోనివారికి కైరో ఇది తేలికగా అర్థం కాదు.

మొట్టమొదటగా ఈ డాం నిర్మాణానికి వేయబడిన బర్మమ్ పదమూడు—ఇదే ఇప్పటికీ ఈ నిర్మాణానికి ఆధారమై ఉన్నది—పరిశీలించిన అంతర్జాతీయ సంప్రదాయాన్ని మొదటి దశను ఎప్పుడు పూర్తి చేస్తారో దానిపై మొత్తం డాం నిర్మాణాన్ని పూర్తి చేసే తేదీ ఆధారపడి ఉంటుందనిచెప్పారు. ఇప్పుడు ముందున్న కార్యభారం పెద్దదే కాని అయోమయం వలసినది కాదు. దీనిలో పోర్టుమార్గాన్ని ఇప్పటికి పూర్తి చేసిన పనిలో అడుగడుగునా అనేక అవాంతరాలు ఎదుర్కొన్నాయి. ఇప్పుడు, ఈజిప్షియన్ నిపుణులు సమస్యలను విజయవంతంగా పరిష్కరించారు.

మొదట నిర్మాణానికి 6000 మంది కార్మికులు అవసరమని అంచనా వేశారు. ఈ సంఖ్య ఈ పనిలో నియోగించిన కార్మికులలో అయిదవ వంతుకన్నా తక్కువ. ఇప్పుడు పరికరాలను వేసిన అంచనా ఇప్పుడు ఉపయోగిస్తున్న మొత్తం లో సగం మాత్రమే ఉన్నది.

మొదటి దశ నిర్మాణం ఈ నెలలో పూర్తి కాకపోయి ఉంటే మొత్తం డాం నిర్మాణం మరో ఏడాది వెనక బడేది. ఇంజనీర్లు పని నిలిపివేస్తే తక్కువగా ఉంటే సమయం వరకు కాచుకోవలసి ఉండటంతో ఈ ఆలస్యం తప్పనిసరి అయ్యింది. ఆ విధంగా పశ్చిమమధ్యే పనిపూర్తి రంగ, పూర్తి కావింపబ

అధినాయక సభకు పాథెట్ లావో సమ్మతి

పోలిష్ ప్రతినిధి వెల్లడి

వియెంటియేన్, జూలై 1: మితవాద, తటస్థ వర్గాల నాయకులతో లావోస్ వెలుపల ఏర్పాటుకానున్న, అధినాయక సమావేశంలో పాల్గొనటానికి కమ్యూనిస్టు అనుకూలవర్గమైన పాథెట్ లావో అంగీకరించిందని లావోస్‌లోని అంతర్జాతీయ అజమాయిషీ సంఘం తాలూకు పోలిష్ ప్రతినిధి శ్రీ జె. డుడ్ జిన్ స్కీ యిక్కడ ప్రకటించారు.

ఈ ఒడంబడిక వియెంటియెన్ (లిటన్, రష్యా, భారతదేశము, కెనడా, పోలెండ్ దేశాల ప్రతినిధులు ఈ అధినాయక సభకు పర్యవేక్షకులుగా పాల్గొనుతారని ఈ పోలిష్ ఉద్యోగి చెప్పారు.

త్రైపక్ష అధినాయక సమావేశానికి తటస్థ కమ్యూనిస్టు అనుకూల వర్గాలు కొంతకాలం క్రిందటనే అంగీకరించినప్పటికి ఆ సమావేశాన్ని ఎక్కడ జరుపవలసింది వారు ఒక నిర్ణయానికి వచ్చియుండలేదు.

రాజధాని నగరమైన లువాంగ్ ప్రభాంగ్‌లో జరపాలని, తటస్థ వర్గానికి చెందిన ప్రధాని సౌవన్నపౌమా సూచించగా జార్స్ పై దాంతో జరపాలని పాథెట్‌రావో పేర్కొనియుండెను.

అధినాయకసభ ఎక్కడ జరిగేది యింకా నిర్ణయింపబడవలసి ఉన్నదనీ అయితే యీ సభ త్వరలోనే జరుగగలదని తాను ఎత్తనిస్తున్నానని శ్రీ డుడ్‌జిన్‌స్కీ చెప్పారు.

ఈ సభను సాంకేన్‌లోగాని లేదా జార్జాతోగాని జరపాలని మాట్లాడుతూ సౌవన్నాంగ్ రాకుమారుడు ప్రధానమంత్రి శ్రీ సౌమాలు ఒక లేఖ వ్రాశారని గూడా పోలిష్ ప్రతినిధి చెప్పారు.

లావోస్ పరిస్థితిపై ఢిల్లీపర్గాల ఆందోళన

న్యూఢిల్లీ, జూన్ 30: లావోస్ పరిస్థితి యిక్కడి వారందరికి ఆందోళన కలిగిస్తున్నది. ఈ పరిస్థితిని యిదేవిధంగా సాగనిచ్చే పక్షంలో అక్కడ శాంతికి భంగం వాటిల్లటమే కాకుండా అంతర్యుద్ధానికి దారితీసి, కొన్ని అగ్ర రాజ్యాలను గూడా చుట్టబెట్టవచ్చునని అభిజ్ఞ వర్గాలవారు భావిస్తున్నారు.

లావోస్ ప్రతిష్ఠంభనను పరిష్కరించటానికి 1961—62 నాటి జెనీవా మహాసభలో పాల్గొన్న 14 రాజ్యాలను తిరిగి సమావేశ పరచటమే అత్యుత్తమమైన మార్గమని భారతదేశం అభిప్రాయపడుతున్నది.

ఆస్ట్రేలియా అధ్యక్షుడు పెన్ బెల్లాతో గోష్ఠి జరుపుతున్న భారత ఉపాధ్యక్షుడు శ్రీ జకీర్ హుస్సేన్.
—యు. పి. ఐ.]

భద్రాద్రి పరిస్థితి

గర్భాలయంలో దేవునిచుట్టూ గోతులే!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

భద్రాచలం, జూన్ 30: పరమపవిత్రమైన భద్రాద్రి రామాలయం నేడు చెత్తతో నిండి ఉంది. ఈ పరిస్థితి మొన్న స్వయంగా చూసిన దేవాదాయశాఖ కమీషనరు శ్రీ నారాయణచెట్టి ఉద్యోగులను తీవ్రంగా మందలించినట్లు తెలిసింది. ఆలయాన్ని పడగొట్టడం అన్న పేరుతో ఆ ప్రదేశాన్ని ఖరాబు చేయడం పౌరుల కోపానికి కూడ గురిఅయింది.

గర్భాలయంలో దేవుని చుట్టూ గోతులే! ఆరుబ ఇప్పుడు ఒక 'దిమ్మపై, ద్వీ లో ఉన్న మాదిరిగా ఉన్నాడు. భగవత్ప్రసాదం చుట్టూ రేకులతోను, కర్ర బల్లంతోను ఏర్పాటు చేసిన రక్షణ చాలా గజిబిజిగాఉంది. విగ్రహాల చుట్టూను, ఎదురుగా ధ్వజస్తంభంవరకు సుమారు 15 అడుగుల లోతు గోతులు త్రవ్వారు. విగ్రహమంటి ధ్వజస్తంభంవరకూ గోయిత్వ ఏమీలేదు. ముఖమంటప, ఉపమంటపం, మృగ్యమైపోయాయి.

ఈ ఆలయాన్ని పడగొట్టడంలో అనేక మంది భక్తులు ఎరలో ఆందోళన చెందారు. ఇప్పుడు ఇక్కడికి వస్తున్న యాత్రికుల సంఖ్య బాగా తగ్గింది. అయితే వస్తున్న వారిలో చాలామంది "ఇక దేవుడు కనిపించడేమో" అన్న భావంతో సీతా రాములను దర్శించాలని వస్తున్నవారే. యాత్రికులను విచారించగా ఈ విషయం తేలింది. "నేటి ఆలయాన్ని చూస్తే గుండె తరుక్కుపోతున్నది. ఇక ఎక్కడి భద్రాద్రి? ఎక్కడి రాముడు? ఇక ఇక్కడికి రావాలనిపించడం లేదు" అని ఒక వృద్ధ యాత్రికుడు తన మనోవేదనను వెళ్లబుచ్చుకున్నాడు.

ఈ సమయంలో యాత్రికులకు భగవద్దర్శనం కూడా సరిగా కలగడం లేదని తెలిసింది. మధ్యాహ్నం 12 నుంచి 1 గంటకు ఒక గంటపాటు దర్శనానికి గర్భాలయాన్ని తెరవి ఉంచాలని నిశ్చయించారు. కాని అనేక సందర్భాలలో ఈ వ్యవధిని 15 నిమిషాలు మించి ఉండడంలేదు. ఇందువల్ల యాత్రికులు ఎంతో బాధకు గురి కావలసి వస్తున్నది. దేవాదాయ శాఖ కమీషనరు భద్రాచలానికి వచ్చిన రోజున గర్భగుడిని 15 నిమిషాలపాటు మాత్రం తెరవిఉంచారు. మధ్యాహ్న సమయం రెండు గంటలకు కమీషనరు గుడికి రానైనా గర్భగుడిని తెరవి చూపాలని చేశారు.

గర్భగుడి ముందు వంటపాత్రల పొయ్యిలు తీర్చి దిష్టిదుండుకు వెళ్లారు వాస్తవానికి ఆలయపు ఖర్చు భరించాడు. ఇది అతని వాళ్లు కొనియైంది. ఆలయ పునర్నిర్మాణ మన్నపేరుతో సాగుతున్న కార్యక్రమానికి ఈ పేరుతో వసూలు అవుతూ అయ్యాయి. ఇవి ముక్కలు ముక్కలుగా చేసి కమీషనరు చూడాలని ఉన్న పక్క గదిలోనే తాళంవేసి పెట్టారు. కాని విచిత్రం ఏమిటంటే— ఈ ముక్కలను కమీషనరుకు చూపలేదు. అంటే ఈ సంగతిని ఆయన దృష్టికి ఒకరు తేగా, వాటిని చూస్తానని తెలిపారు.

యాత్రికులకోసం నిర్మించిన సత్రాలను అనేక ఉద్యోగులు దుర్వినియోగం చేస్తున్నందుకు వారిని కమీషనరు బాగా మందలించారు. ఈ సత్రములలో శిబ్బల కుటుంబాలను నెలలతరబడిగా ఉంచడానికి ఆయన అంగీకరించలేదు. ఈ కుటుంబాలు 15 రోజులుగా మాత్రమే సత్రములలో ఉంటున్నవి. ఈ విషయం కమీషనరు అన్నారు.

కమీషనరు అసంతృప్తి

భద్రాచలంనుంచి కమీషనరు ఆదివారం నాడు పర్ణశాల వెళ్లారు. అక్కడ పూజలను చూసి, అమృతం అచట పూజలు శ్రద్ధతో జరుగుతున్నట్టు ఆయన భావించారు. భద్రాచలంలో మాదిరిగా కృత్రిమ వాతావరణం తమకు పర్ణశాలలో కనిపించలేదని కమీషనరు వ్యాఖ్యానించారు.

భూసంస్కరణలఅమలు: శ్రీమన్నారాయణవిమర్శ

న్యూఢిల్లీ, జూన్ 30: కౌలుపైకం నిర్మూలనం, కౌలుదారుల బేదఖలుకు నిబంధనలు, సీలింగ్ చట్టాలకు భూసంస్కరణలు అక్రమ పద్ధతిలో అమలు జరిగినందున వాటిపట్ల ప్రధానం, పోయినవని ప్రణాళికా సంఘ సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ నేడిక్కడ భూ సంస్కరణల సలహాసంఘ సమావేశంలో ప్రసంగిస్తూ వాపోయారు. సభలో పాల్గొన్న కౌలుదార్లు సంఘం సభ్యులు తమ కౌలుదారులకు తగిన పరిష్కారం కానందుకు విచారం వ్యక్తం చేశారు.

కమీషనరు అసంతృప్తి

భద్రాచలంనుంచి కమీషనరు ఆదివారం నాడు పర్ణశాల వెళ్లారు. అక్కడ పూజలను చూసి, అమృతం అచట పూజలు శ్రద్ధతో జరుగుతున్నట్టు ఆయన భావించారు. భద్రాచలంలో మాదిరిగా కృత్రిమ వాతావరణం తమకు పర్ణశాలలో కనిపించలేదని కమీషనరు వ్యాఖ్యానించారు.

సిండికేట్లలో శాసనసభ్యులకు అధికంగా ప్రాతినిధ్యం

విశ్వవిద్యాలయ చట్టాలను సవరించనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాద్, జూలై 2:

సిండికేట్‌లో శాసనసభా సభ్యులకు ఎక్కువగా ప్రాతినిధ్యము వలుకుబడి కల్గించుటకు వీలుగా విశ్వవిద్యాలయాల చట్టాలను సంస్కరిస్తూ సవరణచట్టమును తీసుకొని శాసనాలు ప్రభుత్వము ఉద్దేశిస్తున్నట్లు నేడు శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు.

సభ్యులు భాట్టం శ్రీరామమూర్తి, మండె సిద్ధయ్య, చత్తులూరి నరేశ్వరరావు గార్లు ప్రశ్నకు సమాధానమిస్తూ సవరణ బిల్లు శాసనసభ సమావేశములో ప్రవేశపెడింపబడ వచ్చునని ముఖ్యమంత్రి సూచించారు.

శాసనసభా సభ్యులకు సిండికేట్‌లో అధిక ప్రాతినిధ్యమును కల్పించుటకు సెనేట్ మీటింగులను ప్రజాస్వామ్య పద్ధతులో జరిపించుటకు, ఉపకులపతుల నియామక విధానమునకు ఈ సవరణబిల్లు సంబంధించినదిగా ఉండునని అనుబంధ ప్రశ్నలకు సమాధానముగా శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు. ఈ మూడు ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయనీ త్వరలో తీర్మానము జరుగగలదని ఆయన చెప్పారు.

"విద్యాశాఖను నిర్వహిస్తున్న శ్రీ పి. వి. జి: రాజుగారు మిగతా విద్యాలయం స్థాయిలో విద్యా సమావేశాలను పరిశీలించి అభివృద్ధికి మార్గాలు చేసి నిమిత్తము శ్రీ పి. సుందరయ్య అధ్యక్షతక్రింద ఒకసంఘాన్ని నియమించి పున్నారు. అయితే ఇందునిమిత్తమే కేంద్రస్థాయిలో ఒక ఉన్నత అధికార సంఘమును నియమించేటట్లు కేంద్రవిద్యామంత్రి శ్రీ యం. సి. చాగ్లా రాష్ట్రప్రభుత్వానికి వ్రాశారు. ఇందువలన శ్రీ సుందరయ్య సంఘం అనవసరముగా భావించబడింది. శ్రీ సుందరయ్యగారితో సంప్రదించి ప్రభుత్వము ఆ సంఘాన్ని రద్దుచేసింది." అని ముఖ్యమంత్రి చెప్పారు.

రాజకీయ కారణములవలన సంఘాన్ని రద్దు చేసినట్లు ప్రతిపక్షమువారు చేసిన ఆరోపణను ముఖ్యమంత్రి గట్టిగా ప్రతిఘటించి కావాలంటే కారణాలను శ్రీ సుందరయ్యగారినే అడిగి తెలుసుకోవచ్చని చెప్పారు.

విశ్వవిద్యాలయాల చట్టాలను ప్రభుత్వము సవరించవలసిన విషయాన్ని కేంద్ర విద్యామంత్రిత్వానికి ఎరుక పరచినట్లుగూడ ముఖ్యమంత్రి పత్రకారిని తెలియజేశారు.

ఆస్పత్రులలో పరిస్థితులు

డా॥ సుశీలనయ్యర్ తీవ్ర విమర్శ

న్యూఢిల్లీ, జూలై 2: దేశంలోని ఆస్పత్రులపరిస్థితులను కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీమతి సుశీలానయ్యార్ తీవ్రంగా విమర్శించారు. గోవిందవల్లభంత్ ఆస్పత్రిలో ఆస్పత్రి పరిపాలనా సంస్కరణల కార్యక్రమాన్నిగూర్చి సూచాలాడుతూ ఆమె ఆస్పత్రులను సమర్థతతో నడపాలని, వైద్యం చేయించుకునేవారిలో విశ్వాసం కుదురుకునేట్లు ఆస్పత్రులు నిర్వహింప బడాలని సిన్నచెప్పారు.

కొన్ని కొన్ని ఆస్పత్రులు జాబ్యాలను అరికట్టేవిగానాక, ప్రచ్ఛదేసేవిగా వుంటున్నట్లు ఆమె పేర్కొన్నారు.

తమధ్య జరుపబడిన ఒక పరిశీలనలో ఒక ఆస్పత్రిలో నుంచి దుప్పట్లు మూలంగా రోగులకు అంటువ్యాధులు సోకినట్లు తేలిన సంగతిని ఆమె తమసందర్శనలో పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఎగ్రికల్చరల్ యూనివర్సిటీ

రాజేంద్రనగర్, హైదరాబాదు. మొదటి సంవత్సరము ఎం. ఎస్‌సి. (అగ్రికల్చర్) లో ప్రవేశములు.

వ్యవసాయ కళాశాల, రాజేంద్రనగర్, హైదరాబాదులోనుండు మొదటి సంవత్సరము ఎం.ఎస్‌సి (అగ్రికల్చర్) కోర్సులో ప్రవేశమునకు దిగువ తెలిపిన అర్హతగల అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తు ఫారము ప్రాస్పెక్టసులకై రూ 1/-లు నేరుగా గాని లేక సమీపాన్నగల యిద్యాలయాలకు వెళ్లింపి రిజిస్ట్రార్, వ్యవసాయ కళాశాల, రాజేంద్రనగర్, హైదరాబాదు వారి నుండి పొందవచ్చును. ఎవరు దిక్కులు, సొస్సులు అర్హతలు లేక స్వంతవిదూషణ గల కవదులు అంగీకరించబడవు.

సక్రమముగా పూర్తిచేయబడిన దరఖాస్తులను ప్రిన్సిపాల్, కాలేజ్ ఆఫ్ ఎగ్రికల్చర్, రాజేంద్రనగర్, హైదరాబాదు వారికి తేది 13-7-1964 నగాని లేక అంతకుముందుగ నగాని చేరునట్లు పంపవలెను. ఆ తేదీకి తర్వాత వచ్చు దరఖాస్తులు పరిశీలింపబడవు.

కాలేజీనందు అభ్యసించు పరీక్షలనబడ్డకుట్టుబాట్లు

(i) అగ్రోనమి
(ii) అగ్రికల్చరల్ బాటనీ
(iii) అగ్రికల్చరల్ కెమిస్ట్రీ
(iv) ఎంటొమాలజీ
(v) ప్లాంట్ పథాలజీ
(vi) హార్టికల్చర్
(vii) అనిమల్ హస్బండరీ
(viii) అగ్రికల్చరల్ ఎకనమిక్స్

అర్హతలు: ఎం. ఎస్‌సి. (అగ్రికల్చరల్) కోర్సునకు ప్రవేశము కోరు అభ్యర్థులు అగ్రికల్చర్‌నందు ఉస్మానియా లేక ఆంధ్ర లేక శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలకు సంబంధించిన బాచలర్స్ డిగ్రీనికాని లేక పై యూనివర్సిటీలచే గుర్తింపబడిన సమాన పరీక్షలోగాని కనీసము రెండవ డివిజన్‌లోను మరియు కనీసము సగటు సబ్జక్టులో 50% లకు తక్కువకాని మార్కులతోను ఉత్తీర్ణులై యుండవలెను.

వైస్ ఛాన్సెలర్,
ది ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ

ఇటీవలే వచ్చినవి

పెర్రీ కాటన్ సూటింగు
ఎన్‌టిక్రిన్ ప్రింటెడ్ పుల్ వాయిల్ చీరలు
అప్సర చీరలు
వాష్ అండ్ వేర్ ప్రింటెడ్ డ్రెస్ మెటీరియల్స్
వాష్ అండ్ వేర్ మిన్‌రాన్ పాపిన్

coll-elon దూన్ బిల్డింగ్స్, 175/1 మెంట్ రోడ్ మద్రాస్-2

విజయవాడ సంఘటనల విచారణకు సంఘాన్ని వేయాలి

శాసనసభలో వావిలాల విజ్ఞప్తి: గవర్నర్ ప్రసంగానికి కృతజ్ఞత

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి,

హైదరాబాద్, జూలై 1: ఇటీవల విజయవాడలో జరిగిన దహనకాండ కారణాల పై దర్యాప్తు జరిపించి, వాస్తవాన్ని తెలుసుకునేందుకు, నిజమైన నేరస్థులను పట్టుకునేందుకు, ఒక విచారణ సంఘాన్ని నియమించాలని ఈ వేళ రాష్ట్ర శాసనసభలో స్వతంత్ర సభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య విజ్ఞప్తి చేశారు.

ఈ గృహ దహనాల విషయంలో పోలీసులు నేరారోపణ చేసిన వారిపై కేసులు పెట్టటం జరిగిందని, అయితే పోలీసులకు అందుబాటులేని మరికొన్నైనా నీటితో సంబంధం ఉంటే ఉండవచ్చునేమో, అందువల్ల వాస్తవాన్ని, తెలుసుకోగలిగేందుకు ఒక విచారణ సంఘాన్ని నియమించాలన్న ప్రతిపాదనను రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు గట్టిగా ఆలోచించాలనీ కూడా శ్రీ వావిలాల, గవర్నర్ ప్రసంగానికి కృతజ్ఞత తెల్పే తీర్మానంపై ప్రసంగిస్తూ అన్నారు.

శ్రీ వావిలాల తమ ప్రసంగం ప్రారంభిస్తూ శ్రీ బ్రహ్మానందరెడ్డి శాసనసభా కాంగ్రెసు పార్టీ నాయకుడుగా ఎన్నికైనందుకు, ఆ విధంగా ఆ పార్టీలో ద్వంద్వ నాయకత్వం అంతమైనందుకు ఆనందం వ్యక్తం చేశారు. శ్రీ ఎస్.నంజీవరెడ్డి కేంద్ర ప్రభుత్వ ఉప్కుగనుల మంత్రిగా నియుక్తులైనందుకు హర్షం వెల్లడిస్తూ, ఆంధ్రప్రదేశ్‌కు ఆయన వ్యాయం చేకూర్చుగలరన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రభుత్వ ఆహార విధానాన్ని శ్రీ వావిలాల నిశితంగా విమర్శించారు. ప్రభుత్వం, పేదవారికి పాని కలిగే విధంగా బియ్యం మిల్లు, యజమానులను ఆదుకుంటున్నదని ఆయన ఆరోపించారు. ఆకాశాన్ని అంటుతున్న ధరల నిరోధానికి గట్టి ప్రయత్నం జరగలేదని, చెబుతూ, రాష్ట్రంలో ప్రవేశపెట్టబడిన భూస్వామ్య సంస్కరణలు లోపభూయిష్టంగా ఉండటమే ఈ పరిస్థితికి కారణమన్నారు. నిజమైన భూస్వామ్య సంస్కరణలనే అమలు జరిపి ఉంటే పరిస్థితి ఇంత దారుణంగా ఉండేదికాదని తెల్పారు.

ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో అధికారంలో ఉన్నవారు అనుసరించిన పద్ధతులను విమర్శిస్తూ, వారు తమ అధికారాన్ని, దుర్వినియోగం చేసుకున్నారని శ్రీ వావిలాల ఆరోపించారు. ఏకగ్రీవంగా ఎన్నికయ్యే పంచాయతీలకు రొక్కం రూపంలో బహుమతులు ఏర్పాటుచేయటంలో ప్రజాస్వామ్యాన్ని మొదలంటా నరికివేసినట్లయిందన్నారు. ఈ బహుమతులను ఆయన "ప్రజాస్వామ్యానికి లంచం"గా అభివర్ణిస్తూ, ప్రజాస్వామ్యం సక్రమంగా అభివృద్ధి చెందాలంటే, అన్ని స్థాయిలలోనూ పోటీలు జరగాలని సూచించారు.

రాజమండ్రి కాగితాల మిల్లును వ్యక్తిస్వామిక రంగానికి బదిలీచెయ్యాలన్న నిర్ణయాన్ని శ్రీ వావిలాల విమర్శిస్తూ ఆహార సమస్య విషయంలోగాని, పంచాయతీ ఎన్నికల లేదా పరిశ్రమల విషయంలోగాని ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంవల్ల, భూస్వాములకు, ధనవంతులకు మాత్రమే ప్రయోజనం కలుగుతోందన్నారు. కృష్ణ, గోదావరినదీ జలాల విషయంలో ప్రభుత్వం పట్టుదల మాసటం, లేదనికూడా అయన ఆరోపించారు.

విద్యకు సంబంధించినతవరకూ పరిస్థితి అంతా అయోమయంగా ఉన్నదని శ్రీ వావిలాల చెప్పారు. స్కూలు జీతాలు, "పీరియడ్లు" పెరిగినా, ఉపాధ్యాయుల జీతాలు పెరుగలేదనీ, విద్య ప్రమాణాలు పడిపోయాయనీ అన్నారు. బాలికలకు ఎ.ఎ.వరకు, బాలురకు స్కూలు పైనలువరకూ ఉచిత విద్య పదుపాయాలు కల్పించాలని సూచించారు.

గవర్నర్ ప్రసంగంలో గోదావరి బరాజ్ ప్రస్తావన లేదందుకు విచారం వ్యక్తం చేస్తూ వంద సంవత్సరాలనాటి గోదావరి ఆనకట్టపై కనిపించిన పగుళ్ళ విషయమై ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు.

అడవుల భూమి బిస్తుమ ఉన్న సంరక్షణ టమో లేక అందుకు ప్రత్యామ్నాయంగా రైతులకు పెద్దపెట్టున మిదహాయింపునకు సదుపాయాలు కల్పించటమో చెయ్యాలని శ్రీ వావిలాల కోరారు. ఇంకా జైలులో ఉంచిన సత్యాగ్రహులను సైతం విడుదల చెయ్యాలనీ, వారిలో కొందరిపై విధించిన జరిమానాలు తిరిగి ఛార్జిచెయ్యాలనికూడా విజ్ఞప్తిచేశారు.

సర్పముల సత్యాగ్రహం

అంబాలా, జూలై 2: పటిడ్‌కోట సమీపంలో ఒక గ్రామంలో ఒక రైతు గత శుక్రవారంనాడు పొలం దున్నుకుంటూవుండగా పాము కన్పించింది. దాన్ని అతడు చంపాడు. కాని ఆరోజు సాయంత్రానికల్లా అతను విచిత్రమైన పరిస్థితిని ఎదుర్కొనవలసి వచ్చింది. దాదాపు 11 పాములువచ్చి, ఆ రైతు ఎక్కడ పామును చంపాడో అక్కడకు చేరుకొని, కదలిక లేకుండా పడివున్నాయి. వాటినిగూడా అతను చంపాడు.

అంతటితో అది తీరిపోతే బాగుండేది. కాని పాములు "సత్యాగ్రహం" మొదలుపెట్టాయి. ఆమర్నాడు మళ్లా 11 పాములు వచ్చి, ఆదేస్థానంలో "సత్యాగ్రహం" చేశాయి. ఇట్లా పాములువచ్చి పొలంలో పామునుచంపిన చోట పడివున్నట్లు ఎవరో ఆ రైతుకు చెప్పారు. ఆ రైతు పారిపోయాడు. పురోహితుణ్ణి వెంటబెట్టుకుని పొలానికి వెళ్లాడు. అంగూడా భయపడి అక్కడికి చేరుకున్నారు. పురోహితుడు "క్రియ" ప్రార్థనలు చేశాడు. కాని పాములు ఇంకా లక్ష్యడిమంచి కదలలేదు.

దిగుమతి వ్యాపారం ప్రభుత్వ వాణిజ్యసంస్థకు అప్పగింత

శ్రీ లంక యత్నం: జీవనవ్యయం తగ్గింపునకు కృషి

కొలంబో, జులై 2: అన్ని ముఖ్యమైననిత్య జీవితావసర వస్తువుల దిగుమతిత్వరలో ఏర్పడనున్న ప్రభుత్వ వాణిజ్యసంస్థకు అప్పజెప్పడానికి, తక్కిన దిగుమతులు సింహళీయుల పరంగా సాగేటట్లు చెయ్యడానికి ప్రభుత్వం నిర్ణయించినట్లు గవర్నర్ జనరల్ శ్రీవిలియమ్ గోపల్లవాన్ నేడు పార్లమెంటు సమావేశంలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

ఎగుమతి వాణిజ్యాన్నికూడా ప్రభుత్వ వాణిజ్యసంస్థే తీసుకొనే దుకు క్రమంగా చర్యలు తీసుకోబడుతవి.

జీవనవ్యయం బాగా తగ్గించేదుకై ఈ చర్యలను తలపెట్టారు.

జాతీయాభివృద్ధి కృషిలో దేశ, విదేశ బ్యాంకులను బాగా వినియోగించుకో గలమని, జాతీయ ప్రయోజనాల దృష్ట్యా వీటి పై అజమాయిషీ కూడా తలపెట్టబడిందని గవర్నర్ జనరల్ ప్రకటించారు.

సామ్యవాద పద్ధతిలో అభివృద్ధికి ఒక పథకం వెంటనే అమలు పరచాలనుకూడ ప్రభుత్వం తలపెట్టినట్టు న్నది.

విదేశాలకు సహాయం

వాషింగ్టన్, జులై 2: విదేశాలకు సహాయంచేసే నిమిత్తం అధ్యక్షుడు శ్రీ జాన్సన్ నేడన మొత్తంలో 200 మిలియన్ డాలర్లు మాత్రం తగ్గించి 3.3 బిలియన్ డాలర్ల పద్దును అమెరికా ప్రజాప్రతినిధుల సభ 231-17 ఓట్లతో నిన్న ఆమోదించింది.

సభ ఆమోదించిన మొత్తంలో 257 మిలియన్ డాలర్లు తగ్గించాలంటూ డెమోక్రాట్ పక్షానికి చెందిన ఒకసభ్యుడు తెచ్చిన సవరణను ఈసభ తిరస్కరించింది.

ఇప్పుడు ప్రజాప్రతినిధులసభ ఆమోదించిన ఈ మొత్తంలో 2.261 బిలియన్ డాలర్లు ఇతర దేశాలకు ఆర్థిక సహాయం చెయ్యడానికి, 1.055 బిలియన్ డాలర్లు సైనికసహాయం సమకూర్చడానికి వినియోగించబడతాయి.

మకారియోస్ ప్రయాణం రద్దు

హ్యూమ్-ఇనోనూ ప్రకటన ఫలితం

నికోసియా, సైప్రస్, జులై 2:— లండన్‌లో జరిగే కామన్‌వెల్త్ ప్రధాన మంత్రుల మహాసభకు వెళ్ళరాదని సైప్రస్ అధ్యక్షుడు మకారియోస్ నిర్ణయించడానికి కారణం బ్రిటిష్ ప్రధాని సర్ అలెక్ డగ్లస్ హ్యూమ్, టర్కిష్ ప్రధాని ఇస్మెత్ ఇనోనూ ఇటీవలచేసిన ప్రకటనే నని తెలుసున్నది. మకారియోస్ ఆ ప్రకటనను నిరసించారు. అది టర్కీకి అనుకూలంగా వున్నదని గ్రీక్ సైప్రియట్‌లు అభిప్రాయపడ్డారు.

లండన్‌లో జరుపబడ్డ నిరసనగా ప్రదర్శనలు జరగగలవని, వత్రికలలో విమర్శలు రాకూడదని అయన భావించారట.

ఇది ఇలావుండగా వక్రరాజ్య సమితి కార్యదర్శి శ్రీ సక్రా హెచియో యూనిటుకు తిరిగివచ్చినప్పుడు సైప్రస్‌లోనే తాను వుండవలసికూడా మకారియోస్ అభిప్రాయ పడుతున్నారట.

బర్మా భారతీయులు

నెలకు 4590 మంది చొప్పున విశాఖకు రాక

విశాఖపట్నం, జులై 2: బర్మా భారతీయులు నెలనెలా మూడు నౌకలలో మొత్తం 4500 మంది చొప్పున విశాఖరేవులో దిగి దిగుమతారని బర్మా భారతీయులను తీసుకువచ్చే నౌకలు యీ సంవత్సరాంతం వరకూ వస్తూనే వుంటాయనీ తెలుస్తున్నది.

కాలదీక్షితం నిర్మిత ము లాగ్కాలికి విర్పట్లను అధికారులు చేస్తున్నారు.

మొదట అనుకున్నట్టుగా ఈ నౌకలు రాకజూలై ద్వితీయ వారంలో ప్రారంభం కావని బర్మా భారతీయులను స్వదేశానికి తీసుకువచ్చే కార్యక్రమంలో పాల్గొనే చేయబడినదనీ తెలుస్తున్నది.

వృక్షసంపద వృద్ధికావాలి

న్యూఢిల్లీ, జూన్ 30: వృక్ష సంపదను క్రమబద్ధంగా వృద్ధి చేసుకోవడం అవసరమనీ, నాటిన ప్రతి మొక్కా చేత సంపదను పెంపొందిస్తుందనీ కేంద్ర ఆహారమంత్రి సి.సుబ్రహ్మణ్యం పదవీప్రమాణ సప్తాహంసందర్భంలో ఈ రాత్రి రేడియో ద్వారా ప్రజలకు సందేశం ఇస్తూ అన్నారు.

గతంలో ఎన్ని ప్రయత్నాలు చేసినా చెట్టూ చేమలేని ప్రాంతాలు దేశంలో ఇంకా విస్తారంగా ఉన్నవనీ, ముఖ్యంగా అట్టి ప్రాంతం విషయంలో మనం ఎక్కువ శ్రద్ధ వహించాలనీ ఆయన అన్నారు.

అడవులకు దూరంగా ఎండి గ్రామాలయెడకూడా ప్రత్యేక శ్రద్ధ అవసరమనీ, కలప, గానం, పంట చెరువు ఈ మూడింటి విషయంలో గ్రామసీమ స్వయం పోషకంగా ఉండేటట్లు చూడాలని అన్నారు.

ఒక చెట్టును కొట్టివేస్తే దానిస్థానే రెండు మొక్కలు నాటాలని బహుశా అనేవారనీ, కనుక నీకొక్క మొక్కలను నాటి, వాటిని బాగా పెంచి, పోషించి, వృక్ష సంపదను వృద్ధిచేయటం ద్వారా ప్రజలు ఆయన పట్ల తమకుగల శ్రద్ధనుకూడా చాటుకోవచ్చునని శ్రీ సుబ్రమణ్యం అన్నారు.

స్కాలర్‌షిప్పులు

1964-65 22300

న్యూఢిల్లీ, జులై 2: మెట్రిక్ దాటిన విద్యార్థులకు అప్పులపద్ధతిని 1964-65 లో 22300 స్కాలర్‌షిప్పులు ఇవ్వడానికి కేంద్ర విద్యాశాఖ ఆలోచన చేస్తున్నది.

ఈ అప్పులపద్ధతి స్కాలర్‌షిప్పుల పథకాన్ని ప్రారంభించి ఇది రెండో ఏడు. ఇప్పుడు ఇవ్వదలుచున్న 223000 స్కాలర్‌షిప్పులలోను 20,000 స్కాలర్‌షిప్పులు అండర్ గ్రాడ్యుయేటుదశలో వున్నవారికి, 22000 పోస్ట్ గ్రాడ్యుయేట్‌దశలో వున్నవారికి. 100 పోస్ట్ ఎం. పి; ఎం.ఎస్.ఇ లోని వారికి కేటాయిస్తారు.

ఈ మధ్య విద్యామంత్రి శ్రీ చాగ్లా పార్లమెంటు ఇట్లా అప్పుల పద్ధతిని గాక, స్కాలర్ షిప్పులను ఉదారంగా ఇప్పించడాన్నిగూర్చి మాట్లాడినారు. ఆ విధంగా ఈ స్కాలర్‌షిప్ వ్యవహారం కొనసాగే పద్ధతిని గూర్చి విద్యాశాఖ ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది. అయితే ఈ కొత్త పథకం వచ్చే సంవత్సరంగాని అమలులోకి రాదు. అందువల్ల 1964—65లో ప్రస్తుతం ఉన్న విధాన్నే కొనసాగుతాయి. అప్పులు వడ్డీ లేకుండా ఇస్తారు.

ఈ స్కాలర్‌షిప్ స్కీముల అమలు, వాటి క్రింద విద్యార్థులకు డబ్బు ముట్టజెప్పడం మొదలైన పనులన్నీ సత్వరతిని సవ్యంగా కొనసాగేటట్లు చూడవలసిందిగా కేంద్ర సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ హుమాయున్ కబీర్ వివిధ రాష్ట్రాలకు కోరినట్లు తెలుస్తున్నది.

విశ్వవిద్యాలయాలవారు, పరీక్షా మండలివారు ఈ మెరిట్ జాబితాలను, ఇంకా ఇతరమైన అవసర సమాచారాన్ని త్వరితగతిని అందజేసేటట్లు ప్రదు త్నంచ పంపించిందిగా శ్రీ హుమాయున్ కబీర్ రాష్ట్ర ముఖ్యమంత్రులకు సూచించారు.

స్కాలర్‌షిప్పులు ముట్టచెప్పేందుకు పరియైన పద్ధతి ఏమీ నిర్ణయించడానికి కేంద్ర విద్యాశాఖ కంట్రోలర్, ఆడిటరు జనరల్ ఉత్తరప్రత్యుత్తరాలు సాగిస్తున్నట్టు తెలుస్తున్నది.

మద్రాసు, మహారాష్ట్ర, ఒరిస్సాలకు సంబంధించిజాతీయ స్కాలర్‌షిప్‌పథకం క్రింద అవార్డులు అప్పుడే నికరం చేయబడినాయి. మెరిట్ జాబితాలు రాగానే ఇతర రాష్ట్రాల విషయంలోగూడా నికరం చేయబడతాయి.

ఉస్కాలర్‌షిప్‌పథకం క్రిందనే యు. విద్యార్థికి రు. 72లు మొదలు పి.హెచ్.డి. విద్యార్థికి రు. 1750లు దాకాసంవత్సరానికి అప్పురూపేణా స్కాలర్‌షిప్పులు చేకూర్చబడతాయి.

UNION PUBLIC SERVICE COMMISSION

ADVERTISEMENT NO. 27.

APPLICATIONS are invited for undermentioned posts from Indian Citizens subjects of Sikkim and persons of Indian Origin migrated from Pakistan with intention of permanently settling in India, subjects of Bhutan, subjects of Nepal and Tibetans who came over to India before 1.1.62 with intention of permanently settling in India subject to issue of certificate of eligibility in their favour. Age as on 1.1.1964 must be within the prescribed age limits. Relaxable for Government servants except where otherwise specified. Upper age limit relaxable by

రనబడుటలేదు

నా తల్లి అల్లమ్మ, వయస్సు 60 సం॥లు. నేను 14 వ తేదీన బొంబాయికి బయలుదేరినను కాని బొంబాయి చేరలేదు. ఏడ్చినా, ఎక్కడ ఉండును. పడిపోవు ముక్కుమీద కాదుబురుడును. చెవులకు బంగారు గుర్తు, సన్నగా కమ్మి, చేతులకు రెండు నిర్జ్ఞఖిలులు. ఆమె ఎవరికైనా కనిపించిన క్రింది అడ్రసుకు తెలుప ప్రార్థన.

బెండు అది కొండో
వాసుదేవపూర్ గోకర్ణనపూర్ పోస్టు,
(వయా) బర్హంపూరు,
గంజాంజిల్లా.

ఆంధ్రప్రదేశ్ ఎగ్రికల్చరల్ యూనివర్సిటీ

రాజేంద్రనగర్, హైదరాబాద్.

మొదటి సంవత్సరము యింటిగ్రేటెడ్ బి. యస్సి. (ఎగ్రికల్చర్) డిగ్రీ కోర్సులో 1964-65 ఎకడెమిక్ సంవత్సరమునకు, ఈ క్రొత్త ఎగ్రికల్చరల్ యూనివర్సిటీ క్రిందయున్న (1) ది ఎగ్రికల్చరల్ కాలేజి, బాపట్ల, (2) శ్రీ వెంకటేశ్వర ఎగ్రికల్చరల్ కాలేజి, తిరుపతి, మరియు, (3) ది కాలేజ్ ఆఫ్ ఎగ్రికల్చర్, రాజేంద్రనగర్, హైదరాబాదులలో ప్రవేశము.

పై చెప్పబడిన కాలేజీలలో మొదటి సంవత్సరము యింటెగ్రేటెడ్ బి. యస్సి. (ఎగ్రికల్చర్) డిగ్రీ కోర్సులో ప్రవేశమునకు ఈ క్రింద చెప్పబడిన అర్హతలుగల అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

దరఖాస్తు, ఫారము, మరియు ప్రాస్పెక్టస్‌లకు అగ్రికల్చరల్ కాలేజి, బాపట్ల, వెంకటేశ్వర ఎగ్రికల్చరల్ కాలేజి, తిరుపతి యందు ప్రవేశములకు ప్రిన్సిపాల్, అగ్రికల్చర్ కాలేజీ బాపట్ల వారికిని, రాజేంద్రనగర్ కాలేజీకి ప్రిన్సిపాల్ వారికిని రు. 1/-ను స్వయంగా గాని, లేక మనియార్డరు ద్వారాగాని చెల్లించి పొందవచ్చును. పోస్టలు స్టాంపులు, పోస్టలు ఆర్డర్లుగాని, స్వంత చిరునామా వ్రాయబడిన కవర్లుగాని అంగీకరింపబడవు. తగురీతిగా పూర్తి చేయబడిన దరఖాస్తులు పై చెప్పబడిన ఆయా కాలేజీల ప్రిన్సిపాలులకు 1964 జూలై 13 వ తేదీనగాని, అంతకుముందుగాగని చేరునట్లుగా పంపబడవలెను. ఈ తేదీతరువాత అందుకొనబడిన దరఖాస్తులు పరిశీలింపబడవు.

ప్రవేశార్హతలు : అభ్యర్థులు ఈక్రింది పరీక్షలను ప్యాసయి యుండవలెను.

(ఎ) ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర, ఉస్మానియా, మద్రాసు, అన్నామలై యూనివర్సిటీలయొక్కగాని, లేక గుర్తింపబడిన ఏ యితర యూనివర్సిటియొక్కగాని, ప్రీ-యూనివర్సిటీ పరీక్షను ఈ క్రింది పాఠ్యవిషయములలో ఏ రెండింటితోనైనను ప్యాసయి యుండవలెను.

(i) ఫిజికల్ సైన్సులు
(ii) బయోలాజికల్ లేక నేచురల్ సైన్సులు
(iii) ఎగ్రికల్చర్.

లేదా

(బి) బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్, హైదరాబాదువారిచే నిర్వహింపబడిన (తెలంగాణా ప్రాంతమునకు) హయ్యరు సెకండరీ (మల్టీ పర్పస్) స్కూలు సర్టిఫికెట్ పరీక్షను పై అంశము (a) లో యుదహరింపబడిన మూడు సైన్సు పాఠ్యవిషయములలో, అనగా

(1) ఫిజికల్ సైన్సులు
(2) బయోలాజికల్, లేక నేచురల్ సైన్సులు
(3) అగ్రికల్చర్‌లలో ఏ రెండింటితో నైనను ప్యాసయి యుండవలెను.

లేదా

(సి) జాయింట్ సెక్రెటరీ టు ది కమిషనర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, (ఆంధ్ర ప్రాంతము) హైదరాబాదువారిచే నిర్వహింపబడిన హయ్యర్ సెకండరీ అండ్ మల్టీ పర్పస్ స్కూల్ లీవింగ్ సర్టిఫికేట్ పబ్లిక్ పరీక్షను పై అంశము (a) లో యుదహరింపబడిన 3 సైన్సు పాఠ్యవిషయములలో అనగా, (i) ఫిజికల్ సైన్సులు, (ii) బయోలాజికల్ లేక నేచురల్ సైన్సులు, (iii) అగ్రికల్చర్ లలో ఏ రెండింటితోనైనను ప్యాసయి యుండవలెను.

లేదా

(డి) ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర మరియు ఉస్మానియా యూనివర్సిటీలచే పై చెప్పబడిన పరీక్షలకు సమానముగా గుర్తింపబడిన మరియే యితర పరీక్షనైనను, ఈ మూడు సైన్సు పాఠ్యవిషయములలో, అనగా (1) ఫిజికల్ సైన్సులు, (2) బయోలాజికల్ లేక నేచురల్ సైన్సులు మరియు (3) ఎగ్రికల్చర్‌లలో ఏ రెండింటితోనైనను ప్యాసయి యుండవలెను.

యోగ్యతకు కనీసపు మార్కులు :

అర్హతను కలిగించు ఆఖరిపరీక్షను ఒకే ప్రయత్నములో, సైన్సు పాఠ్యభాగములలో కనీసము 45% కు తక్కువకాని మార్కులతో ప్యాసయిన అభ్యర్థులే దరఖాస్తు చేయుటకు అర్హులు. అయితే, షెడ్యూలు కులములు, షెడ్యూలుతెగల అభ్యర్థుల విషయమున మాత్రము కావలసిన కనీసపు మార్కులు 40% మాత్రమే.

వయఃపరిమితి : ప్రవేశమునుకోరు అభ్యర్థులకు 31-10-1964 తేదీ నాటికి 16 సంవత్సరములు పూర్తి అయి యుండవలెను.

వైస్ ఛాన్సెలర్,
ఆంధ్రప్రదేశ్ ఎగ్రికల్చరల్ యూనివర్సిటీ
రాజేంద్రనగర్, హైదరాబాదు.

ఆంధ్రప్రదేశ్ ఎగ్రికల్చరల్ యూనివర్సిటీ

రాజేంద్రనగర్, హైదరాబాదు.

మొదటి సంవత్సరము యింటిగ్రేటెడ్. బి.వి.యస్.సి డిగ్రీ కోర్సులో 1964-65 ఎకడెమిక్ సంవత్సరమునకు ఈ క్రొత్త ఎగ్రికల్చరల్ యూనివర్సిటీ క్రిందయున్న (1) ఆంధ్రా వెటరినరీ కాలేజి తిరుపతి, మరియు (2) కాలేజ్ ఆఫ్ వెటరినరీ సైన్సు ఎండ్ అనిమల్ హస్బెండరీ, హైదరాబాద్‌లలో ప్రవేశము :

పై చెప్పబడిన కాలేజీలలో మొదటి సంవత్సరము యింటెగ్రేటెడ్ బి.వి.యస్.సి. డిగ్రీ కోర్సులో ప్రవేశమునకు ఈ క్రింద చెప్పబడిన అర్హతలుగల అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. పై కోర్సుకు 'ప్రిన్సిపాల్, ఆంధ్రా వెటరినరీకాలేజి, తిరుపతి' వారికి ఆ కాలేజీలో ప్రవేశమునకును, 'ప్రిన్సిపాల్, కాలేజ్ ఆఫ్ వెటరినరీ సైన్సు అండ్ ఏనిమల్ హస్బెండరీ (ఉస్మానియా యూనివర్సిటీ ఆవరణలో యున్నది) హైదరాబాదు' వారికి ఆ కాలేజీలో ప్రవేశమునకును, దరఖాస్తు ఫారములు మరియు ప్రాస్పెక్టస్‌లను రూ. 1/-ను స్వయముగా గాని చెల్లించి, పొందవచ్చును. పోస్టలు స్టాంపులు, పోస్టలు ఆర్డర్లుగాని, స్వంత చిరునామా వ్రాయబడిన కవర్లుగాని, అంగీకరింపబడవు. తగురీతిగా పూర్తి చేయబడిన దరఖాస్తులు ఆయా కాలేజీల ప్రిన్సిపాలులకు 1964 జూలై 13 వ తేదీన గాని, అంతకు ముందుగా గాని చేరునట్లు పంపబడవలెను. ఈ తేదీ తరువాత అందుకొనబడిన దరఖాస్తులు పరిశీలింపబడవు.

ప్రవేశార్హతలు : అభ్యర్థులు ఈక్రింది పరీక్షలను ప్యాసయి యుండవలెను.

(ఎ) ఆంధ్రా, శ్రీ వెంకటేశ్వర, ఉస్మానియా, మద్రాసు, అన్నామలై యూనివర్సిటీల యొక్కగాని లేక గుర్తింపబడిన యే యితర యూనివర్సిటియొక్కగాని, ప్రీ-యూనివర్సిటీ పరీక్షను ఈ క్రింది రెండుపాఠ్యవిషయములతో ప్యాసు అయి' యుండవలెను.

(i) ఫిజికల్ సైన్సెస్
(ii) నేచురల్ సైన్సెస్.

(బి) బోర్డ్ ఆఫ్ సెకెండరీ ఎడ్యుకేషన్, హైదరాబాదువారిచే నిర్వహింపబడిన (తెలంగాణా ప్రాంతమునకు) హయ్యరు సెకండరీ (మల్టీ పర్పస్) స్కూలు సర్టిఫికేట్ పరీక్షను ఈ రెండు సైన్సు పాఠ్యభాగములలోను ప్యాసయి యుండవలెను.

(i) ఫిజికల్ సైన్సులు
(ii) బయోలాజికల్, లేక నేచురల్ సైన్సులు.

లేదా

(సి) జాయింట్ సెక్రెటరీ టుది కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, (ఆంధ్రప్రాంతం) హైదరాబాదువారిచే నిర్వహింపబడిన హయ్యర్ సెకెండరీ అండ్ మల్టీ పర్పస్ స్కూల్ లీవింగ్ సర్టిఫికేట్ పబ్లిక్ పరీక్షను ఈ రెండు సైన్సు పాఠ్యభాగములలోను ప్యాసయి యుండవలెను.

1. ఫిజికల్ సైన్సులు
2. బయోలాజికల్, లేక నేచురల్ సైన్సులు.

(డి) ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర మరియు ఉస్మానియా యూనివర్సిటీలచే పై చెప్పబడిన పరీక్షలకు సమానముగా గుర్తింపబడిన ఏ పరీక్షనైనను ఈ రెండు పాఠ్యవిషయములతో అనగా (1) ఫిజికల్ సైన్సులు (2) బయోలాజికల్ లేక నేచురల్ సైన్సులలో ప్యాసయి యుండవలెను.

యోగ్యతకు కనీసపు మార్కులు :

అర్హతను కల్గించు ఆఖరిపరీక్షను ఒకే ప్రయత్నములో, సైన్సు పాఠ్యభాగములలో కనీసము 45%కు తక్కువకాని మార్కులతో ప్యాసయిన అభ్యర్థులే దరఖాస్తు చేయుటకు అర్హులు. అయితే, షెడ్యూలు కులములు, షెడ్యూలుతెగల అభ్యర్థుల విషయమున మాత్రము కావలసిన కనీసపు మార్కులు 40%.

వయఃపరిమితి : ప్రవేశమునుకోరు అభ్యర్థులకు 31-10-1964 వ తేదీనాటికి 16 సంవత్సరములు పూర్తి అయి యుండవలెను.

వైస్ ఛాన్సెలర్,
ఆంధ్రప్రదేశ్ ఎగ్రికల్చరల్ యూనివర్సిటీ,
రాజేంద్రనగర్, హైదరాబాదు.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Acting Editor: P.SriRamulu. Phone: Madras:22244 & 21747 Hyderabad 42703.

అజమాయిషీ, నిర్బంధాలు లేనిదే ఆహారసమస్య తేలదు

ధన్యవాద తీర్మానంపై పరిషత్‌లో చర్చకు ముఖ్యమంత్రి జవాబు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాద్, జూలై 2 :

"ఏదోరకమైన అజమాయిషీ నిర్బంధము లేనిదే ఆహారసమస్య పరిష్కారంగాదు. పెద్దభూస్వాములు మిల్లర్లు మాత్రమే సరుకు నిల్వచేయగలరు. ఈ సరుకును బయటకుతీయడానికి చర్యలు తీసుకోవలసివుంది" అని శాసనపరిషత్‌లో గవర్నరు ప్రసంగముపై జరిగిన చర్చకు ఇచ్చిన సమాధానములో ముఖ్యమంత్రి సూచించారు.

చర్చకు జవాబు చెబుతూ శ్రీ బ్రహ్మానందరెడ్డి చేసిన ప్రసంగాన్ని సభ్యులు ఎంతో హర్షముతో స్వీకరించారు. ఆయన ప్రసంగము చాలా హుందాగాను, నిర్మాణాత్మకముగాను, నిజాయితీతో కూడుకొని ఉన్నది. ముఖ్యంగా ఆహార ధాన్యాల సేరుగుదల విషయమై ఆయన వెలిబుచ్చిన ఆందోళనను సభ్యులు అంగీకరించారు.

ఆయన ప్రసంగములో శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇలా అన్నారు . 'నాలుగు రోజులుగా సభలో ఉపయోగకరముగా చర్చలు జరిగాయి. ప్రస్తుత మంగా పరిషత్‌లోకి వచ్చిన కొత్త సభ్యులకు అభినందనలు అందజేస్తున్నాను. రాబోవు సంవత్సరాలలో వారు పరిషత్ సభ్యులుగా చక్కని కృషి చేస్తారని ఆశిస్తున్నాను.

'చర్చలో పాల్గొన్న సభ్యులలో గవర్నరు ప్రసంగము చాలా బాగుందని కొందరు, అందులో సరుకే లేదని ప్రతిపక్ష సభ్యులు అన్నారు. నా అభిప్రాయంలో సరుకే లేదన్న ప్రతిపక్ష సభ్యుల హృదయాలు వేరుగా చెప్పినా మాటలు మాత్రం ఇల్లా చెప్పారని అనిపిస్తున్నది. ఇక పోతే మన ప్రియతమ నాయకుడు సంజీవ్ జవహర్‌లాల్ నెహ్రూకాకు మన మంతా జోహార్లు అర్పించాము. నెహ్రూ మహా మేధావి. ఆయన బహుముఖ ప్రజ్ఞా విశేషాలు గురించి చెప్పడము సాధ్యముగాదు. అదొక పెద్ద గ్రంథమే అవుతుంది. గవర్నరు ప్రసంగములో శ్రీ నెహ్రూ ఆదేశించిన లఘిన విధానము, లౌకిక రాజ్యాల ప్రసక్తే లేదని కొందరు సభ్యులు విమర్శించారు. మీ అందరికీ తెలుసు. శ్రీ నెహ్రూ యావజ్జీవితము ఈ రెండు ఆశయాల కోసము కృషిచేశారు. అవే మనకు ఒరవడి. అందులో ఎవరికీ అనుమానము ఉండవలసిన అవసరములేదు. అసలు దేశములో సామ్యవాద సిద్ధాంతానికి ఒక రూపాన్ని ఇచ్చినది. శ్రీ నెహ్రూయే యని మనము గుర్తు ఉంచుకోవాలి. ఆయన దేశ మంతా సర్యటించారు. వివిధ రాష్ట్రాలలో పదంరాది సభ్యులతో వేలకొద్దు మంది ఈ మహాదాశయాలనే ప్రచారం చేశారు. సామాన్య జనములో మతపిచ్చి, కులతత్వము లేదుగాని దురదృష్టవశాత్తు విజ్ఞానవంతులని అనుకున్నవారిలో, చదువుకున్నవారిలో మాత్రము ఇది ప్రబలుతున్నది. దీనిని మన మందరము తీవ్రంగా ఆలోచించాలి.

'ఇటీవల రాజధానిలో కార్పరేషన్ ఎన్నికల్లో ఈ మత శక్తులు పూర్తిగా దెబ్బ తినడము ముదావహము. గొప్ప విషయం. మజ్లిస్ సభ్యులు పాత కార్పరేషన్‌లో 19 మంది ఉంటే ఈఎన్నికల్లో 8 మంది మాత్రమే నెగ్గారు. జనసంఘం పూర్తిగాతుడిచి పెట్టుకొని పోయింది.

పంచాయతీఎన్నికలు

'పంచాయితీ ఎన్నికలు గూర్చి కూడా సభ్యులు ప్రస్తావించారు. మొత్తము 15 వేల పంచాయితీలలో 7200 పంచాయితీలలో ఏకగ్రీవముగా ఎన్నికలు జరిగాయి. 8500 పంచాయితీలలో అధ్యక్షుని ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఇది మనకు సంతోషకరము. కాని కమ్యూనిస్టులు ఎందుకు సంతోషించలేక పోతున్నారో దురదృష్టము. ఇది కనీవినీ ఎరగని సంఘటన. గ్రామాలలో ప్రజలు సద్భావముతో ఏకగ్రీవముగా ఎన్నికలు సాధించితే నిజానికి మన రాష్ట్రానికే గర్వకారణము. నిజమే. ఈ ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ తుడిచిపెట్టుకొని పోయింది. లోపాలు లేవని కాదు. ఉంటాయి. కాని చూటికి 47 సంతుల పంచాయితీలలో ఏకమత్యము, ఏకగ్రీవత సాధింపబడిందంటే మనకు ఎంత గౌరవప్రదము. 3 కోట్ల 70 లక్షల జనాభాలో దాదాపు కోటిన్నర మంది ఈ ఎన్నికలలో పాల్గొన్నారు. అంతా సక్రమంగా శాంతియుతముగా జరిగింది. అక్కడక్కడ చెదురుబొదురుగా సంఘటనలు జరిగినమాట నిజం. అందుకు విచారిస్తున్నాము. కాని మొత్తము పరిస్థితి చూస్తే మనము గర్వపడాలి.

'ఈ కార్యక్రమానికి మనమంతా దోహదము చేయాలి. ఏదో డబ్బు ఆశ చూపితే ఈ ఏకగ్రీవ ఎన్నికలు సాధింపబడినాయని అనుకోవడము పొరబాటు. అల్లాంటివి నూటికి అయిదు కూడా ఉండవు. ప్రజలలో మానవ చైతన్యము వచ్చింది. దీనిని పెంపొందించడము మనకర్తవ్యము.

విజయవాడ దహనకాండ

'విజయవాడ దహనకాండను గురించి కూడా చర్చలో ప్రస్తావన వచ్చింది. గవర్నరు ప్రసంగములో ఫలానా పార్టీ అని లేనేలేదు. నేను చెప్పినట్లే నా ఇదంతా కావాలని పెట్టిన నిప్పు' అని గాని, కమ్యూనిస్టులని గాని, మరొకరు అనిగాని చెప్పలేదు. అయినా కమ్యూనిస్టు సభ్యులు ఈ ప్రస్తావన తెచ్చి విమర్శకు పూనుకోవడము చూస్తే గుమ్మడికాయలదొంగ ఎవరంటే బుజాలు తడుముకున్నట్లు ఉన్నది. విచారణ జరుగ దర్యాప్తు పూర్తి అయింది. న్యాయస్థానాల్లో కేసునడుస్తూ కాబడినది. తప్పుగా. చివరకు కోర్టువారు తీర్పు చెబుతారు. తనకు న్యాయమైనదిగా తోచిన విధముగా కమ్యూనిస్టులలో తగాదాలు వచ్చాయి. కరపత్రాలు వేసుకున్నారు. అంతేగాని,, మేము కాంగ్రెసుతరపున కమ్యూనిస్టులపై నింద వేస్తే మాకు ఏదో ప్రతిష్ట వస్తుందని అనుకోవడములేదు. అల్లాంటి పరిస్థితి మాకు వద్దు. ప్రజలు గ్రుడ్డివారుకారు. అంతా చూస్తూనే ఉన్నారు. కమ్యూనిస్టులలో అతివాద, మితవాద వర్గాలు ఉన్నాయి. ఇరుపక్షాలు పోట్లాడుకుంటున్నారు. కరపత్రాలు వేశారు. పూరేగింపులు తీశారు. విడుదలైదురుగా తారసిల్లారు. ఇదంతా జరగకేదా అని అడుగుతున్నాను. అందువల్ల ఈ దహనకాండను ఎవరో వ్యక్తిపై నెట్టడము దము అన్యాయం. కేసులు విచారణలో ఉన్నాయి. తీర్పు వస్తుంది. దోషుల నిర్ధారణ అయితే శిక్షలు వేస్తారు. అంతేగాని మళ్లీ పేరే "న్యాయవిచారణ" అంటూ జరిపించాలని అనడము పరిగాదు. అవసరం కూడా.

"మొదట్లో పోలీసులు కూడా కృష్ణలంక దహనమైనప్పుడు తెలియక ప్రమాదమని భావించారు. కానీ, తరువాత, తరువాత యథార్థాన్ని గుర్తించి కట్టుదిట్టాలు చేశారు. ఇ. జి. పి. శలవు రద్దు చేసుకొని, విజయవాడ వెళ్లి కార్యక్రమం నిర్వహించారు. బందోబస్తు నృత్తి చేశారు. ప్రజలు కూడా దళాలుగా ఏర్పడి కాపలా కాశారు. వా రందరినీ అభినందిస్తున్నాను.

'అగ్నిబాధితులకు వీలు ఉన్నంతవరకు అన్ని విధాలా సహాయం చేస్తాం. పినిపలుడు శ్రీ ఎస్. టి. రామారావు ప్రజోపయోగ కార్యాల నిమిత్తము నాకు లక్ష రూపాయలు ఇచ్చారు. అందులో కొంతభాగము బాధితుల పునరావాసానికి వినియోగిస్తాము. మరొకరు రు. 1000 లు ఇచ్చారు. ప్రధానమంత్రి రు. 5000 పంపారు. మరికొంత కూడా పంపుతారు. రాష్ట్ర ప్రభుత్వము ఇప్పటికే ఒక లక్ష రూపాయలు సహాయం చేసింది. నిబంధనలను త్రోసిరాజని కూడా ఈ సహాయాన్ని బాధితులకు అందించాము. అగ్నిబాధితుల దీన గాథలు వింటూవుంటే గుండె నీరైపోతుంది. ఒకామె పించను మొత్తము అగ్గిలో కలిసిపోయింది. ఏదైనా బాధితులకు అన్ని విధాలా సహాయం చేస్తామని మరొకమారు హామీ యిస్తున్నాను.

విద్యావిధానము

'ఇక విద్యావిధానము విషయం. భాషాపండితులకు శీతాలు, హోదా పెంచడమే గాక సంవత్సరానికి 500 మందికి తలకు నెలకు రు. 60 లు చొప్పున ప్రాచ్యభాషా శిక్షణ పొందే విద్యార్థులకు ఉపకారవేతనాలు యివ్వాలని నిర్ణయించాము. మన భాష మనకే పరిగా రాదు. ఉదాహరణకు నేను బి. ఏ. బి. ఎల్. చదివినా, ముఖ్యమంత్రిని అయినా ఏ గడియారం శేషశాస్త్రిగారో ఒక పద్యము చదివితే అర్థము కాదు. అయిన విడ్డూరి వివరించితే అర్థం. ఈ పరిస్థితి పోవాలి. మాతృభాషకు సముచిత స్థానము లభించేలా చూడాలి.

కొత్తగా పాటశాలలు ప్రారంభించే విషయంలో కూడా ఒక ముఖ్య నిర్ణయం తీసుకున్నాము. రాష్ట్రము మొత్తముగా ఏడు జిల్లాలలో ఎన్ని పాటశాలలు కొత్తగా అనుమతించాలో ముందే నిర్ణయించుతాము. ఆసిమ్మట ఆయా జిల్లా పరిషత్‌లు, జిల్లాల విద్యాశాఖ అధికారిని సంప్రదించి ఎక్కడ కొత్త పాటశాలలకు అనుమతి ఇవ్వాలో నుంజూరుచేస్తారు.

విశ్వవిద్యాలయ కళాశాలల అధ్యాపకుల విషయంలో శ్రీ డి. ఎస్. రెడ్డి సంఘంవారి నివేదికను ఆమోదించి, అమలుజరుపు నిర్ణయించాము. ఇందుకు రు. 10 లక్షలు ఖర్చు అవుతుంది. ఈ సంఘం సిఫార్సులు కొంత మందికి వర్తించబడలేదని ఒక సభ్యుడు చెప్పారు. అది విచారించి వాటికి కూడా వర్తించేట్లుగా చూస్తాము.

పరిపాలనా సంస్కరణలు

"అందగొండి తనము నిర్మూలన, పరిపాలనా సంస్కరణల విషయము కూడా సభ్యులు చెప్పారు. ఉన్నితన్ సంఘము సిఫార్సులు 92లో 67 సిఫార్సులను అమలు జరిపారు. ఇప్పుడు రెవిన్యూ మంత్రి అధ్యక్షతన మరొక సంఘాన్ని నియమించాము. విస్తృతమైన పరిశీలనలంశాలనుకూడాఇచ్చాము.

"అవినీతి నిరోధక శాఖ బాగానే పని చేస్తున్నది. కొన్ని వందల కేసులు నమోదు కున్నారు. వారికి నా అభినందనము. ఈ మధ్యనే రిటైరు హైకోర్టు జడ్జిని ఒకరిని విజిలెన్సు కమీషనరుగా నియమించాము. ఈ సమస్యలో ప్రజలకు విశ్వాసము. కలిగించడానికే ఈ నిర్ణయము చేశాము. అంచగొండుల విషయములో దయాదాక్షిణ్యాలకు తావు లేదు. కటినముగా శిక్షించాల్సిందే. అవినీతి నిర్మూలన కార్యక్రమంలో సభ్యులందరూ సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

"మరొక విషయము. ప్రజల కష్టనిష్ఠూరాలను స్వయముగా విచారించడానికి వాతోసహా మంత్రులందరమూ వచ్చే ఆగస్టు, సెప్టెంబర్ మాసాలలో వివిధ జిల్లాలలో పర్యటించనున్నాము. అసలు ఆర్థికశాఖ ఇబ్బందులవలనే అవినీతికి అస్కారము కలుగుతుంది. దారిద్ర్యము తొలగిన నాడు, అవినీతి కూడా తగ్గుతుంది.

విద్యాభివృద్ధి

"ఇక విద్యా విషయము చూస్తే, మన రాష్ట్రములో విద్య నాణ్యతము పెరిగిందే కాని ప్రమాణము పెరగడము లేదు. స్థాయి పడిపోతుంది కూడా. ఉపాధ్యాయులలో పరివర్తన రావాలి. తలిదండ్రులు కూడా బాధ్యత వహించి, పరిశీలించినట్లయితే పరిస్థితి మారుతుంది. కేవలము పాస్ మార్కులతో గట్టెక్కడము వలన ప్రయోజనము లేదు. విద్యా బోధనలో పి. యు. సి. దశ తీసేస్తున్నారు. పస్టే సంవత్సరము నుండే పి. యు. సి. పరీక్షలు ఏకరూపంగా నిర్వహించేందుకు, వాస్తవముగా ప్రతిభ కలవారికి న్యాయము కలిగేట్టు ఒక పథకము అమలు చేయాలని ఆదేశాలిచ్చాము. విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులతో సంప్రదించి ఒక నిర్ణయానికి వస్తాము. అలాగే సాంకేతిక విద్యాభివృద్ధికి కూడా తగు కృషి చేస్తాము. సాంకేతికాభివృద్ధి పైనే దేశాభ్యుదయ ఆధారపడి ఉన్నదన్న పండిత నెహ్రూయ జవహర్‌లాల్ నెహ్రూ ఆదేశాన్ని సమము గుర్తించుకోవాలి. విద్యా శాఖకు ఒక సలహా సంఘ తింపుల సంఖ్యాన్ని త్వరలో నియమిస్తాము.

"గోదావరి బరాజి నిర్మించి తీరతాము అనుమానము లేదు. ఇటీవల గోదావరి అనికట్టలో కొన్ని దొడగులు బయట పడినాయి. మరమ్మతు చేశాము. బరాజిని త్వరలో ప్రారంభించి, నాల్గవ ప్రణాళిక పూర్తిలోగా పూర్తి చేయాలని సంకల్పము. ఇందు నిమిత్తము ప్రజల మండే అలిపిత్తి నమ్మ విరళముగా నెల్కొందడానికిలవకాశము కల్గించేందుకు ఈ సమావేశములోనే చట్టముకూడా తెస్తున్నాము."

ఆహారధాన్యాల ధరలు

"చర్చలో పాల్గొన్న సభ్యులందరూ ఆహార ధాన్యాల ధరల పెరుగుదల పట్ల ఆందోళన వెలిబుచ్చారు. ప్రభుత్వానికి కూడా ఆందోళనగానే ఉంది. వీటి ఫలితముగా సామాన్య ప్రజలు ఎంత ఇబ్బంది పడుతున్నారో కూడా నాకు తెలుసు. ఇతర రాష్ట్రాలలో కంటే మన రాష్ట్రములోనే కొంత పెరుగుగా ఉంది. నేను ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, దేశీయాంగ మంత్రి శ్రీ నందా గార్లతోను, కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజుతోను ఈ విషయమై చర్చించాను. మాతన ప్రధాని ప్రస్తుతము సంతకా గోష్ఠిలోనే ఈ విషయము ప్రస్తావించి, ధరల అదుపునకు గట్టి చర్యలు తీసుకోవాలని అనడము హర్షనీయము. ధరలను అదుపులోకి తేలేకపోతే, ప్రణాళికా ఫలితాలే ముఖ్యంగా అవుతాయి. అందుకనే ఢిల్లీలో ముఖ్య మంత్రులు అందరూ మూడు రోజులపాటు సమావేశమై దీనిని క్షుణ్ణంగా చర్చించారు వివరాలతో సహా. ఇది క్లిష్టమైన సమస్య. అధికోత్పత్తికి రైతుకు తగిన ప్రోత్సాహమివ్వాలి. అతడికి న్యాయమైన ధరలభించాలి. దానిపై టోకు, చిల్లర ధరలు నిర్ణయించిన, అని వినియోగదారునికి అందుబాటులో ఉండేలా చూడాలి. కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఈ నెల 4వ తేదీన హైదరాబాద్ వస్తున్నారు. వారితో ఈ సమస్య పరిష్కారానికి తీసుకొనవలసిన చర్యలను గురించి చర్చించుతాము.

"రాష్ట్రములో ధాన్య సేకరణ విరమించ బడినది. ఫలితముగా ధరలు కొంత వరకు తగ్గాయని నివేదికలు అందాయి. ఈ సందర్భములో విచిత్రమైన విషయము ఒకటి ఉన్నది. మన దేశములో ఆహార ధాన్యాల ఉత్పత్తి తగినంత పెరిగింది ఇటీవల. కాని, 4 సంవత్సరాల క్రితం తరుగు ఎంత ఉన్నదో ఈ నాడు కూడా అంతే ఉన్నది. అదృష్ట వశాత్తు మనకు అమెరికా, పాకిస్తాన్ దేశాలు ఆహార ధాన్యాలు సరఫరా చేయడానికి అంగీకరించాయి. ఈ సమస్యలన్నిటిని రాష్ట్ర ప్రభుత్వం చాలా సంయమనంతో, పార్టీలకతీతంగా, పార్టీలకతీతంగా పరిష్కరించుకోవలసి ఉంటుంది. మార్గాలు లేకపోలేదు. ధరలు కొంచెము బాగా తగ్గినారు. ఇకపై ధరలు పెంచేటి బయటకు వెళ్ళడము లేదన్న మాట. సామాన్య రైతు అప్పటికప్పుడే ధాన్యం అమ్మేస్తాడు. పెద్ద భూస్వాములు, మిల్లర్లు మాత్రమే సరుకు నిల్వ చేయగలరు. ఈ సరుకును బయటకు తీయడానికి కొన్ని చర్యలు తీసుకోవలసి ఉంటుంది. అసలు ధాన్యం సరఫరా అడిగితే పట్టణాలలో కూడా మార్కులు రావాలి. బియ్యం దిగుబడి ఎక్కువ అయ్యేందుకు మార్గాలు అన్వేషించాలి. ఏదో రకమైన అజమాయిషీ నిర్బంధము ఉండవిదే ఈ సమస్యను పరిష్కరించజాలము."

ముఖ్యమంత్రి ప్రసంగానంతరము గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెల్పే తీర్మానము ఆమోదించబడింది. సవరణలు వీగిపోయాయి. అధ్యక్ష స్థానములో ఉన్న శ్రీ మామిడిపూడి ఆనందం సభను జూలై 17కు వాయిదా వేశారు.

ఏమకో! కోపకో!!
గైడ్స్ అన్వేషించుచుండి
శ్రీ దేరిజా గైడ్సు
నే ఏడుకో
3 వ తరగతి (ఇంగ్లీషుతో సహా)
4 వ తరగతి (ఇంగ్లీషుతో సహా)
5వ తరగతి తెలుగు నాన్‌డిటెయిల్డు
ఇంగ్లీషుతో సహా)

పండిత
డి. గోపాలాచార్యులవారి
శ్రీ రామామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17

కొని
ప్రతివారు మీ జుత్తును
చూస్తారు
పియర్‌లైన్ లావెండర్ బ్రిలియన్‌టైన్‌తో దువ్వి నప్పుడు. విజయైన క్రొంపు లావెండర్ సుంది తయారు చేసిన ఆహ్లాదకరమైన దాని సువాసన మీకు నచ్చుతుంది.
క్రొంపులా దాదాపుగా
పియర్‌లైన్
లావెండర్ బ్రిలియన్‌టైన్
Pearline Paris Private Ltd. P.O. Box 493, Bombay 1.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు : ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7;
ఆంగ్లంలో వార్తలు; ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9.]

ఆదివారం, జూలై 5

హైదరాబాద్ - ఎ
(405.4 మీటర్లు)

ఉ. 6-30 సుప్రభాతం 6-45 (విజయవాడనుండి రిలే) 7-15 సంకీర్తనం (భక్తి పాటలు) 7-30 లలితవాణి 7-45 యశోదాబాయి: భజన్ 8-15 లలిత సంగీతం 8-30 యశోదాబాయి: భజన్ 8-45 పిల్లలకు పాటలు 9-00 బచ్చోం కేలియే,

మ. 12-30 చిత్రగీత్ 1-00 రంగవల్లి 2-00 ప్రదేశ్ కా సంగీత్ 2-20 బాలవినోదం 3-00 సజీవ శబ్దచిత్రం.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-20 నగరవాణి నగర్‌కోతలకు 7-15 ఆటల సమీక్ష (ఉర్దూ) 7-30 అభిజ్ఞుల అభిప్రాయం 7-45 చిత్రసీమ 8-30 యశోదాబాయి: భజన్ 8-45 ప్రసంగ (ఉర్దూ) 9-30 బి వరకు 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

కడప
(265.5 మీటర్లు)

విశాఖపట్నం
(322.6 మీటర్లు)

సా. 6-00 నుండి రా. 9-30 వరకు

(89.42 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వరె 7-45 ప్రసార సమాప్తి.

8-00 ఎ వరె 8-30 ఆర్. జానకీదేవి 9-30 ప్